PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ఉదయం +

హైదరాబాద్ సోమవారం 13-3-89 సంపుటం:75 సంచిక:342 పుటలు:8 వెల: రు.1.10పైసలు

లెజిస్లేచర్ సమావేశానికి అసమ్మతివాదులనోటీస్?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 12:

తెలుగుదేశం పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావు అనుసరిస్తున్న నియంతృత్వ పోకడలను ఎత్తిచూపడానికి తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటుచేయాలన తెలుగుదేశం పార్టీలోని అసమ్మతివాదులు డిమాండ్ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా బహిరంగ వేదికలపై ఎక్కి ముఖ్యమంత్రి శ్రీఎన్.టి. రామారావుపై ధ్వజం ఎత్తితే కంటే పార్టీ పరంగా లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో తాము చెప్పదలచుకున్నవి ఏవో ముఖ్యమంత్రి సమక్షంలో పలువురికి చెప్పాలని తెలుగుదేశంపార్టీలోని అసంతృప్తివాదులు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపుగా పార్టీలోని అంతర్గత ప్రజాస్వామ్యం గురించి అదోయిలో తేల్చుకోవడానికి పార్టీలోని అసమ్మతివాదులు సన్నాహాలు చేస్తున్నారు.

తెలుగుదేశం పార్టీలోని అసంతృప్తి చెందిన మాజీమంత్రులు ఎమ్మెల్యేలు లెజిస్లేచర్ పార్టీని సమావేశపరచాలని సంతకాలతో కూడిన నోటీసును ముఖ్యమంత్రికి సమర్పించాలని నిర్ణయించినట్లుగా తెలిసింది.

మాజీమంత్రులు 31లో 25 మంది ఈ విషయంలో పట్టుదలతో ఉన్నట్లు తెలిసింది.

మాజీ మంత్రులు చాలామంది జిల్లా పర్యటనలో ఉన్నందున నగరానికి తిరిగి వచ్చిన తరువాత తమ కార్యక్రమాన్ని రూపొందించుకుని ముందుకు సాగవచ్చునని అంటున్నారు.

అసెంబ్లీ సమావేశాల పట్ల పలువురు మాజీ మంత్రులు అసంతృప్తి చెందిన ఎమ్మెల్యేలు కూడా అసక్తిని కనపరచకుండా జిల్లాల పర్యటనలో తన మునకష్టే ఉన్నారు.

ముఖ్యమంత్రి 31 మంది మంత్రులను ఒక కలం పోటులో తొలగించి బడ్జెట్ ప్లాను చేసిన విధంగా తమకు కూడా రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తమకు కూడా పార్టీ టిక్కెట్లు వస్తాయో రావో అనే ఆందోళనలో పెక్కుమంది ఎమ్మెల్యేలు ఉన్నారు.

కొత్తగా మంత్రివర్గంలో 23మంది ఉండడం వీరులేనివారిని తీసుకుని గత ఆరు సంవత్సరాలనుంచి పార్టీకి, ముఖ్యమంత్రికి విధేయులుగాఉన్న తమను ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడంపట్ల దాదాపు 50మంది ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారు.

జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులుగా ఉన్న ఎమ్మెల్యేలకుకూడా ఏ విధమైన పోస్టులు ఇవ్వకుండా ముఖ్యమంత్రి మౌనంగా ఉండడంపట్ల వీరు ఆగ్రహాన్ని వ్యక్తంచేస్తున్నారు.

అసమ్మతివాదులు తమ డిమాండ్లను పార్లమెంటులో తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీ ఉపేంద్రతో చర్చించి పరిష్కారం విషయంలో చొరవ తీసుకుంటే ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ ఆర్ వాటిని పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర ఆవేదనను వ్యక్తంచేస్తున్నారు.

పార్టీలో తమ బలం ఏమిటో నిరూపించుకోవడానికే అసమ్మతివాదులు నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

జిల్లాల వారీగా తమ అనుయాయులను కలుపుకుని వారిని సమీకరించుకుని తెలుగుదేశం పార్టీ అధిష్టానవర్గంపై ధ్వజం ఎత్తడానికి అసమ్మతివాదులు సన్నాహాలుచేస్తున్నారు.

పెరిగిన ధరలు

న్యూఢిల్లీ, మార్చి 12 :

1970-71 సంవత్సరపు ధరల ప్రాతిపదికగా ఏర్పడిన వస్తువుల అధికార టోకుధరల సూచిక వర్తమానం రెండవవారంకూడాపెరిగి,ఫిబ్రవరిలో25 లో అంతమయ్యేవారానికి 439.5 వద్ద నిలిచింది.

ఈటోకు ధరల సూచిక గత వారం 439.1 కాగా ద్రవ్యోల్బణం 5.8 శాతం పెరిగింది.

పాలు, రాగి, మాంసం, టీ ధరల పెరుగుదల కారణంగా ఆహారపదార్థాల సూచిక పెరిగింది. బెల్లం, గ్రుడ్లు,కాఫీ, సుగంధద్రవ్యాలు. బాత్రా,నెయ్యి ధరలు తగ్గాయి.

దేశీయదినుసుల ధరలు పెరిగినందున మద్యపానీయాలు,పొగాకు, పొగాకుఉత్పత్తుల ధరలు పెరిగాయి.

ఇటుకలు, సైప్సిరామిక్స్ ధరలో పెరుగుదలవల్లలోహేతర ఖనిజాల ధరలు పెరిగాయి.

కర్ర, ముడిసిల్కు, లక్క, ముడి ప్రత్తి ధరలు తగ్గినందువల్ల ఆహారేతర (వ్యవసాయ) తదర్థాల ధరల సూచికలో తగ్గుదల కనిపించింది కానీ, ముడి జూట్, ముడిప్రత్తి. ద్రాక్ష, అవాలు ధరలు పెరిగాయి.

కొబ్బరినూనె, ఆయిల్ కేక్,ఆవనూనె, ధరల వల్ల తగ్గుదల ఆహారపదార్థాల ధరల సూచికలో తగ్గుదల కనిపించింది. కానీ అందుసారి, ప్రత్తి విత్తనాలు, కనగనూనె, అల్లనూనె ధరలు [illegible] తగ్గాయి. నూలు [illegible] లూబ్రికెంట్, కాగితం. కాగితపు ఉత్పత్తులు, రోలు, రోలు ఉత్పత్తులు,రబ్బర్లు, రబ్బరు ఉత్పత్తులు రసాయనాలు. రసాయనోత్పత్తులు, ప్రాథమిక లోహాలు, అల్లాయ్ లోహ ఉత్పత్తులు, యంత్రసామగ్రి, రవాణా పరికరాలు ఇతరవస్తువుల ధరల సూచికలో మార్పులు లేవు.



ఈ అలవెన్సులకు ఆదాయపన్ను లేదు

న్యూఢిల్లీ, మార్చి 12 :

ఆదాయం పన్ను వసూలులో మినహాయించే అలవెన్సులను కేంద్ర ప్రత్యక్ష పన్నుల (సవరణ) బిల్లులో ప్రకటించింది.

ఈ బిల్లులో 'ఆదాయం' అనే పదానికి అర్థాన్ని విస్తృతం చేయటం వల్ల యీ అలవెన్సులకు మినహాయింపు లభించింది.

ఉద్యోగులకు బదిలీలు. పర్యటన నిమిత్తం లభించే మొత్తాన్ని ఆదాయ పన్ను నుండి మినహాయిస్తారు.

అలాగే పర్వతప్రాంతాలలో, సరిహద్దులలో, మారుమూల నివాసానికి కష్టమైన [illegible] ఉద్యోగులకు [illegible] పన్నునుండి మినహాయిస్తారు. గిరిజన ప్రాంతాల అలవెన్సు రవాణా వ్యవస్థలో, పిల్లల విద్యా, వసతిగృహాల అలవెన్సులకు మినహాయింపు లభిస్తుంది.

మొత్తంఆదాయంనుండి యీ అలవెన్సులను మినహాయించాలనే ప్రకటనను 1987ప్రత్యక్ష పన్నుల (సవరణ) చట్టంలోని 10(14)వ సెక్షను ప్రకారం జారీచేశారు.

బదిలీలకు సంబంధించి ఉద్యోగికి చెందిన సామగ్రి పాకింగ్, రవాణా ఖర్చులనుకూడా పన్నునుండి మినహాయిస్తారు.

సరిహద్దు ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలు, కర్ణాలిత ప్రాంతాల ఉద్యోగులకు యిచ్చే పరిహార అలవెన్సులలో రూ. 650 వరకు మొత్తాలు పన్ను పరిధిలోకి రావు. అండమాన్, నికోబార్, లక్షద్వీపాలు, ఉత్తర మధ్య అండమాన్లు, లక్షద్వీపాలు, మినికాయ్‌దీవులు, హిమాచల్ ప్రదేశ్ [illegible] జిల్లా, జమ్మూ-కాశ్మీర్‌లో లుంగరి పట్టణానికి 25 కి.మీ. దూరంలో వున్న ప్రాంతాలు నియాబత్‌ని, లోహి, మల్లార్, లాండర్, తమగ్‌ఇలాకా, మరికొన్ని ప్రాంతాలలో యీ మినహాయింపు వర్తిస్తోంది.

అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, సిక్కిం, దక్షిణ అండమాన్, త్రిపుర, మిజోరంలోని లుంగ్లెయి జిల్లాలోని 525 వరకూ మినహాయింపు యిస్తారు. మణిపూర్, త్రిపురలలో రు 375 లేదా రు 100 వరకూ పన్ను వుండదు.

దేశవ్యాప్తంగా పిల్లల విద్యాఅలవెన్సు విషయంలో నెలకు యిద్దరు పిల్లలకు రు 50 వంతున పన్ను నుండి మినహాయింపు యిస్తారు.

అలాగే పిల్లల హాస్టలు ఖర్చుల నిమిత్తం దేశంలో ఎక్కడైనా ఉద్యోగులకు లభించే అలవెన్సు రు 150 వంతున యిద్దరు పిల్లల వరకూ పన్ను నుండి మినహాయిస్తారు.

[illegible] వ్యక్తిగత ఖర్చు అలవెన్సు నెలకు రు 1000ల వరకూ పన్ను వుండదు.

మధ్యప్రదేశ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, కర్నాటక, త్రిపుర, అస్సాం, పశ్చిమబెంగాల్, బీహార్, ఒరిస్సాలోని గిరిజన ప్రాంతీయ అలవెన్సు నెలకు రు 100 వరకూ పన్ను నుండి మినహాయిస్తారు.

విశిష్టమహిళ శ్రీమతి ఇందిర

మాస్కో, మార్చి 12:

ఇరవయ్యో శతాబ్దపు విశిష్ట మహిళగా మీరెవర్ని సూచిస్తారు, 'శ్రీమతి ఇందిరాగాంధీ'— సోవియట్ పత్రిక 'నెమ్యా' నిర్వహించిన ఒక సర్వేలో ఇచ్చిన ప్రశ్న పత్రికకు సమాధానమిస్తూ సోవియట్ నాయకుడు శ్రీ బోరిస్ యెల్ట్సిన్ దివంగత భారత ప్రధాని శ్రీమతి గాంధీని ఈ శతాబ్దపు విశిష్ట మహిళగా తాను భావిస్తున్నట్లు తెలిపాడు.

మరొక ప్రశ్నకు సమాధానంగా శ్రీమతి మార్గరెట్ థాచర్‌ను ఈ దశాబ్దపు విశిష్ట మహిళగా పరిగణిస్తున్నానని యెల్ట్సిన్ తెలియజేశారు.

పెండేకంటి వౌనం

బెంగుళూరు, మార్చి 12

తాను రాజీనామా చేస్తున్నట్లుపత్రికలలో వెలువడిన వార్తలపై వ్యాఖ్యానించడానికి కర్ణాటక గవర్నర్ శ్రీ పి. వెంకటసుబ్బయ్య నిరాకరించాడు.

ఆదివారం సుధ్యాహ్నం ఢిల్లీనుండి వగరానికి తిరిగి వచ్చిన ఆయన దయట వేచి ఉన్న విలేకరులకు తానుసరైన సమయంలో పత్రికల వారిని కలుసుకొంటానని కబురుపంపాడు.

కర్ణాటక గవర్నర్ శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య రాజీనామాచేసినట్లు వెలువడిన వార్త ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిఉన్నవారికి షాక్ కలిగించిందని రాజ్యసభలో జనతాపార్టీ నాయకుడు శ్రీ ఎమ్.ఎస్.గురుపాదస్వామి చెప్పాడు.

కర్ణాటకలో జనతాదళ్ ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి కేంద్రం చేతిలో కీలుబొమ్మగా వ్యవహరించకూడదని గవర్నర్ నిర్ణయించుకొని ఉండవచ్చని ఆయన వ్యాఖ్యానించాడు.

పార్టీలో ఒక వర్గంవారి ఒత్తిడి మేరకు ప్రధాని రాజీనామా కోరి ఉండవచ్చని ఆయన చెప్పాడు.

ఒక రాష్ట్ర గవర్నర్ ఆ రాష్ట్రానికి రాజ్యాంగ అధినేత తప్ప కేంద్రంలో అధికారంలోఉన్న పార్టీకి సేవకుడు కాదని కేంద్రం గుర్తించాలని ఆయన విమర్శించాడు.

తెలుగు పేపర్‌లో లెక్కల 'గీతలు'

సంగారెడ్డి, మార్చి 12:

పదవతరగతి పరీక్షలలో శనివారం నాడు జరిగిన తెలుగు ప్రశ్నాపత్రంలో లెక్కలులోని రేఖా గణిత చిత్రాలు దర్శనమివ్వడంలో విద్యార్థులు, ఇన్విజిలేటర్లు. అధికారులు అయోమయంలో పడ్డారు. ఈ విషయాన్ని మెదక్ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సుబ్రహ్మణ్యం పబ్లిక్ పరీక్షల కమిషన్‌కు టెలిఫోన్ ద్వారా తెలియజేశారు. ఈ రెండు రేఖాగణిత ప్రశ్నలు లెక్కల పేపరులో రావచ్చునని విద్యార్థులు ఊహిస్తున్నారు. ఇదే నిజమయితే ప్రశ్నాపత్రాలు ముందుగానే వెల్లడయినందుకు ప్రభుత్వానిదే బాధ్యతవుతుందని పరిశీలకులు భావిస్తున్నారు.

రెండు సబ్జక్టుల పేపర్లు కలసిపోలు వుంటాయని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ రేఖా గణిత చిత్రాలకు, తెలుగు పేపరుకు సంబంధంలేదని, అందుకే పరీక్షలు యథావిధిగా నిర్వహించామని విద్యాధికారి తెలియజేశారు. విలేఖరులు అడిగిన ప్రశ్నలు కొన్నిటికి విద్యాధికారి సమాధానాలివ్వలేదు పోలీసు బందోబస్తులో మెదక్‌లో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, ప్లయింగ్ స్క్వాడ్లు పరీక్ష కేంద్రాలలో తిరుగుతున్నాయని, జిల్లా విద్యాధికారి శ్రీ వి. సుబ్రహ్మణ్యం తెలిపాడు. రెండు సబ్జక్టుల ప్రశ్నలు రావడం తెలుగుదేశ ప్రభుత్వంచేతకాని తనం అని రాజకీయ నాయకులు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

సి.ఆర్.పి. కావాలి

గౌహతి, మార్చి 12

కోకడాక్‌ఝల్లా ఉదాల్‌గురి సబ్‌డివిజన్ ప్రాంతాలలో తోడో ఉద్యమకారుల తీవ్రవాద కార్యకలాపాలను అరికట్టడానికి 18కంపెనీల కేంద్ర రిజర్వు పోలీసుదళాలను సంవవలసిందిగా అస్సాం ప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్లు అధికారవర్గాలు తెలిపాయి.

అస్సాం ప్రభుత్వ అభ్యర్థనను కేంద్రం అంగీకరించినట్లు ఈ వర్గాలవారు తెలిపారు.

దొంగ దొరికాడు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్ మార్చి 12:

ఇంటి దొంగతనాలలో సంబంధం వున్న ఎ. రామకృష్ణ(19)లను మలక్‌పేట పోలీసులు అరెస్టుచేశారు.

పోలీసుల కథనం ప్రకారం మలక్‌పేట శ్రీపురం కాలనీకి చెందిన రామకృష్ణ మలక్‌పేట, సరూర్‌నగర్ తదితర ప్రాంతాలలో దొంగతనాలు చేస్తున్నట్లు తెరిపాడు.

వనరులువాడుకోవటంలేదు

కొత్తగూడెం, మార్చి 12

కొత్తగూడెం వద్ద పాల్వంచలో 10కోట్ల 20లక్షల పెట్టుబడితో నిర్మిస్తున్న కొత్తరకం దుర్క్ ఇనుము కర్మాగారానికి కేంద్ర ఉక్కుగనుల శాఖమంత్రి శ్రీ పోతేదార్ ఆదివారం నాడు శంకుస్థాపన చేశారు. ఇలాటి కర్మాగారం దేశంలోనే మొట్టమొదటిది.

రాష్ట్రంలో పరిశ్రమల విస్తరణకు కం అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకోవటంలేదని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జంగంవెంగళరావు యీ సందర్భంగా అన్నారు.

కొత్త పరిశ్రమల అభివృద్ధి పట్ల కేంద్రం ఆసక్తిలో వున్నదని శ్రీ పోతేదార్ అన్నారు. మరో నెల రోజుల్లో విశాఖపట్టణంలో లోహ సంబంధమైన ఒక పరిశ్రమకు శంకుస్థాపన జరుగుతుందని ఆయన అన్నారు.

కర్మాగారం స్వంతంగా ఏర్పాటు చేసుకునే అవ్వకోట్ల ఇరవై లక్షల రూపాయలు ఖర్చు కాగల విద్యుదుత్పాదక విభాగానికి శ్రీజగలం వెంగళరావుశంకుస్థాపన చేశారు.

యీ కర్మాగారం విప్లవాత్మకమైన సాంకేతిక విజ్ఞానానికి ప్రతీక అని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలనుఅధికంగానెలకొల్పాలనిఆయన సూచించారు.పాంజిఇనుముకర్మాగారంలో వ్యర్థంగా మిగిలిన ఇనుప ఖనిజాన్ని ఉపయోగించి దుర్క్ ఇనుము తయారు చేసే సాంకేతికపద్ధతిని యీ కర్మాగారం వారే రూపొందించారు.

అదేవిధంగా కర్మాగారం స్వంతంగా రూపొందించుకునే విద్యుదుత్పాదక విభాగంలో స్పాంజి ఇనుము కర్మాగారం నుంతి వృథాగాపోయే వాయువును వినియోగిస్తారు.

ఈ కర్మాగార నిర్మాణం సుమారు రెండున్నరేళ్ళలో పూర్తవుతుంది. దీని వల్ల ప్రత్యక్షంగా 400 మందికి, పరోక్షంగా 1200 మందికి ఉపాధి లభిస్తుంది.

మంత్రివర్యులకు కొత్త "నీతిచంద్రిక"

న్యూఢిల్లీ, మార్చి 12:

కేంద్ర, రాష్ట్ర మంత్రుల ప్రవర్తనా నియమావళిని సవరించి, మరింత విస్తృతం చేస్తున్నారు,

దీనికి సంబంధించిన ముసాయిదా పత్రాన్ని యి టీ వల కేంద్రమంత్రి మండలి సమావేశంలో చర్చించినట్లు తెలిసింది. దీనిని కేంద్ర, రాష్ట్ర మంత్రులందరికీ పంపి వారి అభిప్రాయాలను తెలుసుకుంటారు.

సవరించిన నియమావళి ప్రకారం రాజకీయ, ధార్మిక, మరే యితర ప్రయోజనాలకూ ఏ మంత్రి గూడా వ్యక్తిగతంగా కాని, కుటుంబసభ్యుల ద్వారాకానీ ఎలాటి పారితోషికాన్ని స్వీకరించరాదు.

భారతదేశంలో కానీ, విదేశాలలో కానీ విదేశీ ప్రభుత్వ ఉద్యోగం చేయటానికి మంత్రులు ధైర్యంలేకనే, తమపై ఆధారపడిన వారినికానీ అనుమతించరాదు. అలాటి పరిస్థితిలో ముందుగా ప్రధాని లేదా ముఖ్యమంత్రి అనుమతిని తీసుకోవాలి.

విదేశాల నుండి రూ 3000 ల విలువకు మించిన బహుమతులను మంత్రులు స్వీకరించరాదు,వాటిని వారు 'కోషాఖానా'లో వుంచాలి. వాటిని తాము తీసుకోవాలంటే వాటి విలువను వారు చెల్లించాలి,

ఏ మంత్రి అయినా పదవిని చేపట్టిన తరువాత, పదవిలో వున్నంత కాలమూ ప్రతి సంవత్సరం మార్చి 31 నాటికి తన ఆస్తుల ప్రకటనను ప్రధాని లేదా ముఖ్యమంత్రికి అందించాలి.

ప్రభుత్వం తప్పని సరిగా సేకరించే సందర్భాలలో తప్ప మంత్రి ప్రభుత్వం నుండి ఆస్తులను కొనటంకానీ, ప్రభుత్వానికి విక్రయించటం కానీ చేయరాదు.

ప్రభుత్వానికి సామగ్రిని సరఫరా చేసే సంస్థలలో తన కుటుంబ సభ్యులు పాలు పంచుకోవటం కాని, తానులేదా కుటుంబ సభ్యులు వ్యాపారాలు ప్రారంభించటం కానీ చేయరాదు. ఇతర వ్యాపారాలు చేటిలోనయినా తన కుటుంబ సభ్యులు పాలుపంచుకుంటే ఆ విషయాన్ని ప్రధాని లేదా ముఖ్యమంత్రికి మంత్రులు తెలియచేయాలి.

రిజిస్టరయిన సంస్థ, ధార్మిక సంస్థ, గుర్తింపు పొందిన సంస్థ, రాజకీయ పార్టీల నిమిత్తం ఎవరయినా మంత్రికి పద్దు లేదా చెక్కు అందజేస్తే సాధ్యమైంత త్వరగా వాటికి సంబంధిత సంస్థకు మంత్రి అందించాలి.

గుర్తింపుపొందిన సంస్థలు, ధార్మిక సంస్థల నిమిత్తమైతే తప్ప మంత్రులు ఏ యితర సంస్థల నిధుల సేకరణ కార్యక్రమంలో పాల్గొనరాదు. అంతేకాక ఆ నిధులు సంబంధిత సంస్థ కార్యవర్గానికి అందించినట్లు నిర్ధారించాలి.

మంత్రులు ఏ వార్తా పత్రికల సంపాదక వర్గంలోను వుండరాదు. అయితే గ్రంథత్వ విధానాలు కళా, శాస్త్రీయ సాహిత్య రంగాలకు చెందిన వ్యాసాలను వారు వ్రాయవచ్చు. సన్నిహిత బంధువుల నుండి తప్ప వారు విలువయిన బహుమతులను స్వీకరించరాదు మంత్రులలో అధికారిక సంబంధాలున్న వారి నుండి మంత్రి కుటుంబ సభ్యులెవరూ కానుకలుతీసుకోకూడదు.

వివాదాస్పదంకాని సంస్థల అవార్డులను మంత్రులు స్వీకరించవచ్చు. అయితే అవార్డులో డాగంగా వుండే నగదును స్వీకరించరాదు, మంత్రి కాకముందు చేసిన సేవలకు అలాటి అవార్డు లభిస్తే ప్రధాని లేదా ముఖ్యమంత్రినుండి బచ్చితమైన అనుమతి పొంది వాటిని స్వీకరించాలి.

భారతదేశంలోని విదేశీసంస్థల కార్యక్రమంలో విదేశీ వ్యక్తులారాలాబ నుండి ముందుగా అనుమతి పొందకుండా పాల్గొనరాదు. విదేశీసంస్థల అధిపతులకు స్వాగతం చెప్పడానికికూడా యీ శాఖను ముందుగా సంప్రదించాలి.

భారతదేశంలో గానీ, విదేశీ పర్యటనలో కానీ విదేశీ దౌత్యాధికారులతో నేరుగా సంప్రదించరాదు. లిఖితపూర్వకమైన ఆహ్వానాలు అధికారిక్కగా అందితే తప్పవాటిని పరిగణించరాదు.

అధికార పర్యటనల సమయంలో మంత్రులు తనకు చెందిన పనులో కాని, ప్రభుత్వం. ప్రభుత్వసంస్థలు గుర్తింపు పొందినహోటలులో కాని వుండాలి. తన గౌరవార్థం యిచ్చే విందుసమావేశంతప్ప విందులలో సాధ్యమైనంత వరకూ పాల్గొనరాదు.

అసెంబ్లీ రద్దుకు అన్న విముఖత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 12:

రాష్ట్ర అసెంబ్లీని రద్దుచేసి మధ్యంతర ఎన్నికలను నిర్వహించడానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు సుముఖంగాలేరని తెలిసింది.

తెలుగుదేశం పార్టీలో ప్రజ్వరిల్లుతున్న అసంతృప్తి జ్వాలల ద్వారా పార్టీలో సంక్షోభం ఏర్పడితే ప్రభుత్వానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నదృష్ట్యా అసెంబ్లీని రద్దుచేసి తిరిగి ఎన్నికలను నిర్వహించవచ్చునని వస్తున్న వార్తలను తెలుగుదేశంపార్టీ వర్గాలు ఖండించాయి.

తెలుగుదేశం పార్టీలో అసంతృప్తి వాదుల కార్యకలాపాలు పెచ్చు పెరిగిపోతున్న పరిస్థితిలోసంక్షోభం ఏర్పడినా వచ్చే సంవత్సరం అసెంబ్లీకి జరగనున్న సార్వత్రిక ఎన్నికల వరకు అసెంబ్లీని రద్దు చేయకుండాప్రభుత్వాన్ని నడపాలని ముఖ్యమంత్రి శ్రీఎన్టీరామారావు నిర్ణయానికి వచ్చినట్లుగా తెలిసింది.

పార్టీలో అసంతృప్తి వాదుల కార్యకలాపాలకు భయపడి అసెంబ్లిని రద్దుచేస్తే,కేంద్రం రాష్ట్రపాలనను స్వీకించే అవకాశాలు ఉన్న దృష్ట్యాను ఒకవేళ అసెంబ్లీ రద్దుకు సిఫార్సుచేస్తే రాష్ట్ర గవర్నర్ ఆ సిఫార్సును ఆమోదించకుండా పార్టీలో మరొక నాయకుడిని ఏర్పరిచి ప్రభుత్వాన్ని ఏర్పరచి మరి ఎన్నికలకు వెళ్ళాలని ఆలోచిస్తున్నారని తెలిసింది.

ఎన్నికోవడానికి అవకాశం ఇచ్చి, ప్రభుత్వాన్ని కొనసాగించే అవకాశాలు ఉన్నదృష్ట్యా అసెంబ్లిని రద్దు చేయకూడదని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిసింది.

తెలుగుదేశం పార్టీలో సంభవిస్తున్న పరిణామాలను, అసంతృప్తి వాదుల కార్యకలాపాలను ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు ఎప్పటికప్పుడు రిజర్వేస్తున్నట్లు తెలిసింది.

తెలుగుదేశం పార్టీలో అసంతృప్తి వాదులో సమయోచితమైనచర్యలు చేపట్టిన పరిస్థితి ఏ విధంగా పరిణమిస్తుందో చూడాలనే ధోరణిలో ముఖ్యమంత్రి ఉన్నట్లు తెలిసింది.

పార్టీలో తనను కాదని అసంతృప్తి వాదులు బహిరంగంగా ప్రజలవద్దకు వెళ్ళైర్యం లేదని ముఖ్యమంత్రి ధీమాలో ఉన్నారని అసంతృప్తివాదుల కార్యకలాపాల వల్ల పెద్దగా పార్టీలో సంక్షోభం ఏర్పడే ప్రమాదం లేదని ఆయనకు సన్నిహితులైన కొందరికి ముఖ్యమంత్రి చెప్పినట్లుగా తెలిసింది.

తెలుగుదేశంపార్టీలో అసహ్యంగా ఏర్పడిన పరిణామాలు ఏ విధంగా పరిణమిస్తాయన్న దానిపై తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ చంద్రబాబునాయుడు, ఆందోళన చెందుతున్నారని పార్టీలో ఇంటువంటి పరిణామాలు మంచివికావని అసంతృప్తి వాదులతో సమయోచిత కుదుర్చుకోవడం సమంజసంగా ఉంటుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావుకు శ్రీ చంద్రబాబు నాయుడుచేసిన సూచనకూడా ముఖ్యమంత్రి పరిగణలోకి తీసుకోలేదని తెలిసింది.

తెలుగుదేశంపార్టీకి ప్రజా బలం ఉన్నంతవరకు ఎవరూ ఏమిచేయలేరని ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీఆర్ తనకు సలహాలు ఇస్తున్నవారికి చెపుతున్నట్లుగా తెలిసింది.

[illegible] మంత్రి శ్రీఎన్టీఆర్ [illegible] డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు మాత్రం పార్టీలో అసంతృప్తి వాదుల వల్ల పార్టీకి ఏమాత్రం ప్రమాదం లేదని పార్టీని పార్టీ అధ్యక్షుడిని బహిరంగంగా ఎదిరించి జయటకు వచ్చే అసంతృప్తివాదుల సంఖ్య చేళ్ళపైనే లెక్క పెట్టవచ్చునని దగ్గుబాటి తనకు సన్నిహితులైన వారికి చెపుతున్నారు.

మ్యుమంత్రి శ్రీఎన్‌టిఆర్ పార్టీలో వస్తున్న పరిణామాల గురించి, అసెంబ్లీ రద్దు చేస్తే వచ్చేపరిణామాలగూర్చి కొందరు జ్యోతిష్యులతో చర్చించినట్లు తెలిసింది.

ముఖ్యమంత్రి శ్రీఎన్‌టిఆర్ ఊరక చంద్రాలను పరిశీలించి తెలుగుదేశం పార్టికి ప్రభుత్వానికి ప్రమాదం తేదని ముఖ్యమంత్రి శ్రీఎన్‌టిఆర్ జాతీయ రాజకీయాలలో ప్రముఖ వహిస్తారని కొందరు జ్యోతిష్యులు ముఖ్యమంత్రి సలహాలిచ్చారని తెలిసింది.

పార్టీలో అసంతృప్తివాదులతో రాజీ చేసేవారితో సమయోచితచేయడానికికూడా ముఖ్యమంత్రి సుముఖత చూపడంలేదని అసంతృప్తివాదుల కార్యకలాపాలు పెచ్చుపెరిగిపోతే ప్రజలకే ఆ కార్యకలాపాలను చెప్పడానికి నిర్ణయించుకున్నట్లుగా పార్టీవర్గాలవారు అంటున్నారు.

తెలుగుదేశం లెజిస్లేచర్‌పార్టీ సమావేశాన్ని ఏర్పాటుచేస్తే పరిణామాలు ఏ విధంగా దారితీస్తాయనే విషయంలో ముఖ్యమంత్రి ఈ సమావేశం ఏర్పాటుపై సందిగ్ధంలో పడినట్లు తెలిసింది.

పుస్తకాలు దొంగిలించే ఖర్మ నాకులేదు

(ఆంధ్ర పత్రికప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 12:

మాజీ వైద్య ఆరోగ్యమంత్రి డాక్టర్ దగ్గుపాటి వెంకటేశ్వరరావు తన మీద చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, అమీరకు జారీచేసిన పద్దులు కేవలం 'కట్టుకథ' అని రాష్ట్ర సివిల్ సర్వెంట్లు, అసిస్టెంటు సర్వెంట్లు సమన్వయ కమిటీ చేర్మన్ డాక్టర్ అడికి గోపాలకిషన్ నేడు విలేఖర్లకు సమావేశంలో స్పష్టం చేశారు.

ఆదివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తనపై మాజీమంత్రి చేసిన ఆరోపణలు పూర్తిగా ఆధారం లేనివని ఆయన చెప్పారు.

తనకు, కుటుంబ సభ్యులకు తీవ్ర మనస్తాపం కల్గించే విధంగా మాజీ మంత్రి చేసిన ఆరోపణలను తాను త్వరలోనే సివిల్, క్రిమినల్ చర్యల ద్వారా సవాలు చెయ్యనున్నానని, డాక్టరు గోపాల కిషన్ స్పష్టంచేశారు.

ప్రయోజిలాపులలో చర్చించి త్వరలోనే తానుశ్రీ దగ్గుబాటిపై తీసుకోబోయే క్రిమినల్ చర్యల గురించి వివరిస్తానని ఆయన అన్నారు.

డాక్టరుగా 'దమామ్'లో తాను ఏడాది న్నర ఉన్నానని, నెలకు రూ. 35వేల జీతం సంపాదించుకుంటూ. సరళ పద్దు పాయాలు గల వసతిలో ఉంటూ, మందులు, పుస్తకాలు దొంగిలించవలసిన ఖర్మ తనకు పట్టలేదని శ్రీ గోపాల కిషన్ చెప్పారు.

అయితే అప్పట్లో ఇండియన్ లండన్ సెర్స్‌గా వున్న శ్రీ మహమ్మద్‌పీన్ మహ్మద్, శ్రీ అబ్దులాలు తాను ఇండియాకు తిరుగు ప్రయాణం చేసే దశలో 'మీద చేసిన సేవ ఎంతో అపూర్వమైనది. ఇంతడీతం, ఇన్నిపద్దుపాయాలు వదులుకుని ఎందుకు ఇండియావెళ్తారని ప్రశ్నించారని, అక్కడి అస్పత్రి అధికారులు, అందరు తనను అభిమానించే అసలు అలాంటి పద్దులైనా సాధారణమే యియా, 'దమ్మా'ల నుంచి జారీఅయితే అక్కడి రాజముద్ర. దేశ చిహ్నం గుర్తులుగా ఉంటాయని అనేమీలేకుండా సృష్టించిన ఈ పత్రం నకిలీదని స్పష్టంగా తెలుస్తోందన్న ఆయన వివరించారు.

"బహుశా ఈపత్రం ముఖ్యమంత్రి శ్రీఎన్‌టిఆర్ యింట్లో ప్రైవ్ చేయబడి వుంటుందా 'అని ఒక విలేఖరి వేసిన ప్రశ్నకు డాక్టర్ గోపాలకిషన్ చుట్టుకుగా ప్రశ్నస్పందించి చేతులతో ఆకాశంలోకి "ఏమో ఎవరికి తెలుసు" అని సేదవులు విరిచాడు.

ప్రభుత్వ ఆస్పత్రిలో కనీస పద్దు పాయాలు లేవని, ఆస్పత్రిలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, డాక్టర్లనానా ఇబ్బందులకు గురౌతున్నారని లోగడ తాము చేసిన వ్యాఖ్యలకు క

లోలోపల కుములుటెందుకు? రండి ప్రజలముందుకు!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 12:

తెలుగుదేశం పార్టీలోని అసంతృప్తి ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, లోలోపల కుమిలిపోయేకంటే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా పోరాడానికి సహిరంగంగా బయటకు వచ్చి ప్రజల సద్దకు పోయాలని మాజీ రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఆదివారం నాడు ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ ఆర్ నియంతృత్వ దాన్నిసత్వాల క్రింద ఉండేదానికంటె ముఖ్యమంత్రి చేస్తున్న తప్పులను నియంతృత్వ పోకడలను అయన నుఖాంపైనే మాట్లాడే ధైర్యం చెప్పకోవడానికి తెలుగుదేశం పార్టీలోని అసంతృప్తి వాదులు ముందు కు రావాలని అన్నాడు.

సహేతుకమైన కారణాలు లేకుండా 31 మంది మంత్రులను మెడబట్టి గెంటిసేఒకమాటకూడాఅనకుండా లోలోపలకుమిలిపోతున్నమాజీమంత్రులు ఏమీ సాధిస్తారని ఆయన అన్నాడు.

తెలుగుదేశంపార్టీలో అంతర్గతప్రజాస్వామ్యంలేదని సభ్యులకు ఆత్మ గౌరవం లేదని తాను ఒకనాడు చెప్పినప్పుడు నమ్మని వ్యక్తులు నా మాటలను ఇప్పుడు సంపూర్ణంగా విశ్వసిస్తున్నారని ఆయన అన్నాడు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు 31 మంది మంత్రులను తొలగించిన చర్యపై అసెంబ్లీ స్పీకర్ శ్రీ జి. నారాయణరావు బయటచేసిన ప్రకటన పరోక్షంగా అభిశంసించినట్లుగా తాను పరిగణిస్తున్నానని ప్రిసైడింగ్ ఆఫీసరుగా స్పీకర్ ఇచ్చిన రూలింగ్స్ న్యాయశాస్త్రరీత్యా ఇచ్చే తీర్పులు పంటివని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నాడు.

31మందిమంత్రులను బడ్జెట్ లీకేజ్ చేరిట ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు పాలనాపరమైన రాజకీయ శరచ్ఛేదం చేసినదానిని స్పీకర్ అభిశంసనదానిపట్టి చూస్తే 31 మంది మంత్రులను తొలగించింది. కేవలం రాజకీయస్వార్థంతోనే గాని బడ్జెట్ లీకేజ్‌వల్ల కాదనిస్పష్టం అయిందని ఆయన అన్నాడు.

అనాటి మంత్రివర్గం సమావేశానికి 5 మంది మంత్రులు రాకపోయినా అ 5గురి మంత్రులను కూడా తొలగించారని దీనిలో రామారావు దుర్నీతి రాజకీయ ప్రాపార్థం ఉన్నదని అందువల్లనే ఏకపక్షంగా అందరు మంత్రులను బలిపశువులుగా చేసారని ఆయన అన్నాడు.

మంత్రుల తొలగింపు ఎన్టీఆర్ ఏకపక్ష నిర్ణయం అని దీనివల్ల పార్టీలో తనకు తెలుగులేదని నిరూపించుకోవడానికి నేషనల్ ఫ్రంటు నాయకుడినని చాటిచెప్పడానికి అహంభావంతో ఎన్టీ ఆర్ చేసిన పని అని దీనివల్ల తెలుగుదేశం పార్టీ ఎన్‌టిఆర్ కొరకు ఎన్‌టి ఆర్ వలన ఉన్నదని ఏక పక్షంగా రుజువైందని ఆయన అన్నాడు.

రాష్ట్ర బడ్జెట్ ఆమోదించిన మంత్రి మండలి సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ ఎన్టీఆర్ బడ్జెట్ లీకేజ్ విషయంలో రాజీనామా చేయలేదు. జ్యోతిష్యులు రాజకీయపునర్జన్మ రామారావుకు కల్పించాలని సూచించినందువల్ల తనను మినహాయించుకుని అందరు మంత్రులను బలిపశువులు చేసి బయటకు గెంటివేశారని ఆయన అన్నాడు.

ప్రస్తుతంఉన్న మంత్రులు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలలో 90శాతం మందికి వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ టిక్కెట్లు ముఖ్యమంత్రి ఇవ్వడం జరగదని కొత్త ముఖాలను పెట్టుకొని పాలనచేస్తూ క్లాసుర్ ఉన్నదని ఎన్టీఆర్ భావిస్తున్నారని ఆయన అన్నారు.

వచ్చే ఎన్నికలలో కొత్తవారికి పార్టీ టిక్కెట్లుఇచ్చి గెలిపించి తాను ఎవరిని పెడితే వారు ఎమ్మెల్యేలుగా అవుతారని తన కుమారుడు బాలకృష్ణను ముఖ్యమంత్రినిచేసి తాను కేంద్రానికి వెళ్ళాలనే ఉద్దేశ్యం ముఖ్యమంత్రికి ఉన్నదని ఆయన అన్నాడు.

పార్లమెంటులో తెలుగుదేశంపార్టీ నాయకుడు శ్రీ ఉపేంద్రకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యం పెరుగుతున్నదని ఈర్ష్యతో అయన ప్రాబల్యాన్ని తగ్గించాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీఆర్ ప్రయత్నిస్తున్నారని శ్రీ శ్రీనివాసులు రెడ్డి అన్నాడు.

తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడినాను, నేషనల్ ఫ్రంట్ కార్యదర్శిగా ఉన్న శ్రీ ఉపేంద్ర రెండు హోదాలలో చూడ్డానికంటా ముఖ్యమంత్రి అంక్షలు విధించారంటే పాలిట్ బ్యూరో మిధ్య. నేషనల్ ఫ్రంటు మిధ్యగానే ఉన్నదని ఈ రెండింటికి తానే నాయకుడనని చాటి చెప్పకోవానికి శ్రీ ఎన్టీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు.

నేషనల్ ఫ్రంటు కన్వీనర్‌గా ఉన్న శ్రీ వి.పి. సింగ్ ఎన్టీ ఆర్ దురహంకారంతో 31 మంది మంత్రులను అప్రజాస్వామికంగా తొలగించే ఒకమాట కూడా అనకుండా ఇది తెలుగుదేశం పార్టి అంతరంగిక వ్యవహారమనడం దురదృష్టకరమని ఆయన అన్నాడు.

తాను పోటు తెరిస్తే నేషనల్ ఫ్రంట్‌లో చీలికవస్తుందని శ్రీ వి.పి. సింగ్ భయపడి శ్రీ ఎన్టీ ఆర్‌ను చూసి భయపడుతున్నారని శ్రీ ఎన్టీ ఆర్ ను దారిలో పెట్టలేని శ్రీ వి. పి. సింగ్ దేశానికి ప్రధానియై ఏవిధంగా పాలిస్తారని ఆయన అన్నాడు.

చిల్లపడిపోయిన పడవలో ప్రయాణిస్తున్న ఎన్టీఆర్‌తో మిత్రపక్షాలుకూడా పోరె ఆ పడవ మునిగిపోయే ప్రమాదం ఉన్నదని ఈ ప్రమాదం జరగకుండా బయటపడితే మంచిదని ఆయన తెలుగుదేశం మిత్రపక్షాలకు సలహా ఇచ్చాడు.

యువతి ఆత్మహత్య

హైదరాబాదు, మార్చి 12:

యాకుత్‌పురా రైల్వేస్టేషన్ సమీపంలో వేగంగా వస్తున్న గూడ్సురైలు కిందపడి ఒక యువతి ఆత్మహత్య చేసుకొంది.

19సంవత్సరాల యువతి శనివారం మధ్యాహ్నం ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. గుర్తుపట్టలేనంతగా ఆమె ముఖం నలిగిపోయిందని తెలిపారు.

ఆమె నవరంగు స్కర్ట్ జాకెట్ ధరించినట్టు తెలిపారు. శవాన్ని గుర్తింపు కోసం ఉస్మానియా జనరల్ ఆసుపత్రి శవాగారదిలో భద్రపర్చినట్టు కేసు దర్యాప్తు చేస్తున్న కాచిగూడరైల్వే పోలీసు సబ్‌ఇన్స్‌పెక్టర్ శ్రీ నరసింగరావు తెలిపాడు.

ఉప్పుగూడా ప్రాంతంలో మరో యువకుడు కూడ ఆత్మహత్య చేసుకున్నట్టు కాచిగూడ పోలీసులు తెలిపారు.

పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం చనిపోయిన వ్యక్తి ముస్లింగా గుర్తించారు. అతను ఎడుపురంగు చొక్కా ధరించినట్టు చొక్కాపైన ఎ. వి ఫైలర్స్ దిల్‌సుక్‌నగర్ అని వుందని పోలీసులు తెలిపారు. శవాన్ని గుర్తింపుకోసం ఉస్మానియా ఆసుపత్రి శవాల గదిలో వుంచినట్టు పోలీసులు తెలిపారు.

మద్రాసు, మార్చి 12:

నగరంలోని శాంతి కాంప్లెక్స్‌లో అదివారం జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో నలుగురు పిల్లలు మరణించగా పండగడికెలు దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదానికి కారణం తెలియరాలేదు.

మళ్లీ వెస్టిండీస్ చేతిలో పరాభవం

పోర్ట్ ఆఫ్ స్పెయిన్ (ట్రినిడాడ్), మార్చి 12:

ఇక్కడ జరుగుతున్న మూడవ వన్డే మ్యాచ్‌లో ఇండియా 6 వికెట్ల తేడాతో వెస్టిండీస్ చేతిలో ఓడిపోయింది. ఈ విజయంతో వెస్టిండీస్ వన్డే సిరీస్‌లో 3–0 అధిక్యతని సంపాదించింది.

ఇప్పటి వరకు ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్న శాస్త్రి స్థానంలో నిన్న రావటంతో ఈ సిరీస్‌లో అత్యధిక ఓపెనింగ్ పార్టనర్ షిప్ 47 పరుగుల్ని శ్రీకాంత్ సిద్దూలు కలసి చేశారు. తరువాత 47 పరుగుల్ని చేయడానికి 21 వికెట్లు అయ్యాయి. పార్ట్ టైం బౌలర్లకి అనుకూలంగా ఉన్న పిచ్, స్పిన్నర్ రేడ్‌కి కారణమని చెప్పొచ్చు.

21 ఓవర్ల తర్వాత శ్రీ కాంట్రాక్ట్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. కాని బ్యాటింగ్ ఆర్డర్‌లో మూడవ స్థానంలో వచ్చిన అజారుద్దీన్, సిద్దూలు కలసి వెస్టిండీస్ బౌలర్లపై విజృంభించి తరువాత 10 ఓవర్లలోనే 66 పరుగులు చేశారు. కాని అజారుద్దీన్ కరోట్ అవటంలో పరుగుల వేగానికి అడ్డం పడింది. ఈ సిరీస్‌లో మొదటి ఆఫ్ సెంచరీ చేసిన సిద్దూ కూడా వెంటనే ఔటవ్వటంతో అటపై ఇండియాకి జట్టు చప్పింది. కెప్టెన్ వెంగ్ సర్కార్ 38 పరుగులు చేసినా, మిగిలిన బ్యాట్సుమెన్లు కేవలం 36 పరుగులకే పడిపోయారు. వెస్టిండీస్ ఫాస్ట్ బౌలర్ ఇయాన్ బిషప్ 4 వికెట్లను తీసుకున్నాడు.

వెస్టిండీస్ ఇన్నింగ్స్ ప్రారంభంలో కపిల్‌దేవ్, చేతన్ శర్మల తమ బౌలింగ్ ప్రతిభను చూపెట్టారు. గ్రీనిడ్, హాయన్స్‌లు 34 పరుగులకే ఔటయ్యారు.

కాని అర్థర్‌టన్, రిచర్డ్సన్‌లు కలిసి బాగా ఆడటంతో వెస్టిండీస్ ఈ మ్యాచ్‌లో కూడా తేలిగా గెలిస్తుందని అనిపించింది. కాని రిచర్డ్సన్, రిచర్డ్సులు వెంట వెంటనే వెనక్కి వచ్చారు. ఇండియా గెలుస్తుందన్న ఆశలు పెరిగాయి. కాని కిరణ మోరే, హిర్వాని బేటింగులో సుంకభపైన స్లాగింగ్ చాన్స్ పడుతు కోపటంలో 'మాన్ ఆఫ్ ది మాచ్'' అర్థర్‌టన్‌కు వైడ్ వచ్చింది. అర్థర్‌టన్, లోగిలు కలిసి 47.2 ఓవర్లలో 193 పరుగులుకి స్కోరుని పెంచి విజయాన్ని సాధించారు.

ఇక సిరీస్ గెలిచే ఆవకాశాలు లేకపోయినా, "క్లీన్ వాష్" లేకుండా ఒక్క మాచ్‌లో అన్నీ భారత్ విజయం సాధిస్తుందేమోనని అందరూ ఎదురు చూస్తున్నారు. రేపటి నాలుగవ వన్డే మాచ్ అంటిగువాలో మార్చి 18న జరుగుతుంది.

స్కోరు వివరాలు:

భారత్: 49.5 ఓవర్లలో 192 పరుగులకి ఆలౌట్ వెస్టిండీస్: 47.2 ఓవర్లలో, 4 వికెట్ల నష్టానికి 193 పరుగులు.



పోస్టు గ్రాడ్యుయేట్ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో డిగ్రీపరీక్షలు చదవటానికి చంచల్‌గూడా సెంట్రల్‌జైల్‌లోని 63 మంది ఖైదీలు ఆదివారంనాడు అర్హతా పరీక్షలు వ్రాశారు. విశ్వ విద్యాలయ వైస్‌చాన్సలర్ డాక్టర్ సి నారాయణరెడ్డి యీ సందర్భంగా జైలును సందర్శించారు.

'దేవీ' పలుకుబడి తగ్గెను

చండీగఢ్, మార్చి 12:

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్‌కు ప్రజలలోవున్న పలుకుబడి మెల్లమెల్లగా తగ్గుముఖం పడుతోందని పరిశీలకులు భావిస్తున్నారు.

2 సంవత్సరాల క్రితం రాష్ట్రంలో కాంగ్రెస్‌ను పూర్తిగా తుడిచిపెట్టి అధికారంలోకి వచ్చిన శ్రీ దేవీలాల్‌కు ఇక ముందు ఈ పరిస్థితి కొనసాగదని అంటున్నారు.

రాష్ట్ర శాసనసభలో జనతాదళ్ ఒకప్పటి లోక్‌దళ్–బి) కు అత్యధిక పెద్దపార్టీ ఉండడం 'ఇప్పుడు తరచుగా తయారయింది. అధికారం కోసం అంతర్గతంగా కుమ్ములాటప్రారంభం జరుగుతోంది. అసమ్మతి వాదులు బలం పుంజుకొంటున్నారు.

తెలుగు రాష్ట్ర నాయకుడు శ్రీ ఎన్.టి.రామారావు ఏ విధమయిన పదవి ఇవ్వకపోవడం కూడా శ్రీ దేవీలాల్ వ్యతిరేకత బయపడడానికి ఒక కారణంగా చెప్పుకొంటున్నారు.

పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి శ్రీ సేన్ పదవికి దూరంగా ఉన్నప్పటికి ప్రభుత్వము పనిచేస్తున్న రీతుపట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాడు.

తన స్వస్థలమయిన భివానిలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ ఒక ర్యాలీ నిర్వహించడం ప్రత్యేక శ్రద్ధతో గమనించవలసి ఉన్న ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ గుప్తాను కోరాడు. ఈ ర్యాలీలో శ్రీ దేవీలాల్ ప్రభుత్వంపై శ్రీ బన్సీలాల్ ధ్వజమెత్తాడు.

ఇదిలావుండగా శ్రీ దేవీలాల్ యిద్దరు కొడుకులమధ్య అధికారం కోసం కుమ్ములాట శిఖరాగ్ర స్థాయికి చేరుకొంది. వీరివల్ల ప్రభుత్వానికి ఎటువంటి ముప్పు వాటిల్లుతుందో స్థానికం అంచనా కూడా వేయలేని పరిస్థితి ఏర్పడింది.

పెద్దకొడుకు శ్రీ ఓంప్రకాష్ చౌటాలాను రాష్ట్ర జనతాదళ్ అధ్యక్షుడిగా శ్రీ దేవీలాల్ నియమించడంతో రెండవ కొడుకు శ్రీ రణజీత్‌సింగ్ తండ్రి మీద ఎరిగి పడుతున్నాడు.

ఇద్దరు కుమారులవల్ల దిగజారుతున్న తన ప్రతిష్టను యేదో విధంగా తిరిగి నిలబెట్టుకోకపోతే వచ్చే సాధారణ ఎన్నికల్లో శ్రీ దేవీలాల్ విజయం సాధించడం కష్టమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

సామాజిక అడవుల పథకం విఫలం

న్యూఢిల్లీ, మార్చి 12:

విస్తృత గ్రామీణాభివృద్ధి పథకంలో భాగంగా అమలుచేస్తున్న సామాజిక అటవీ పెంపకం కార్యక్రమం ఆశించిన సత్ఫలితాలను యివ్వటంలేదు.

చిన్నరైతులు యీ కార్యక్రమంలో అతిస్వల్ప సంఖ్యలో పాల్గొనటం, వారికి కలిగే ప్రయోజనంకూడా అతి స్వల్పంగా వుండటంవల్ల యీ పథకం సత్ఫలితాలను యివ్వటంలేదని భారతీయ సామాజికసంస్థ జరిపిన అధ్యయనంలో తెలిసింది.

వివిధ దారిద్ర్య నిర్మూలన పథకాల అమలుపై సమీక్షలో భాగంగా గ్రామీణాభివృద్ధిశాఖ యీ అధ్యయన బాధ్యతను ఆ సంస్థకు ఒప్పగించింది.

సామాజిక అటవీ పెంపకంలో నాటే మొక్కలను పేదవర్గాలవారు అటవీశాఖ అన్నిగానే పరిగణిస్తున్నారు. పైగా యీ కార్యక్రమంలో మొక్కల ఎంపిక కూడా సరిగాలేదు. దీనివల్ల పథకాలు సమస్య తగ్గకపోగా విపరీతంగా పెరిగింది. కేవలం కూలిసొమ్ములుతప్ప పేదవర్గాలకు యీ పథకం ఎలాటి ప్రయోజనాన్ని చేకూర్చటంలేదు.

ఈ పథకాల లక్ష్యాలను సాధించటంకూడా అగమ్యంగానే వుంది. ఏటా నాటుతున్న యీ చెట్లు అవసరమైన చోట నాటటంలేదు. చెట్టుచేమాలేని కొండల్లో వీటిని నాటటంలేదు. కొండచరియలలో గిరిజన ప్రాంతాలలో కాకుండా సేద్యపుభూములలో వీటిని నాటటంవల్ల వ్యవసాయ ఉత్పత్తులు, పేదలకు ఉపాధికూడా తగ్గుతున్నాయి.

అటవీ, గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ శాఖల సమన్వయ పథంలో వ్యవహరిస్తేతప్ప యీ పథకం విజయవంతం కాదు. ఈ సమన్వయ లోపమే ప్రస్తుతం మృగ్యంగా వుంది. అలాగే యీ సామాజిక అటవీ కార్యక్రమంలో పాలుపంచుకోవటానికి సాహసించిన పేదలకు తగిన మార్కెటింగ్ సౌకర్యాలు లేవు.

ఇప్పటివరకూ దారిద్ర్య నిర్మూలన పథకాలలో పేదవారి గృహనిర్మాణం కోసం అమలుచేస్తున్న "ఇందిరా ఆవాస్ యోజన"పథకం పలుపురిని ఆకర్షించినట్లు మరో అధ్యయనంలో తేలింది.

బి.జె.వై.యం. జైల్‌భరో

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 12:

దేశవ్యాప్తంగా నానాటికి పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్యను కేంద్ర రాష్ట్రప్రభుత్వాలుపట్టించుకోవడంలేదని నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫల మయిందని భారతీయ జనతా యువ మోర్చా కాప్రా మున్సిపల్ విభాగం శుక్రవారం ఉదయం ఇ.సి.ఐ.ఎల్. క్రాస్‌రోడ్సులో రాస్తారోకో కార్యక్రమం చేసి, తర్వాత అరెస్టు అయ్యారు.

వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్న ఈ జైల్ భరోకు స్థానిక యువమోర్చా అధ్యక్షుడు ఉపేంద్ర కార్యదర్శి అర్.ఎల్లేష్, బిజెపి కార్యదర్శి శ్రీ పుట్లేల సీతారామశర్మ అధ్యక్షులు శ్రీ వీరాస్వామిల అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

దుగార్ మరణం

కలకత్తా, మార్చి 12:

ప్రముఖ చిత్రకారుడు, పెయింటర్ శ్రీ ఇందర్ దుగార్ దీర్ఘకాల అనారోగ్యంతో నేడిక్కడ దివంగతులయ్యారు. ఆయన వయసు 71 సం॥రాలు.

ఆదార్య నందలాల్ వద్ద పెయింటింగ్ నేర్చుకున్న శ్రీ దుగార్ కొన్ని అపూర్వమైన చిత్రాలతో ప్రఖ్యాతులయ్యారు.

శ్రీ దుగార్‌కు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు.

అగ్రికోలకు ఎస్.ఎస్.యు.ఐ మద్దతు

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 12:

ఏప్రిల్‌నెల 4,5 తారీకులలో ఢిల్లీలోని 'జాల్‌కటోరా' ఇండోర్‌స్టేడియంలో జరగనున్న అఖిలభారత విద్యార్థియూనియన్ [illegible] ఎస్.ఎస్.యు.ఐ(ఐ)అధ్యక్షులు [illegible] పాల్గొంటారని [illegible] ఉడుతా శ్రీ [illegible] నిలిపివేయడం [illegible] వేళంలో తెలిపాడు.

జాతీయ సమావేశాలలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ విద్యార్థుల సమస్యల గురించి, వారి హక్కుల గురించి, నూతన విద్యావిధానాన్ని గురించి ప్రసంగిస్తారని ఆయన తెలిపాడు.

సమావేశాలకు దేశం లోని నలుమూలల నుంచి సుమారు 5000 మంది కార్యకర్తలు హాజరవుతారని. ఆంధ్రరాష్ట్రం నుంచి సుమారు 300మంది విద్యార్థి నాయకులు కాలేజీ, విశ్వవిద్యాలయాలనుంచి [illegible] పాల్గొంటారని [illegible] తెలిపాడు.

వ్యవసాయ విశ్వవిద్యాలయాలలోని సుమారు 3000 మంది విద్యార్థులు ఉద్యోగాలు లేక గత 10ఏళ్లుగా ఎన్నో సమస్యలకు గురవుతున్నారని, ఇంతవరకు వారు రెండుసార్లు 'వర్సిటీ' చెయ్యగా, వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోలేదనిశాంతియుతంగా ధర్నాలు నిరసనదీక్షలు కొనసాగిస్తున్న అగ్రికోస్ సంయుక్త కార్యాచరణ సమితికి ఎస్.ఎస్.యు.ఐ పూర్తి సహకారం మద్దతు ఎప్పటికి ఉంటాయని శ్రీ సుధాకర్‌రెడ్డి స్పష్టంచేశాడు.

శాంతియుతంగా ధర్నా చేస్తున్న 90మంది విద్యార్థులను పోలీసులుఅక్రమంగా అరెస్టు చేశారని శ్రీ రెడ్డి అరోపించాడు.

'సహకార జూనియర్ కళాశాల స్థాపించామంటూ చెబుతూ నడిబజారులో పేద్య ను వ్యాపారంగా మార్చివేసిన ఘనత తెలుగుదేశంపార్టీనేద, ముఖ్యమంత్రి శ్రీ రామారావుకే దక్కిందని శ్రీ రెడ్డి విమర్శించాడు.

[illegible] కాలేజీల ధనదోపిడీ [illegible] దర్గాలు ఎంతో మేలు చేస్తున్నాయి అయన విమర్శించాడు.

14వ శతాబ్దం నాటి నాణాలు స్వాధీనం

నాసిక్, మార్చి 12:

సిన్నార్ తాలూకా కారంజిపర్డ్ గ్రామంలో ఇద్దరు వ్యక్తుల నుండి 35 వేల విలువ చేసే 471 నాణేలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

మొక్కలు పాడడం కోసం భూమి తవ్వుతుండా బాలాజీ, మందతాజే, అనే ఇద్దరువ్యక్తులు 5–27 కిలోల బరువున్న నాణాలు లభ్యమయ్యాయి.

సభలు–సమావేశాలు

నగర కేంద్ర గ్రంథాలయం

సా. 6.00 వంశీ ఆర్ట్ థియేటర్స్ ఇంటర్‌నేషనల్ ఆధ్వర్యంలో రాయప్రోలు జన్మదినోత్సవం. శ్రీ మతి కొంతి కారదాపూర్ణకురాయప్రోలుసాహితీ అవార్డు బహూకరణ.

రవీంద్రభారతి

సా. 6.00 తెలుగు నిశ్వవిద్యాలయం విశ్వమానవ హక్కుల ప్రకటనోత్సవం. కవి సమ్మేళనం.

ఎం.సి. హెచ్.ఇబ్బంది పెడుతోంది

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 12:

మల్లన్ అధికారంలోవున్న హైదరాబాద్ నగర పాలక సంస్థ. వర్క్ ఆర్డర్లు ఏకమై భూములకు సంబంధించిన దొంగ డాక్యుమెంట్లు సృష్టించడంలో సంభు విద్రోహ శక్తులకు సహకరిస్తు బలహీనవర్గాలను, హరిజనులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకుడు శ్రీ బద్దం బాల్‌రెడ్డి ఆరోపించాడు.

ఆదివారం శ్రీ రెడ్డి పత్రికా విలేకరుల సమావేశంలో పైవిధంగా మాట్లాడుతూ ప్రభుత్వం చట్టబద్ధంగా బలహీనవర్గాల వారికీ, హరిజనులకు కేటాయిస్తున్న ఈళ్ళస్థలాల్లో మల్లన్‌పార్టీ వారు తమ ప్రత్యేక మందిరాలను నెలకొల్పుకోవడానికి దొంగ పట్టాపత్రాలు తయారు చేస్తూ మునిసిపల్ అధికారాన్ని దుర్వినియోగంచేస్తూ కావాలనే ఒక మతం వారిని ఇబ్బందిపెడుతున్నారని ఆరోపించాడు.

బహదూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శంకర్‌నగర్‌లో 10వతేదీ రాత్రి ఒక మతానికి చెందిన సంఘ విద్రోహక శక్తులు మతపరంప్రకారం దాడి చేసి వీధిదీపాలు పగులగొట్టారని, ఇళ్ళ తలుపులు బద్దలుగొట్టి శ్రీ రాజయ్య (50) శ్రీమతి అనందమ్మ(45) అనే దాంపత్యులపై కొట్టారని, శవాలయాన్ని ధ్వంసంచేశారని అయన ఆరోపించాడు.

బోయిగూడాలోని నలంద సొసైటీకి చెందిన సర్వేనంబరు 149, 150/1 భూమిని కాజేయాలని వర్క్‌ఆర్డర్ భూమిగా మునిసిపాలిటీవాడు చిత్రీకరించారని. చివరికి ఆ సొసైటివాడు హైకోర్టు నుంచి స్టేతెచ్చుకున్నా మల్లన్ వాడు ఇళ్ళకు వర్క్‌పర్మిషన్ ఇవ్వకుండా తొక్కిపెట్టి ఇబ్బంది పెడుతున్నారని ఆయన అన్నాడు.

ఇలాంటి అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా ఇక నుంచి భూములు గురించి రెవెన్యూ,పోలీస్, కార్పోరేషన్ చేత విచారించి గెజిట్‌లో ప్రభుత్వం ప్రచురించి ప్రజలకు చూపాలని అయన ముఖ్యమంత్రిని కోరాడు.

శంకర్‌నగర్‌లో వెంటనే పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేసి అక్కడ మత సామరస్యానికి తోడ్పడాలని అయన ప్రభుత్వాన్ని కోరాడు.

శాంతినగర్‌లో గ్రిడ్డి నిర్మించాలని గత సంవత్సరంనుంచి తాము ప్రభుత్వంలో పోరాడుతున్నా ఫలితం లేకపోయింది. దాని ఫలితంగా గత రాత్రి కురిసిన భారీవర్షం వల్ల శ్రీనివాస్ (20) అనే యువకుడు కొట్టుకుపోయి మరణించాడని అయన తెలిపాడు. ఈ గ్రిడ్డిని వెంటనే నిర్మించాలని అయన డిమాండ్ చేశాడు.

వెంటనే మహిళా కళాశాల ప్రిన్సిపాల్‌ను వెంటనే అరెస్టుచేయాలని, అమెపై క్రిమినల్ చర్యతీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ విషయంలో ఈ నెల '15న చలోఅసెంబ్లీ నిర్వహించనున్నట్లు అయన చెప్పాడు.

ఇదే విషయంలో ముఖ్యమంత్రి శాసనసభ కమిటీని వేయడంలో, నిరాహారదీక్షకు సిద్ధమైన బి.జె.పి. శాసన సభ్యుడు శ్రీ ఎం. ఇంద్రసేనారెడ్డి విరమించనున్నట్లు అయన తెలిపాడు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

విక్కీదాదా – సంధ్య 35, మంజు, మీరా, మేనక
నవరంగ్. శ్రీరమణ, అంబ, రాధు మేంద్ర, కోణార్క్, శోభన. పద్మిని, సంపూర్ణ శ్రీనివాస (ఉప్పల్),
గీత (రామచంద్రాపురం)
శ్రీరామచంద్రుడు - సుదర్శన్ 70, అంజలి, అమరావతి, సురేష వెంకటాద్రి, గోకుల్
దామ్మాట బంగారు బాట– శాంతి మీరాడిల్స్, ద్వారకామాయి, రాజధాని, శీష్‌మహల్.
శ్రీదేవి
గోపాలరావుగారి అబ్బాయి - సుభాష్
గూండా రాజ్యం – దీపక్, రాజేశ్వర్,
భలే దంపతులు – శ్రీనివాస, అత్తకుయముడులమ్మాయికి మొగుడు. సంధ్య70,
హైహై నాయకా - సుదర్శన్ 35.
సింహస్వప్నం - ఓడియన్, వెంకటేశ్వర (పటాన్‌చెర్వు)
గండికోట రహస్యం– వెంకటేశ
సర్దార్‌పాపారాయుడు– సప్తగిరి
జేబుదొంగ - అప్సర
సింధూరపువ్వు - తారకరామ. సప్తకి, తాదిక
ద్వారం – మనోహర్, షాలిమేటర్
తిరుగులేని మనిషి - రామచంద్ర
ప్రేమ – రామ్
గంగాభాగ - కల్పన
రక్తతిలకం - సుష్మ
రౌడీబెబ్బ - శ్రీనివాస
(రామచంద్రాపురం)

హిందీ

హత్యార్ - రామకృష్ణ 70, దిల్ షాద్, రాకాడిల్స్, అజంతా. విమల్, శ్యామ్, సూరజ్, తిరుమల ప్రకాష్, సమాపురానిహవేలి.జమ్మద్, పద్మావతి, మిలన్, నటరాజ్, రామ, కమల్, అరాధన.
యతీమ్ .. మహేశ్వరి
అస్మాన్ నేడుంచా – సప్న, అలక్ సంగీతా పిక్చర్‌పాలెస్ (రామచంద్రాపురం)
గుడు – పరమేశ్వర్, బోయిదీ - వల్లవిడీలక్స్
తేజాబ్ - వెంకటరమణ
ఈశ్వర్ – రాయల్,
రామలఖన్ – సంతోష, ప్రకాంత్
సూర్యా - రామకృష్ణ 35
ధరమ్‌వీర్ – పాలెస్
షోలే – దేవి 70
నజరానా - లత
ఆఖరిరాస్తా - ఆనంద్
పాపిపేట్‌కా సవాల్‌హై - అశోక్
కర్మ - బాలకృష్ణ

ఇంగ్లీషు

టెర్మినేటర్ ఆఫ్ .. సూర్య 70 లాండ్
కాంగోస్ట్రైయిక్స్ ఎగైన్ – కుమార్ 70
అడ్వెంచరర్ - సైగైగైన్
గోల్డ్‌అధిది అమెజాన్ పుమెన్ – షాలిమార్
డి అన్ టచబుల్స్ – సంగీత్ 70,
కింగ్ కాంగ్‌లివ్స్ - సూర్య 35
నాటకాలాడ్లింగ్ – బైజాన్
డి హాట్ టచ్ – స్ట్రైలింగ్

ఉదయం ఆటలు

లుగు

తోడుదొంగలు - కుమార్70 (1-00)
విజయ - రాధిక
మావల్లెలో గెలుపు – సప్తగిరి, మనోహర్
కార్తీకదీపం సుదర్శన్70.
దామ్మాట బంగారు బాట – అంజలి
అత్తకుయముడుమ్మాయి – [illegible]
శ్రీరామచంద్రుడు – రామ, వేజుదొంగ – శ్వరి
గోసాంరావునాగ్పి – యన్
భలేదంపతులు – సూర్య70,
మంజు, విజయ – 35.
హైహై నాయ–
బంధువులొస్తున్న – [illegible]
సింధూరపువ్వు – [illegible]
మీరాన్
ఫూల్‌లాస్
తేజాబ్
కయామత్‌కేకలో
ఏకలవ్యసాధిత్ – [illegible]
పురాని హవేలి –
బోయిదీ –
ఈశ్వర్
మైఖేల్‌రాజుంగ్
సలాం బాంబే
అస్మాన్‌సే ఉంచా
సీతంగర్
ఇం
ఇంగ్లీ స్ట్రైక్స్

బాలరంజని

పిల్లలసచిత్ర మాసపత్రిక.

మార్చి-'89 సంచిక వెలువడింది!

బాలరంజని
ముఖచిత్రం : పరమేశ్వరుడు

అతి తెలివి
పరీక్ష
హిప్నాటిజమ్
తెలివైన జింక
యక్ష కిరీటం (సీరియల్)
★ కవీష్ (బొమ్మల కథ) అడగండి! చెబుతాం!!
ఫన్నీలాండ్
న్యాయం
నిధి రహస్యం (సీరియల్)
★ శంకరుడు-భక్త వశంకరుడు (పెద్దకథ)
★ కాలభైరవుడు (కొత్త సీరియల్)
తినకుండా తినేది
పడకుండా పడేది
అందరూ సమానమే
పాతాళనాగు (సీరియల్)
నమ్మకం ద్రాక్ష
★ చంద్రశేఖర్ ఆజాద్ నమ్మకం (బహుమతి పొందిన కథ)
★ విక్రమార్క సింహాసనం
బుద్

దక్షిణ మధ్య రైల్వే
ప్రకటన

ఈ దిగువ తెల్పిన రైల్వే స్టేషన్‌లో టీ స్టాల్ కాంట్రాక్టును ఇచ్చుటకు షెడ్యూల్డ్ కులం మరియు షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులు, అనుభవం గల హోటల్ యజమానులు, ప్రఖ్యాతి గాంచిన వంటలు చేసే సంస్థలు, ఆసక్తిగల పని వారలలో కూడి వున్న రిజిస్టర్డ్ కో-ఆపరేటివ్ సొసైటీలు, మహిళా సమితులు, నిరుద్యోగులై వున్న గ్రాడ్యుయేట్ అభ్యర్థులు, మరియు స్వాతంత్ర్యయోధుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. చెల్లించవలసిన కాంపోజిట్ యూస్యువల్ టైనెన్సు ఫీజు మరియు సెక్యూరిటీ డిపాజిట్ వివరాలు ఈ దిగువ ఇవ్వబడినాయి.

వరుస నెం.	స్టేషన్ పేరు	కాంపోజిట్ టైనెన్సు ఫీజు	సెక్యూరిటీ డిపాజిట్
1)	చిట్టిగడ్డ	511-00	262-00

దరఖాస్తులను సీలు చేసిన కవర్లలో పంపుతూ అందులో పేరు, చిరునామా, విద్యార్హతలు, నివాస స్థలము, గతంలో నందల అనుభవం ఇతర అనుభవం, ఆర్థిక స్థోమత, కులం మొదలగు వివరాలు ఇస్తూ "ది సీనియర్ డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్/ప్రాడ్‌గేట్/దక్షిణ మధ్య రైల్వే, సంచాలన భవన్, 2వ అంతస్తు, రైల్ నిలయం ఎడుట, సికింద్రాబాద్-500371 నకు 28-3-1989 నాడు లేక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను.

కాంట్రాక్టు యొక్క నియమ నిబంధనల పూర్తి వివరాలు సీనియర్ డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ (డి.జి) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ నుండి రు.5/- చెల్లించి అన్ని పనిరోజులలో ఆఫీసు వేళలో పొందవచ్చును.

[సం] డివిజనల్ రైల్వే మేనేజరు/బిజి
దు. సు. రైల్వే సికింద్రాబాద్.

PUB 784/88-89

వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయము,
సిద్దిపేట, [జిల్లా : మెదక్]

టెండరు నోటీసు

నెం. యం. సి. యస్/88-89/1697 తేది : 1-3-1989

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయము సిద్దిపేటకు ఈ క్రింద తెలియజేయబడిన వస్తువులను సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1) ఐ. యస్. ఐ. స్టాండర్డ్ ముద్రగల 2 హెచ్. పి. జెట్ మోటారు పంపు మరియు పైపులు, సప్లయి చేయుట మరియు ఫిక్సింగ్ చేయుట గురించి.
2) 500 తక్ పట్టి పుస్తకములు ప్రింటింగ్ చేసి సప్లయి చేయుట గురించి.
3) కాడి పత్రిలు సైజు 24 × 18 మరియు 30 × 24 100 పర్సెంట్ వాటర్ ప్రూఫ్‌గల సప్లయి చేయుట గురించి.

తేది. 15-3-89 నుండి 18-3-89 వరకు రు. 5-00 చెల్లించి కార్యాలయము పనిచేయు వేళలో టెండరు షెడ్యూల్సు పొంద వచ్చును.

సీలు చేయబడిన టెండర్లు కార్యాలయమునకు చేరు చివరి తేది. 20-3-1989. టెండరుతో పాటు ఒక్కొక్క టెండరునకు రు. 250.00 కార్యాలయములో చెల్లించినటువంటి రసీదు జతపరచవలయును.

తేది. 20-3-1989 [illegible] టెండరు తెరవబడును. కావున టెండరుదార్లు సమక్షములో టెండరు తెరవబడును.

గమ :- ఏవైనా టెండరుగాని లేదా అన్ని టెండర్లు గాని తిరస్కరించు హక్కు మరియు కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటి సిద్దిపేట గారలకు అధికారము గలదు. మిగతా వివరములు కార్యాలయము పని చేయు వేళలో తెలుసుకొనగలరు.

[సం] యస్. విశ్వనాథం
కార్యదర్శి,
వ్యవసాయ మార్కెట్ కమిటి,
సిద్దిపేట.

భారత ప్రభుత్వం
డిపార్టుమెంట్ ఆఫ్ సప్లయ్, డైరెక్టరేట్ ఆఫ్ సప్లయిస్ అండ్ డిస్పోజల్స్
26 హడోస్‌రోడ్, శాస్త్రిభవన్, నుంగంబాకం, మద్రాసు-600006

వేలం కార్యక్రమం - మార్చి 1989

1) స్థలం : [illegible] డిపో, ఏ.ఎస్.సి, తిరుమలగిరి సికింద్రాబాద్
వేలం తేదీ : 20-3-1989 ఉ. 11 గం.
వస్తువులు: గోనె సంచులు - 64423 నం., తివాచీలు 18249 నం.లు, టబ్బులు - 381 నం., డ్రమ్ములు - 244 నం.లు, పీపాలు - 280నం. బెర్రీ పెట్టెలు - 33 నం.లు తగరం మరియు ఇనుప తూము (పైపులు) 17425 కేజీలు; పింపిరి బట్టలు 541 కేజీలు పీపాలు: 345 నం.లు

2) స్థలం : అడ్వాన్స్ డిపో, అవడి, మద్రాసు-.
వేలం తేదీ: 23-3-89 ఉ. 9.00 గం.
వస్తువులు: మోటార్ సైకిల్స్ - 19 నం., [illegible] - 17 నం.లు జోంగా - 20 నం.లు టి.కె.ఎస్.ఎస్. - 23 నం.లు శక్తిమాన్ లారీలు - 21 నం.లు, [illegible] లారీలు - 5 నం.లు ట్రాలర్-6 నం.లు సైడ్‌కార్-2 నం.లు

3) స్థలం : హెవీ వెహికిల్స్ ఫ్యాక్టరీ, అవడి, మద్రాసు-54.
వేలం తేదీ: 29-3-89 ఉ. 10.00 గం.
వస్తువులు: అంబాసిడర్ కారు - 1 నం.

క్రమ సంఖ్య 1కి సంబంధించి అసిసియేటింగ్ కామెంట్, సప్లయ్ డిపో, ఏ.ఎస్.సి, తిరుమలగిరి సికింద్రాబాద్‌వారి పేర్వక్రమ సంఖ్య - 2 నకు సంబంధించి అసిసియేటింగ్ కమాండెంట్, అడ్వా డిపో, అవడి, మద్రాసు-55 వారి పేర్న ప్రవేశ రుసుము క్రింద ఒక్కొక్కటికి రూ. 25/- (ఇరువది అయిదు రూపాయలు మాత్రం) తిరిగి యివ్వబడు మరియు కాషన్ మనీ క్రింద రూ. 2000/- (రెండు వేల రూపాయలు మాత్రం) ను తిరిగి యివ్వబడును. డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించినపుడే జరుగు స్థలంలో నికి అనుమతించబడుదు. కాషన్‌మనీ క్రింద నగదు అంగీకరించబడదు. పాటను వెనుకకు తీసికొన్న పక్షంలో కాషన్‌మనీ స్వాధీనపరచుకోబడును.

గమనిక :
1) క్రమ సంఖ్య 3నకు ప్రవేశ రుసుం, మరియు కాషన్‌మనీ చెల్లించ నవసరం లేదు.
2) వేలం అమ్మకంనకు సంబంధించిన నిబంధనలు డిప్యూటీ క్వార్టర్‌మాస్టర్ జనరల్ డైరెక్టరేట్ ఆఫ్ సప్లయిస్ అండ్ డిస్పోజల్స్, గది 6 వారి నుండి పొందవచ్చును.

davp 8 (43) 88

Printed and Published for Nageshwara Rao Estates Ltd., by S. Nageshwara Rao, at the Andhra Pradesa Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-29, Editor: C.V. Rajagopal Rao [Hyderabad], Chief Editor: S. Radhakrishna
Phones: Business: 68092, Editorial 37

తె.దే., ప్రతిపక్షాలపై రణదివే విసుర్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 12: వరుసగా పత్రికా ప్రకటనలతో శ్రీ రాజీవ్‌గాంధీ ఎన్ని కలలు సన్నగిల్లుతుంటే జనతాదళ్, నేషనల్ ఫ్రంట్, తెలుగుదేశం లాంటి పార్టీలు ఐక్యతా వేదికపై కావలంటే జాప్యం చేస్తున్నాయని మార్క్సిస్టుపార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ టి టి రణదివే పేర్కొన్నారు.

పీర్‌లెస్ ఎంప్లాయీస్ యూనియన్ 13వ మహాసభల ముగింపు సందర్భంగా ఇక్కడ జరిగిన బహిరంగ సభ సమావేశంలో ప్రసంగిస్తూ, ఇటీవలి తెలుగుదేశం పరిణామాల పట్ల కూడా ఆయన ఆందోళన వ్యక్తంచేశారు.

పంజాబ్ సమస్య, నెహ్రూ ఉపాధి పథకం మహారాష్ట్ర రుణ పథకం దారిద్ర్య నిర్మూలన పథకం అంటూ రాజీవ్ ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు. ప్రధాని ఎవరు, ఉపప్రధాని ఎవరు పార్లమెంటుసీట్ల పంపకం ఎవరు చేయాలి అనుకొంటూ జనతాదళ్, నేషనల్ ఫ్రంట్ తెలుగుదేశం వంటి దక్షిణ మల్లగుల్లాలు పడుతున్నాయి. రాజీవ్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల ముందుకు తీసుకొని వెళ్ళడంతో ఈ పక్షాలు నిరాశం అయ్యాయి. అవి మాపాలు ఇప్పటికే వృద్ధాచేరాయి అని శ్రీ రణదివే అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పరిణామాలు కూడా సరిగాలేవు "ఏకవ్యక్తి" వ్యవహారంగా సాగిరే ప్రజల్లో విశ్వాసం కలగించలేదు. స్వల్పవిచలనాలు ప్రక్కనపెట్టారని, జనతాదళ్, నేషనల్ ఫ్రంట్, వామపక్ష సెక్యులర్ శక్తులు అప్రమత్తం కావాలి అని ఆయన అన్నారు.

ఏ జెపిని కలుసుకోవడం అర్థ హత్య సన్యాసం అని అంటూ మరోసారి హెచ్చరించారు.

ఏ జెపి వంటి మరణశక్తులను కలుపుకుంటే రాజీవ్‌నెత్తిన సాలుపోసినట్లే నని ఆయన అన్నారు.

వామపక్ష సెక్యులర్ పక్షాలు ఐక్యం అయి మరణశక్తులను ఏకాకిని చేయాలని ఆయన అన్నారు.

కాంగ్రెస్ ప్రతిపక్షాలు సామ్రాజ్య వాదుల పక్షాన వున్న మరణశక్తులు ఈ మూడు ప్రమాదముందు ఉన్నాయని కాంగ్రెస్‌పట్ల ఆసంతృప్తి చెందివున్న ప్రజానీకం ప్రతిపక్షాలు ఐక్యంగా లేరపోతే తమం మరం పేరిట దున్న శక్తులవైపు మరలే ప్రమాదం ఉన్నదని శ్రీ రణదివే అన్నారు.

దేశం ఆర్థిక సంక్షోభంలో మునిగి ఉన్నదని మూడవదివున్న 140 లక్షం పరిశ్రమలు మూసుకోవలసిన అవకాశం లేదని ప్రభుత్వమేచెబుతున్నదని ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయ ద్రవ్యనిధి, అమెరికన్ సామ్రాజ్యవాదశక్తులు ఒత్తిడిలోనాంగ జాతీయరంగం పరిశ్రమలను క్రమంగా ప్రయివేటుపరం చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని, ఇక దేశ ఆర్థిక పారిశ్రామికరంగం బహుళజాతి సంస్థల గుప్పెటలోనికి వెళ్ళిపోయి వాటి అజమాయిషీకిందనే ఇక్కడి వ్యవస్థ నడిచే ప్రమాదం మంచుకొస్తున్నదని శ్రామిక వర్గం తమ ప్రయోజనాలకోసం దేశ సమైక్యత సమగ్ర అభివృద్ధిపట్ల శ్రద్ధ వహించాలని శ్రీ రణదివే కోరారు.

సీఐటియు కార్యదర్శి శ్రీ పి వెంగయ్య అధ్యక్షత వహించారు పీర్‌లెస్ సిబ్బంది సంఘం కార్యాధ్యక్షుడు శ్రీ నిత్యగోపాలదత్త ప్రధాన కార్యదర్శి శ్రీ ఘోష్, స్థానిక నాయకులు శ్రీ అయితా రాములు శ్రీ ఉమామహేశ్వరరావులు ప్రభృతులు పాల్గొన్నారు.

పీర్‌లెస్‌ను జాతీయకరణ చేయాలని కోరుతూ మహాసభలీర్మానించింది. అవినీతికర, నియంత్రణ రాజీవ్ ప్రభుత్వాన్ని కూలించేందుకు ప్రజానీకాన్ని కార్మికులను సమీకరించే దాధ్యత తీసుకోవాలని తీర్మానించింది.

సంఘం ఇకపై అధికారిక పీర్‌లెస్ ఎంప్లాయీస్ యూనియన్‌గా పిలవబడుతుంది.

అధ్యక్షుడుగా శ్రీ సుధీర్‌మైత్ర కార్యాధ్యక్షుడుగా శ్రీ నిత్యగోపాల్‌దత్త ప్రధాన కార్యదర్శిగా శ్రీ అనుదేవ్‌ఘోష్ కోశాధికారిగా శ్రీ హరిప్రసాద్ పాత్రో ఎన్నికయ్యారు.

తూర్పు నౌకాదళం స్వర్ణోత్సవాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, మార్చి 12: [illegible] విశాఖపట్నంలోని తూర్పు రక్షణ నౌకాదళం స్వర్ణోత్సవాలు ఈ సంవత్సరం నిర్వహించబడతాయని తూర్పు నౌకా దళాధిపతిగా కొత్తగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వైస్-అడ్మిరల్ ఎల్. రామదాస్ తెలియచేశారు. పదవీ స్వీకారం చేశాక ప్రప్రథమంగా విశాఖ పట్నంలో పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, తూర్పు తీరానికి ఉజ్వలమైన నౌకా యాన చరిత్ర వుందని రెండు వేల సంవత్సరాల క్రితమే తూర్పు తీరం నుంచి, ముఖ్యంగా విశాఖ తీరం నుంచి సుదూరదేశాలతో నౌకా వాణిజ్యం సాగించినట్లు చారిత్రిక నిదర్శనాలు వున్నాయి అని, ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని చరిత్రకారుల సహాయంతో ప్రాచీన నౌకా వాణిజ్య చరిత్రను క్రోడీకరించి, స్వర్ణోత్సవాల సందర్భంగా ప్రచురించదలచామని వైస్-అడ్మిరల్ శ్రీ రామదాస్ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "భారతదేశానికి తూర్పు, పశ్చిమ, దక్షిణ నౌకాస్థావరాలు మూడు వున్నా మిగతా రెండు నౌకా స్థావరాలకన్నా తూర్పు నౌకాదళ స్థావరంలోనే ఎక్కువ యుద్ధ నౌకలు, జలాంతర్గాముల స్థావరం కూడా విశాఖపట్నంలోనే వున్నాయని ఈ విధంగా తూర్పు నౌకాదళానికి చాలా ప్రాధాన్యం వుందని ఆయన అన్నారు. చాళుక్యులు, శాతవాహనులు, కళింగులూ రాజ్య పాలన చేసిన చారిత్రిక కాలంలో నౌకా వాణిజ్యం తూర్పు తీరాన భారీగా సాగేదనికూడా ఆయన తెలియచేశారు. ప్రస్తుతం తూర్పు నౌకాదళం క్రింద విశాఖపట్నం, కలకత్తా, మదరాసు, ట్యూటికోరన్‌లు వున్నాయి. భారత నౌకా వాణిజ్యంలో 75 మిలియన్ టన్నుల వరకూ తూర్పు తీరం రేవుల మీంచే సాగుతోంది." అని కూడా ఆయన అన్నారు. స్వర్ణోత్సవాలు నిర్వహించడానికి నివేదికలలో ఒక ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నట్లు కూడా ఆయన తెలియచేశారు.

"విశాఖపట్నంలో అణుచోదిత జలాంతర్గామి స్థావరం ఏర్పాటు చేసుకోవడం వలన, విశాఖపట్నానికి "రేడియేషన్" ప్రమాదం వుంటుందని కొందరు భయపడుతున్నారు. వీని గురించి మీ అభిప్రాయం ఏమిటి? అని ఒక విలేకరి ప్రశ్నించగా, వైస్-అడ్మిరల్ ఇలా అన్నారు "ఇటువంటి భయాలకి ఆస్కారం లేదు. మేమంతా అణుచోదిత జలాంతర్గామిలోకి వెళ్లి వస్తూనే వున్నాం. మాకేమీ ప్రమాదం సంభవించలేదు. అనేక అణుచోదిత జలాంతర్గాములని కలిగి వున్న అమెరికా, రష్యాలాంటి అధునిక దేశాలలో ఎవరికీ ఎటువంటి ప్రమాదాలూ సంభవించలేదు. "రేడియేషన్" ప్రమాదం లేకుండా అన్ని విధాలా చర్యలు తీసుకోవడానికి అధునిక పద్ధతులు అమలులో వుంటాయి. కనుక అణుధూళి వంటి ప్రమాదాలు ఏవీ వుండవని హామీ ఇస్తున్నాను" అని ఆయన అన్నారు.

సుదూర ప్రాంతాలలో వున్న ఏ జలాంతర్గామికైనా సమాచారాన్నిఅందియగలిగే అధునిక యంత్రం "స్కాలార్క్" స్వీడన్ విశాఖపట్నంలో నెలకొల్పబడు తుందని, ఆయన తెలియచేశారు. విశాఖ విమానాశ్రయం ప్రస్తుతం నౌకాదళం ఆధిపత్యంలో వుంది. ఈ విమానాశ్రయంలో రాత్రి వేళల్లో రాక పోకలు సాగించడానికి, భారీ విమానాలు "ఏర్ బస్"లు విశాఖలో దిగడానికి కావలసిన "రన్‌వే" నిర్మాణానికి చర్యలు తీసుకోబడు తున్నాయి. ఇందుకుగాను విశాఖ పోర్టు ట్రస్టు నుంచి 500 ఎకరాల స్థలం సేకరించవలసి వుంది. ఈ విషయమై సంప్రదింపులు జరుగుతున్నాయి. నౌకాదళానికి కొంత నిధుల కొరత వుంది. "నేషనల్ ఏర్ పోర్టు అథారిటీ" తో కూడా విశాఖ విమానాశ్రయం అభివృద్ధికి సంప్రదింపులు జరుగుతున్నాయి." అని వైస్-అడ్మిరల్ రామదాస్ తెలియచేశారు.

తూర్పు నౌకాదళం అధ్వర్యంలో వున్న శ్రీలంకలోని "భారత శాంతిదళం" ఇంకా ఎంత కాలం అక్కడ వుంటుంది? అని ప్రశ్నించగా, "ఇది రాజకీయ స్థాయి నిర్ణయించవలసిన విషయం" అని సమాధానం ఇచ్చారు. "మాకు సంబంధించినంత మట్టుకు "శాంతి దళం" తన లక్ష్యాల్ని సాధించడంలో సంతృప్తికరంగా వ్యవహరించింది" అని అన్నారు. "విశాఖపట్నంలో పదవీ స్వీకారం చేయడం మీకు ఎలా వుంది?" అని ప్రశ్నించగా "అత్తవారింటికి వచ్చినంత ఆనందంగా వుంది. ఎందుకంటే మా తల్లి తమిళదేశం అడపడుచు, నా భార్య తెలుగుదేశం అడపడుచు" అంటూ చమత్కరించారు. సమావేశానంతరం వైస్-అడ్మిరల్ విలేకర్లకి విందు ఏర్పాటు చేశారు.

కర్నూలులోని ప్రభుత్వ కళాశాల సంగీత కళాశాలలో నిర్వహించిన శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాల సందర్భంగా శ్రీ చిట్టిబాబు వీణ కచేరీ చేస్తున్న దృశ్యం.

సంక్షేమ పథకాల అమలులో బాంకులపై అదనపు బాధ్యతలు

అనంతపురం, మార్చి 12

బ్యాంకులపై కేంద్ర ప్రభుత్వం మరింత సామాజిక బాధ్యతను మోపినందువల్ల వివిధ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు జరిపేందుకు బ్యాంకుల వైపు భారీలో పూర్తి మార్పు రావడం అవసరమని సిండికేట్ బాంకు డిప్యూటి జనరల్ మేనేజర్ శ్రీ జి.ఎ. రిగో అన్నారు.

జాతీయకరణ అనంతరం బ్యాంకులు సాంఘిక సంస్థల పాత్రలను ధరించాయని శ్రీరిగో అన్నాడు.

గ్రామీణాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం అధ్యయన శిబిరాన్ని ఆయన ప్రారంభించాడు.

శిబిరానికి జిల్లా కలెక్టర్ శ్రీ వి. భాస్కర్ అధ్యక్షత వహించాడు.

అమెరికా ఎయిడ్స్ రోగులకు విదేశీ మందులు

న్యూయార్క్, మార్చి 12 :

అమెరికాలోని ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకి ఇకనుంచి విదేశాల్లో దొరికే మందులు లభిస్తాయి. అమెరికాలో ఉపయోగాన్ని నిషేధించిన కొన్నిమందులను ఎయిడ్స్ పేషెంట్స్‌కి సరఫరా చేసేందుకు "డ్రగ్ బయర్స్ క్లబ్" ముందుకు వచ్చింది. అయితే మందులు కావాలనుకొనేవాడు విదేశీ డాక్టర్ల దగ్గర నుంచి సర్టిఫికెట్లనుతెచ్చుకోవాలిట! ఈ క్లబ్ వాడు చెప్పాడు. క్లబ్ ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వాడు ఈ విషయం తెలియజేశారు.

ఇదివరకు కొన్ని మందుల్ని ఉపయోగించిన ఎయిడ్స్ పేషంట్లు తీవ్ర అస్వస్థతకు గురవటంతో, 'ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్' (ఎఫ్.డి.ఎ) వాడు ఆ మందుల వాడకాన్ని నిషేధించాడు. కాని డ్రగ్ బయర్స్‌క్లబ్ వారి పథకం మాత్రం ఎఫ్.డి.ఎ నిబంధనలను అతిక్రమించదని క్లబ్ సభ్యులు అన్నారట.

ఉగాండాకు 20 వేల మంది వలస

కంపాలా, మార్చి 12 :

సూడాన్‌లో ప్రభుత్వదళాలకు తిరుగుబాటుదారులకు మధ్య యుద్ధం తీవ్రంగా కొనసాగు తుండడంతో గత కొద్ది కాలంలో 20 వేలమంది సూడానీయులు ఉగాండాలో ప్రవేశించారని ఐక్యరాజ్య సమితి అధికారి ఒకరు సోమవారం చెప్పారు.

ఉగాండా దక్షిణ సరిహద్దులలోని నిబియా, కిట్‌గమ్‌లలో ఆదివారం నాటికి 23 వేలమంది చేరుకొన్నారని ఉగాండాలో వలసవాదుల ఐక్య రాజ్య సమితి ప్రతినిధి శ్రీ విలియం యంగ్ అన్నాడు. వలస వచ్చినవారికో కొంత మంది సైనికులు కూడా ఉన్నారని ఆయన చెప్పాడు.

జాతకాలు చెప్పే కంప్యూటర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12 :

దక్షిణమధ్య రైల్వే మహిళా సంక్షేమ సంస్థవారు ఏర్పాటుచేస్తున్న 'స్ప్రింగ్ ఫెయిర్' ఎగ్జిబిషన్‌లో జాతకాలుచెప్పే కంప్యూటర్‌ను ఏర్పాటు చేశామని సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి ఎం.ఎ. బెరియన్ చెప్పారు.

నామమాత్రపు ధరకే పుట్టినతేదీ, స్థలం, టైము కరెక్టుగా ఉంటే అప్పటి కప్పుడే వారి జాతకం మొత్తం బయటకు వచ్చేస్తుందిట.

ఈ కంప్యూటర్‌ను శని, ఆదివారాలలో ఎగ్జిబిషన్‌లో ఉంచుతామని శ్రీమతి బెరియన్ చెప్పారు.

ప్రైవేట్ క్లినిక్ లక్రమబద్ధీకరణకు చట్టం: మంత్రి సూచన

(ఆంధ్రపత్రికరాజకీయప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12 :

రాష్ట్రంలో ప్రైవేట్ నర్సింగ్ హోంలు, క్లినిక్‌ల క్రమబద్ధీకరణకు, రిజిస్ట్రేషన్ పనుల కోసం ఒక శాసనం చెయ్యాలనే ప్రతిపాదనను ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ పి.నుబ్బయ్య బుధవారం శాసనసభలో స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ పైవిషయం వెల్లడి చేశారు.

శ్రీ జి.శ్యామసుందర్‌శివాజీ, శ్రీ కె. ఎర్రంనాయుడు అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు, మంత్రిపై సమాధానమిచ్చారు.

అయితే రిజిస్ట్రేషన్ కొరకు వచ్చే వారికి ప్రభుత్వం కొన్ని నిబంధనలను విధించిందని ప్రైవేటు నర్సింగ్ హోమ్‌లో 10శాతం పడకలను ఉచితంగా పేదలకు వినియోగించాలని, 30శాతం పేద రోగులకు ఉచిత చికిత్స చేయాలనే నిబంధనలున్నాయని అవి వాడు అంగీకరించిన తర్వాత రిజిస్ట్రేషన్ చేస్తారని అన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూపైన పేర్కొన్న విషయాలను అచ్చితంగా అమలుపరచుటకు ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు.

బ్రిటన్‌లో మాఫియా

లండన్, మార్చి 12 :

చైనా మాఫియా పద్ధతిలో తమ కార్యకలాపాలు నిర్వహించే ట్రైయిడ్స్ మాఫియా బ్రిటన్‌లో మెల్లమెల్లగా బలం పుంజుకొంటోంది. 1997 నాటికి హాంగ్‌కాంగ్‌ను చైనాకు అప్పగించడానికి గడువు నిర్ణయం కావడంతో తమ భవితవ్యాన్ని నిర్ణయించుకోవడానికి మాఫియా తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది.

ట్రైయిడ్స్ ఆసియాలోను చైనాలోని జిల్లా పట్టణ కేంద్రాలలోను తమ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 1940-50 ప్రాంతాలలో బ్రిటన్‌లో 15 వేల మంది చైనీయులు ఉండేవారు. ఇపుడు వారి సంఖ్య 3 లక్షలకు పెరిగింది.

మొదటి ట్రైయిడ్ 'వుఆన్‌లాన్' 1930లో బ్రిటన్‌లో ప్రవేశించినప్పటికీ తరువాత వచ్చిన మాఫియా బృందం 'వుసుంగ్‌పు'చేతిలో పరాజయం చవిచూసింది. ఈ రెండవ బృందం మాంచెస్టర్‌పై తనదృష్టిని కేంద్రీకరించింది. క్రొత్తగా వస్తున్న 'సాన్ ఇ ఆన్', 'తాయ్ కుయెన్‌తాయ్'లు మెల్లమెల్లగా తమ బలం పుంజుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి.

రక్షణకల్పించడం మాదకద్రవ్యాల రవాణా, వేశ్యవ్యభిచారమైన జూదం వీడియోటేపులు మొదలైన వాటి ద్వారా మాఫియా ధనం ఆర్జిస్తుంది. ట్రైయిడ్స్ బెదిరిస్తే పోలీసుల దగ్గరికి వెళ్ళడానికి కూడా ప్రజలు భయపడుతున్నారు.

ట్రైయిడ్స్‌నందిండం పెట్టుకోకుండా ఏవైనీయుడు వ్యాపారం కూడా నిర్వహించలేనంతగా మాఫియా బలపడిందని ఒక హాంగ్‌కాంగ్ పోలీసుఅధికారి వ్యాఖ్యానించాడు.

డైనమైట్ పేలి 15మందికి గాయాలు

కాల్చిన్, మార్చి 12 :

పుతియాకపు గ్రామంలో ఒక దేవాలయంలో ఉత్సవాలు నిర్వహిస్తుండగా ఒక డైనమైట్ పేలడంతో 15మంది గాయపడ్డారు. ఈ సంఘటన గురువారం ఉదయం జరిగింది. వీరిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

PRINCE
Rigid PVC Pipes & Fittings for agriculture
PRINCE BOMBAY INDIA
The only reliable effective Pipes & Fittings for greener field, better yield...



Salient features, like:
* Smoother bore allows better flow of water continuously.
* Anti corrosive. Anti rodent. Unaffected in dry, hot or wet soil conditions. Not affected by most of the chemicals.
* Complete odourless and hygienic
* Light weight, but tough. Easy to handle, install and connection. Do not support combustion.

Presently available in sizes:
pipes: 63 to 160mm dia
fittings: 20 to 200 mm dia

SELFSHINE INDUSTRIES
C 10, Central Road, Marol MIDC Andheri East, Bombay-400 093 India. Phone: 634 74 53
Gram: SHINEFIT 400 093.
Telex: 11 79310 PEXO IN

SUPERAGE/711/8

ఆదాయం పన్ను చెల్లించడానికి మీ తారీఖు

అడ్వాన్సు పన్ను - ఆఖరి ఇన్‌స్టాల్‌మెంటును 1989 మార్చి 15న లేక అంతకు ముందుగా చెల్లించవలసియున్నది.

అడ్వాన్సు పన్ను ఆఖరి ఇన్‌స్టాల్‌మెంటును 1989 మార్చి 15న లేక అంతకుముందుగా చెల్లించవలసియున్నది.

1988 సెప్టెంబరు, డిసెంబరు మాసాలలో ఇంతకుముందే చెల్లించిన అడ్వాన్సు పన్ను ఇన్‌స్టాల్‌మెంట్ల మొత్తాన్ని మినహాయించిన తర్వాత మీ ప్రస్తుత ఆదాయంపై అడ్వాన్సు పన్నును పూర్తిగా ఈసారి మీరు చెల్లించాలి.

గుర్తుంచుకోండి :
1) మీ ఆదాయం రూ. 50,000/-లకు మించి ఉంటే, చెల్లించవలసిన ఆదాయం పన్ను పైన 5 శాతం సర్చార్జిని కలపటం.
2) చెల్లించవలసిన పన్ను రూ. 1500 లేక అంతకంటె ఎక్కువ ఉన్నట్లయితే, మీ 'ప్రస్తుత ఆదాయం' పైన అడ్వాన్సు పన్ను చెల్లించవలసి ఉంటుంది.

మీరు కట్టవలసిన అడ్వాన్సు పన్నును, సర్చార్జిని సరిగ్గా లెక్కకట్టి, త్వరలోనే చెల్లించి, ఆఖరి నిమిషం రద్దీ నుంచి తప్పించుకోండి.

ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్
డైరెక్టరేట్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్
(ఆర్. ఎస్. పి. అండ్ పి. ఆర్.)
మయూర్ భవన్, న్యూఢిల్లీ.

davp 88/786

'ప్రేమ' కూపంలో లక్ష్మీసమాధి

మందమ్మరి, ఏప్రిల్ 29

వరకట్నపు పిశాచానికి అత్త, మామ, భర్తల మొదలు పెట్టారు. ఏమీ కట్నం తీసుకు పోరు భరించలేక కొందరు హత్య గానింప రాలేదని లక్ష్మిని అత్త, నదినలు వేధించడం, బడుతూ వుంటే కొందరు ఆత్మహత్యలకు కొట్టడం రాములులో ఏదో ఒకటి చెప్పి గురవుతున్న 'అన్న'పిలవలో మరో యువతి ఆ రక్కసికి బలి అయ్యింది. అత్త, నదిన, భర్తలచే క్రూరంగా హింసించబడి బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది.

వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న లక్ష్మి

అది హత్యే, ఆత్మహత్యే అని వరికీ లిస్తున్నామని పోలీసులంటుండగా, అది నుమ్మాటికీ హత్యేనని ఆ యువతి తల్లి, తండ్రి, ఇతర కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మూకుమ్మడిగా గొంతెత్తి అరుస్తున్న విషాద సంఘటన ఇక్కడ బుధవారం రోజు జరిగింది.

అదిలాబాద్ జిల్లా మందమ్మరి మండలంలోని శంకర్‌పల్లి గ్రామానికి చెందిన శ్రీ పెందెం రాములు, లక్ష్మి ప్రేమించుకోగా, రాములు తల్లి, ఇతర కుటుంబ సభ్యులు పెళ్లిని అంగీకరించకపోగా, ఆటంకంగా తయారయ్యారు. కాగా, మందమ్మరి పట్టణానికి చెందిన యువకుడు సెహిరా సమాజ్యా కార్యకర్తలు, నాయకులు కల్పించుకొని ఆయా దేవుళ్ళ తీర్థ రాములు, లక్ష్మీలకు వివాహం జరిపారు. తల్లి, నదినకు ఇష్టంలేని పెండ్లి చేసుకున్న దృష్ట్యారాములు తన కుటుంబ సభ్యులకు దూరంగా మందమ్మరి పట్టణంలోని అంగడిబజార్ ప్రాంతంలో వుంటూ కూలీ పనులు చేసుకొని జీవిస్తున్నారు.

మూడేళ్లు అన్యోన్యంగా వీరి కాపురం సాగింది. కొంతకాలం తర్వాత ఏంగరేణిలో పనిచేయడం ద్వారా రాములు ఉద్యోగం సాధించగానే తల్లి ధర్మక్క, నదిన వెంకటమ్మ రంగంలోకి దిగి విషం రగిల్చారు. దీంతో విడిగి రాములు, లక్ష్మిలో కలిసి శంకర్ భరించలేక బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నవేమోనని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

కాగా, లక్ష్మి భర్తరాములు, అత్తధర్మక్క, నదిన వెంకటమ్మలతోపాటు కుటుంబ సభ్యుల్లో ఏ ఒక్కరూ కూడా కంటతడి పెట్టకపోవడం కూడా చూస్తే వారే లక్ష్మిని హత్యచేశారని అర్థమవుతోందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.

సంఘటన అనంతరం గ్రామస్తులు ధర్మక్క, వెంకటమ్మ, రాములను వారి అరెస్టు చేయాలని పోలీసులను కోరారు.

కాగా, అనుమానాస్పదంగా బుధవారం రోజు శంకర్‌పల్లి గ్రామంలో లభించిన శ్రీమతి లక్ష్మి శవాన్ని పోస్టుమార్టంకు పంపి వివారణ జరుపుతున్నట్లు, హత్యే, ఆత్మహత్యే ఇంకా తేల్చలేదని సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్.సత్యనారాయణ రావు చెప్పారు. కాగా విషయం వ్రస్తావిస్తూ శంకర్ తమకు గాయాలు కనిపించాయని, చెంపపై, మెడదగ్గర కొట్టిన దెబ్బల మాదిరి కన్పించిందని యం.ఆర్.ఓ. శ్రీ యం.డి.పరీదుద్దీన్ తెలిపారు.

ఇది ఇలావుండగా శ్రీమతి లక్ష్మి అంటే మొదటినుంచీ గిట్టని ఆమె భర్త తల్లి, నదినలు కలిసి లక్ష్మిని హత్యచేసి వుంటారని, లక్ష్మి రావు విషయంలో సమగ్రమైన దర్యాప్తు జరపాలని లక్ష్మి, రాముల ప్రేమ వివాహాన్ని గతంలో జరిపించిన కొందరు సహితులు, యువకులు పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు. లక్ష్మిది ఒకవేళ హత్యకాకుండే, ఆమె ఆత్మహత్య చేసుకోడానికి పరిస్థితులు వృష్టించి వుంటారని వారు పేర్కొనడం అన్నారు. సి.ఐ. శ్రీ రామస్వామి లో అన్నారు. ఎస్.ఐ. శ్రీ నత్యనారాయణ వర్యవేక్షణలో ఎస్.ఐ. శ్రీ సత్యనారాయణ రావు దర్యాప్తుచేస్తున్నారు.

లాయర్ అగ్నిహోత్రి తన ఆఫీసు గదిలో కూర్చుని వుంది. ఆమె వయసుసుమారు ముప్పై రెండు సంవత్సరాలుంటుంది.

విశాలమైన నుదురు, సన్నగా కొనదేలిన ముక్కు, తెల్లటి శరీర ఛాయ ఆకర్షణీయంగా వుంటుంది అగ్నిహోత్రి. నిరవధికంగా న్యాయశాస్త్ర గ్రంథాలను మథించటంవల్లనేమో ఆమె ముఖంలో ఏదో ఒక విధమైన అలసట కనిపిస్తుంటుంది. కానీ మబ్బు చాటున మధ్యాహ్న సూర్యబింబంలా ఆమె నయనాలు మాత్రం ఎప్పుడూ దేదీప్యమానంగా ప్రకాశిస్తుంటాయి.

ఆ ప్రకాశంలో ఎల్లప్పుడూ ఒకే ఒక్క విషయం స్పష్టంగా కనిపిస్తుంటుంది. అది అన్వేషణ. ఆమె క్షణం క్షణం దేనికోసమో అన్వేషిస్తూనే వుంటాయి.

హైదరాబాదు నగరంలో న్యాయవాద వృత్తిలో ఆమెకు పెద్ద పేరు వుంది. ముఖ్యంగా స్త్రీలకు జరిగే అత్యాచారాల కేసుల్లో ఆమె అనన్యసామాన్యమైన ప్రతిభను కనబర్చి విజయం సాధిస్తుంది. దానికి కారణం ఆమె ఒక చైతన్యవంతురాలైన స్త్రీ కావటమే అనుకుంటారు అందరు. స్త్రీలకు జరిగే అన్యాయాల కేసులుతన దగ్గరకొచ్చినప్పుడు ఆమె డబ్బు ప్రస్తావన కూడా లేకుండా రాత్రింబవళ్ళు దానికి అంకితమై పరిశోధిస్తుంది. ముఖ్యంగా వరకట్నాల కోసం జరిగే హత్యల విషయంలో అగ్నిహోత్రి పేరుకు తగినట్టు అగ్నిగోళంలా మండుతూ ఆయా కేసులను ఓకప్ చేస్తుంది.

అగ్నిహోత్రి భర్త దినకర్ ప్రసాద్ యూనివర్శిటీ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. వాళ్ళకు ఇద్దరు ఆడపిల్లలు. అన్యోన్యమైన దాంపత్యం వాళ్ళది. అగ్నిహోత్రి న్యాయ వాద వృత్తిలో రాత్రింబవళ్ళు తిరుగుతున్నా దినకర్ ప్రసాద్ ఆమెను పల్లెత్తు మాట అనరు. ఇద్దరికీ ఆడపిల్లలంటే చాలా ఇష్టం. అందుకే అగ్నిహోత్రి ఇంట్లోవున్నా లేకపోయినా ఇద్దరు కుమార్తెలను ప్రాణంతో సమానంగా చూసుకుంటాడు దినకర్ ప్రసాద్. ఈ సమాజంలో అలాంటి భర్త దొరికినందుకు పరమానందభరితురాలవుతుంది అగ్నిహోత్రి.

మంచి భర్త దొరికితే స్త్రీ ఎంతయినా సాధిస్తుందనటానికి మంచి ఉదాహరణ అగ్నిహోత్రి.

ఆరోజు ఉదయం నుంచీ అగ్నిహోత్రి నిరవధికంగా న్యాయశాస్త్ర గ్రంథాలు తిరగవేస్తుంది.

అయితే ఆమె కళ్ళు అక్షరాల వెంట పరుగులు తీస్తున్నా ఆమె మనసు ఎక్కడెక్కడో అశాంతిగా తిరుగుతోంది.

అందుకు కారణం ఆ సమయంలో ఆమెకు ఎదురుగా కూర్చొని ఉన్న దంపతులు. అతడి పేరు ఆనందరావు, ఆమె పేరు సరోజిని. ఇద్దరిదీ నడి వయసే. వాళ్ళిద్దరూ దాదాపు రెండు గంటల నుంచి నిరవధికంగానే రోదిస్తూనే వున్నారు. మరికాసేపు వాళ్లు అలాగే రోదిస్తే ఆ గది వాళ్ళ కన్నీటి ప్రవాహంలో కొట్టుకుపోతుందేమోననిపించసాగింది అగ్నిహోత్రికి. అప్పటికే ఆమె వాళ్ళను చాలాసార్లు ఓదార్చింది. కానీ ఏ ఓదార్పుకూ వాళ్ళ కన్నీటిని ఆపేశక్తి లేకుండాపోయింది.

అగ్నిహోత్రి ఆలోచనలు అగ్నిగుండంలా కణకణ మండుతున్నాయి. క్షణక్షణానికి ఆమెలో అశాంతి అధికమవుతోంది. ఆ ఇద్దరు దంపతుల కారణంగా ఆమె ఆరోజు కోర్టుకు కూడా వెళ్ళలేదు. వాళ్ళకు సంబంధించిన కేసుకు పరిష్కారం ఆ మరునాడే. అయితే అంతవరకు కేసు గెలవటానికి ఏ విధమైన ఆధారమూ దొరకలేదు.

ఆనందరావు, సరోజిని ఇద్దరూ స్కూల్ టీచర్స్‌గా పని చేస్తున్నారు. వాళ్ళిద్దరికీ ఒకే ఒక కుమార్తె వుండేది. ఆమె పేరు సౌజన్య. తమ ఒక్కగానొక్క కుమార్తె కోసం వాళ్ళిద్దరూ

అప్పటివరకు తమ సంపాదన అంతా దాచిపెట్టి, దానికితోడుగా మరికొంత అప్పుచేసి లక్షా పాతిక వేలు కట్నం ఇచ్చి ఘనంగా పెళ్ళి చేశారు.

పెళ్ళి జరిగి ఒక ఏడాది అయింది.

పెళ్ళికొడుకు పేరు రామనాథం. అతడు ఇంజనీరుగా పని చేస్తున్నాడు. అతని తల్లి దండ్రులకు అతనూ ఒక్కగానొక్క కొడుకే. అందుకే తమ కూతురు జీవితాంతం సుఖంగా ఆనందంగా వుంటుందని ఎన్నెన్నో ఆశలతో కూతురి పెళ్ళి చేశారు ఆనందరావు, సరోజిని.

లక్షా పాతిక వేలతో కట్నంతో ఎన్నెన్నో కానుకలు కూడా ఇచ్చుకున్నారు.బంగారు ఆభరణాలు తమ శక్తికి మించినవి కూడా ఎలాగో చేయించిపెట్టారు.

అయినా రామనాథం ఆశకు అంతులేకుండా పోయింది. నాలుగు నెలల క్రితం ఒక కారు కొనిపెడితే తప్ప కుదరదని అతడు పేచీ పెట్టాడు. అలా అని తల్లిదండ్రులకు ఉత్తరం రాసేవరకు సౌజన్యను చావచితక బాదాడు. అప్పటికే ఆమె ఏడు నెలల గర్భిణి.

భర్త పట్టే యాతనలు తట్టుకోలేక తల్లిదండ్రులకు ఉత్తర్వు వ్రాసింది.అయితే ఆ ఉత్తరంలో ఆమె కారు గురించే రాసిందేతప్ప అక్కడ తను అనుభవిస్తున్న కష్టాలు రాయలేదు.

ఆనందరావుకు ఎందుకో అనుమానం వచ్చి సంజీవరెడ్డినగర్‌లో వున్న కుమార్తె ఇంటికి చేరుకున్నాడు. ఆనందరావు, సరోజినిఉద్యోగాలు విజయవాడలో. కూతురు హైదరాబాద్‌లో. అయితే మరింత సుఖపడుతుందని అతడు హైదరాబాద్ ఇంజనీరుకు ఇచ్చి చేశారు.

ఈ సీరియల్ సమర్పిస్తున్నవారు

త్రివేణి నట్‌పౌడర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
మచిలీపట్నం.

ఆనందరావు ఆ ఇంట్లో అడుగు పెట్టే సమయానికి రామనాథం, సౌజన్యను బెల్టుతో గొడ్డును బాదినట్టు బాదుతున్నారు.

ఎన్నెన్నో కలలతో, ఎన్నెన్నో కానుకలతో అత్తవారింట అడుగుపెట్టిన తనకూతురికి పట్టిన దుస్థితి చూసి భోరున విలపించాడు ఆనందరావు.

తనకు చెప్పకుండా తండ్రిని పిలిపించిందని ఆనందరావు ముందే మళ్ళీ సౌజన్యనుచితక బాది ఆఫీసుకు వెళ్ళిపోతూ సౌజన్యను తక్షణమే పుట్టింటికి తీసుకెళ్ళి కారుతోసహా కాపురానికి పంపమని ఆజ్ఞాపించాడురామనాథం.

ఏం చేయాలో పాలుపోలేదు ఆనందరావుకు. ఆరోజు సాయంత్రం వరకు అక్కడే వుండి కూతురును వెంటపెట్టుకుని విజయవాడ వెళ్ళిపోయాడు.

(ఇంకా వుంది)

కట్నాలకు గుడ్‌బై కొట్టండి !

డబ్బే మనుషులను శాసిస్తున్న పాపిష్టి రోజులివి. ఆత్మీయత, అనురాగం ప్రధానంగా ఉండాల్సిన వివాహబంధంలో కూడా కట్నకానుకలు, లాంచనాలు పేరిట ఈ ధనం చాలా దుష్టపాత్ర నిర్వహిస్తుందనటానికి ఎందరో అభాగినుల ఆత్మహత్యలే ఉదాహరణలు. అమాయకులైన ఆడపిల్లలు, వాళ్ళను కన్నపాపానికి తల్లితండ్రులు ఎంతగానో కృంగిపోతున్నారు.

చదువుకుని భర్తతో సమానంగా ఉద్యోగం చేస్తూ కూడా కట్నకానుకలు సరిపడా తేలేదన్న నెపంతో అత్తవారిళ్ళలో చిత్రహింసల పాలవుతున్నారెందరో అబలలు!

చదువు ఉండీ, అందముండీ తగిన అర్హతలన్నీ ఉండీ కూడా కట్నకానుకలు తగినంత ఇచ్చుకోలేని కారణంగా ఎంతమంది కన్యలో ముదిరిపోయి కన్నతల్లితండ్రులకు గుండెలమీద కుంపట్లు తయారయ్యారు. ఆత్మహత్యలకు, హత్యలకు బలైపోతున్న సోదరీమణుల దుఃఖాంత జీవనాటకాలని పరిశీలిస్తే విలన్ పాత్రలు స్త్రీకి స్త్రీయే శత్రువుగా తయారైంది నేడు. తరువాత భర్తలు, మామ, మరుదులు.

ఏ రూపంలోనైనాసరే కట్నాలు తీసుకోవటందుకు సిగ్గుపడే స్థాయికి నాగరికులైన మనుషులు ఎదగాలి.

కట్నంమాట ఎత్తే తల్లితండ్రులకు ధైర్యంతో ఆదర్శవంతమైన వివాహాలు చేయడానికి యువత యువకులంతా ముందుకు రావాలి !

- న్యాయపతి రమేష్‌బాబు, హైదరాబాదు

విశ్వదర్శనం

అమెరికాలో రాజకీయ ఖైదీలు

అమెరికాలో ఇప్పుడు దాదాపు 150 మందికి పైగా రాజకీయ ఖైదీలున్నారు అని 'న్యూయార్క్ సెంటర్ ఫర్ కాన్‌స్టిట్యూషనల్ రైట్స్', 'ఫ్రీడమ్‌నా' అనే సంస్థలు సంయుక్తంగా ప్రకటించాయి. బందీలకు రాజకీయ ఖైదీ స్థాయి కల్పించడం కోసం, వాళ్లని త్వరగా విడుదల చేయడం కోసం ఈ సంస్థలు పోరాడుతున్నాయి.

నిర్బంధంలో వున్నవారిని చాలా నీచంగా, దారుణంగా చూస్తున్నారని, వాళ్ల వాళ్ల మత సంబంధ కర్మకాండల్ని చేసుకునే స్వేచ్ఛ కూడా లేకుండా చేశారని, బందీల బంధువులను కూడా వేధిస్తున్నారని 'ఫ్రీడమ్‌నా' సంస్థ ఆరోపించింది.

బయట ప్రపంచంతో వుండే సంబంధాల్ని పూర్తిగా తగ్గించి, గట్టి పకడ్బందీ ఏర్పాట్లున్న బ్లాకుల్లో ఖైదీలను ఉంచుతున్నారు. దాదాపు రోజుకి ఇరవై రెండున్నర గంటలు లాకప్‌లోనే ఉంచుతున్నారు. బయటకు తీసినప్పుడల్లా బేడీలు వేస్తున్నారు అని 'ఫ్రీడమ్‌నా'ప్రకటించింది.

శ్వేతజాతీయేతరులే ఖైదీలలో ఎక్కువ మంది ఉన్నారు. ఖైదీలలో ముగ్గురు భారతీయులు కూడా వున్నారు. 'మానవత పట్ల అపచారం' అనే పదానికి తాను ఇచ్చిన నిర్వచనానికి సరిగ్గా సరిపోయేటట్లు అమెరికా ప్రభుత్వం ఈ ఖైదీలను చూస్తుంది.

'పోర్టోరికో'లో స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నవారి పేర్లు చెప్పటానికి నిరాకరించినందుకు 'నెల్సన్ రామిరెజ్' అనే వ్యక్తికి 15 నెలలు జైలు శిక్ష విధించారు. ఇటువంటిఆరోపణలతోనే దాదాపు ఒక డజను మంది జైలు జీవితం గడుపుతున్నారు.

నల్లజాతి ఉద్యమ కార్యకర్తలు 50 మంది నిర్బంధంలో వున్నారు. వీళ్లపై లేనిపోని నేరారోపణలు చేయడంవల్ల చట్ట విరుద్ధంగా జైళ్ళలో మగ్గిపోతున్నారు. వీళ్లలో 5 గురిని సమాచారం రాబట్టడం కోసం, నేరాన్ని ఒప్పించడం కోసం నానా చిత్రవధలు పెడుతున్నారు.

పాలస్తీనా, ఇండియా, లెబనాన్, జపాన్‌లకు చెందిన ఐదుగురిని వాళ్లు చేసే రాజకీయ కార్యకలాపాల గురించి నిర్బంధించారు. యుద్ధ వ్యతిరేక, జాతి దురహంకార వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నందుకు గాను మరో 20 మందికి దీర్ఘకాల జైలుశిక్ష విధించారు.

ఫలించని సెక్స్ విద్య

సెక్స్ ఎడ్యుకేషన్ ఇప్పుడు బాగా వ్యాప్తిలోనే వుంది. లైంగిక సమస్యలు తెలియనివారు వయసు పరిపక్వం కాకముందే సెక్స్ కార్యకలాపాలు సాగిస్తే ఆరోగ్యానికి పోని కలుగుతుంది. ఈ కారణంగా జాతి నిర్వీర్యమయ్యే ప్రమాదం వుంది. అందువల్ల సమాజం పెడమార్గం పట్టకుండా వుండేందుకు సెక్స్ విద్యా బోధన ప్రవేశపెట్టారు.

అమెరికాలో చాలా కాలంనుంచి సెక్స్ విద్యా బోధన స్కూళ్లలో కొనసాగుతోంది.

అయితేనేమి ఫలితం మాత్రం నిండు సున్నా. స్కూళ్లలోని బాలబాలికలు సెక్స్ కార్య కలాపాలు యథేచ్ఛగా సాగిస్తున్నారు. పదిహేనేళ్ల ప్రాయంగల టీనేజర్ బాలికలలో ఎక్కువ మంది గర్భవతులున్నారు. ఒక మెడికల్ జర్నల్ ఈ విషయాలు వెల్లడించింది. టీనేజ్ బాలికలు గర్భవతులు కావడంలో అమెరికా అగ్రస్థానంలో వుందట. ప్రతి ఏటా పది లక్షలకుమించి ఇలా టీనేజర్లు గర్భవతులవుతున్నారట. ఇతర సంపన్న దేశాలలో కూడా ఈ పరిస్థితి వుంది. కాని అమెరికాలో మరీ పెచ్చరిల్లిపోయింది.సెక్స్ విద్యా బోధనవల్ల ఎలాంటి ఫలితాలు కనిపించడం లేదు.

పిల్లల సెక్స్ కార్యకలాపాలను అరికట్టలేకపోవడంలో తల్లిదండ్రుల లోపం కూడా వుందని ఈ పత్రిక వ్రాసింది. కుటుంబ వ్యవస్థ అస్తవ్యస్తంగా వుంటే పిల్లలపై అదుపు వుండదని, ఈ పరిస్థితి తొలగిపోవాలని ఆ పత్రిక కోరింది.

టిబెట్ అశాంతి

చైనా ఆధీనంలోని టిబెట్‌లో జన చైతన్య జ్వాలలు రగులుతున్నాయి. బౌద్ధ భిక్షువుల నాయకత్వంలో స్వాతంత్ర్య పిపాసులైన ప్రజలు పోలీసుల తుపాకులకు గుండె లెదురొడ్డి, ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. టిబెట్ రాజధాని లాసాలో గత మూడు నాలుగు రోజులుగా చెలరేగుతున్న అశాంతికి 12 మంది ఆహుతి అయారని అధికారికమైన వర్తమానం తెలుపుతున్నది. మృతుల సంఖ్య ఇంతకంటే ఎక్కువే ఉంటుందని అనధికారవర్గాల భోగట్టా. పోలీసులు, భద్రతా దళాలు పౌరులను ఇండ్లలో నుంచి బయటకు లాగి హింసిస్తున్నారని మూకలపై నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరుపుతున్నారనివార్తలు అందుతున్నాయి.

విప్లవ భారతం

ఎంత కరెంటు వృధా?!

ఒకే రకం విలువగలిగిన వస్తువులను ఉత్పత్తి చేసే సందర్భంలో జపాన్ వినియోగించే విద్యుచ్ఛక్తికన్నా రెట్టింపు భారతదేశం వినియోగిస్తుందని మహారాష్ట్ర విద్యుత్ బోర్డు చైర్మన్ శ్రీ పి. అబ్రహాం అన్నారు.

ఒక్క పారిశ్రామిక రంగంలోనే మనదేశంలో 2000 కోట్ల రూపాయల విలువ చేసే విద్యుచ్ఛక్తి వినియోగమౌతుంది. సరఫరా, పంపకం రంగాల్లో జపాన్‌లో దాదాపు 5 శాతం పైగా విద్యుచ్ఛక్తి వృధా అవుతుంటే మనదేశంలో 21 శాతం వరకు వృధా అవుతుంది. మహారాష్ట్రకి ఇంకా 500 మెగావాట్ల విద్యుచ్ఛక్తి కావల్సి ఉంది, దానికి గాను దాదాపు 1000 కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. అని శ్రీ అబ్రహాం వివరించారు.

భారతదేశంలో ఇంధన పొదుపుకు ప్రాధాన్యత ఇవ్వాలి. కాని అందుకు తగినంతగా పొదుపు సాధనాలు లేవు. ఇంధన పొదుపు రంగంలో చేయవలసిన పరిశోధన సాధించవలసిన ప్రగతి ఎంతో ఉందని శ్రీ అబ్రహాం అభిప్రాయపడ్డారు.

ఒక ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పి విద్యుచ్ఛక్తి వినియోగంపై ఆడిట్ ఉంచడం ద్వారా అమితంగా విద్యుచ్ఛక్తిని వినియోగించడాన్ని అరికట్టవచ్చు. విద్యుచ్ఛక్తి పంపిణీని సమర్థవంతంగా నిర్వహించే పద్ధతిని విధిగా అమలు పరచినట్లయితే దాదాపు 300 మిలియన్ కిలో వాట్ల శక్తిని ఒక్క వ్యవసాయం రంగంలోనే పొదుపు చేయొచ్చు. అని శ్రీ పి. అబ్రహాం నొక్కి చెప్పారు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ సంస్థ సమర్థవంతమైన విద్యుచ్ఛక్తి వినియోగం అనే అంశంపై రెండు రోజుల అఖిల భారత సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి భారత దేశంలో అన్ని ప్రాంతాలనుండి ఇంజినీర్లు, టెక్నికల్ మేనేజర్లు హాజరయ్యారు.

ఈ సభను ప్రారంభిస్తూ పొదుపు చేసే ఆశయంతో ప్రతి ఒక్కరు పని చేస్తే దాదాపు 15 శాతం విద్యుచ్ఛక్తిని పొదుపు చేయొచ్చు అని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంటు సంస్థ అధ్యక్షుడు శ్రీ యస్. నారిసెట్టి అన్నారు.

కోటి ప్రాభవం !

'ఉత్తరప్రదేశ్, పోరు రాష్ట్రాలలో కోడళ్ళ పాచికలు బాగా పారతాయి' అంటున్నారు శ్రీమతి సందిని అజాద్. ఈమె ప్రఖ్యాత సంఘ సేవకుడు, ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ జయ అరుణాచలంకు ఏకైక పుత్రిక, బీహార్ ముఖ్యమంత్రి శ్రీ భాగవత్ ఝా అజాద్‌కు రెండో కోడలు. ఈమె భర్త ఐ. పి. యస్. అధికారి, ఢిల్లీలో మంత్రివర్గ సచివాలయంలో ఉద్యోగం చేస్తున్నారు. శ్రీమతి అజాద్ పైరాక్యూస్ విశ్వవిద్యాలయంనుండి పి. హెచ్. డి. తీసుకొన్నారు.

శ్రీమతి అజాద్‌కి రాజకీయాల్లో పైకొచ్చే లక్షణాలు చాలా ఉన్నాయి. విశ్రాంతురాలు, యువ్వనవతి, ప్రాభవంగల వాళ్ళతో సత్సంబంధాలుకు వున్నాయి. సరైన సమయంలో సరైన సమాధానమిచ్చి ఎదుటివారి ఆకట్టుకొనే లక్షణం ఉంది. సభాకర్షణ శక్తి విద్యార్థినిగా ఉన్నప్పుడే అలవరచుకొన్నారు.

ఈమె అభిప్రాయాల్లో శ్రీమతి షీలా దీక్షిత్‌తో పోల్చుకుంటారని సన్నిహిత వారు చెప్పుకుంటారు. శ్రీమతి అజాద్ ప్రస్తుతం స్త్రీ శిశు అభివృద్ధి శాఖకు, జాతీయ ప్రజా సహకార, శిశు అభివృద్ధి సంస్థకు సలహాదారు పనిచేస్తున్నారు. ఈ పదవిలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే భారత స్త్రీలకోసం అభివృద్ధి ప్రణాళికను తయారుచేసే బృందానికి సభ్యురాలి పదవి చేపట్టారు.

వాస్తవానికి సత్య కార్యదర్శి పదవి స్త్రీ సంక్షేమశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి సుజీయాకు రావలసింది. కానీ రాలేదు. చివరికి శ్రీమతి సుజీయా తన పదవికి రాజీనామా చేసి షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల ట్రిబ్యునల్‌కు బదలీ చేయించుకున్నారు.

గత రెండు సంవత్సరాలనుండి ఈ పదవిలో కొనసాగుతున్న శ్రీమతి అజాద్ చాలా కీలకం సంపాదించుకొన్నారు. శ్రీమతి మార్గరెట్ ఆల్వాతో స్నేహం పెంచుకొన్నారు. నేరుగా వెళ్ళి మంత్రితో చర్చించే చనువుపొందించారు.

నగరంలోనూ ఇలా పదవుల్లో కొనసాగాలని తనకు లేదని స్త్రీ జనాభివృద్ధికి పాటుపడాలని ఉందని శ్రీమతి అజాద్ ఈమధ్య అంటున్నట్లు సన్నిహిత వర్గాలు చెపుతున్నాయి.

దినఫలం

గంటల పంచాంగం

శ్రీ విభవ నామ సం. ఫాల్గున మాసం సోమవారం శు. అష్టమి.

1989వ సం. మార్చి 13, సోమవారం శు. సప్తమి: తె. 4-2, రోహిణి రా. 3-32, వర్జ్యం సా. 7-44 మొ. 9-18 వరకు.

1989వ సం. మార్చి 14, మంగళవారం శు. అష్టమి: రా. 3-31, మృగశిర రా. 3-39, వర్జ్యం: వ. 9-09, మొదలు 10-45 వరకు.

మేషం : ప్రయాణం ఉంటుంది. ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మంచిది. రాజకీయాలు మీకు ఏ విధంగా అనుకూలించవని గ్రహించాలి.

వృషభం : దూరప్రాంతాలకు, బహుశా వ్యాపార నిమిత్తం ప్రయాణించ వలసి వస్తుంది. ప్రయాణాలలో కార్యభారతలో జాగ్రత్తగా సంచరించాలి.

మిథునం : శుభ సమయం, అటపాటలలో ప్రవీణ్యమున్న వారికి అనుకూలం. రాజకీయ వాదులకు అనుకూలం. సభారంగాన ప్రసిద్ధి యున్నది గమనించాలి.

కర్కాటకం : నూతన మిత్రులు చేరుతారు. అనుకూలించే, లాభించే వ్యవహారాలు ఉంటాయి. దూరప్రాంతాలనున్న మీ బంధువులు హటాత్తుగా ఇల్లు చేరుతారు.

సింహం : రాజకీయంగా అనుకూలం గాదు. వ్యాపార సంబంధంగా కూడా అనుకూలించదు. వృధాశ్రమ. స్త్రీ మూలకంగా తగాదా రావచ్చు.

కన్య : ఇరుగు పొరుగు తగాదాలు నెత్తికి ఎక్కించుకోకండి. వృత్తియందు జాగ్రత్త చూపవలే. ప్రయాణం చేయవలసి ఉన్నా ప్రస్తుతం మానండి.

తుల : బహు శుభసమయం. రాజకీయపు పెత్తులు సాగిరాగలవు. ఆదాయం ఉన్నది. విద్యావంతుల సహాయమున్నది.

వృశ్చికం : రాజకీయ రంగాన మీకు అనుకూలత లేదు. పడ్డశ్రమ చాలును అని అనిపిస్తుంది. సుఖశాంతులకు లోపం రాదు. సభాగౌరవమున్నది. ప్రయాణం సాగించవలసి రావచ్చు.

ధనుస్సు : శుభసమయం. ఎలాంటి ప్రయాత్నమయినా సాగిరానున్నది. ధనవనతికి లోటులేదు. ఒకానొక వ్యవహారం సులభంగా ముగియగలదు.

మకరం : నూతన మిత్రులు చేరుతారు. ఆదాయం గల సమయం. దాయాదులతో, సహ భాగస్థులతో తగాదాలు రాకుండా చూచుకోండి.

కుంభం : ఆస్తి వ్యవహారపు చిక్కులు అనుకూలదాయకాలు. ఎంతో కాలపు వేదన నుండి విముక్తులవుతారు. రాజకీయంగా అనుకూలమున్నది.

మీనం : దూరాభారాల నుండి బంధు మిత్రులు రానున్నారు. సాధుసజ్జన సాంగత్యమున్నది. 'గురుడు' క్రమంగా అనుకూలించనున్నాడు. సభాగౌరవమున్నది. గ్రహించండి.

విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

మాజీల చాతుర్యం!

తెలుగుదేశం పార్టీలో రోజు రోజుకు ముమ్మరమవుతున్న అసమ్మతి కార్యకలాపాలు పార్టీని సంక్షోభం దిశగా నడిపిస్తున్నాయి. ప్రత్యర్థుల ఎత్తులను, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ వ్యూహాన్ని ఎప్పటి కప్పుడు తెలుసుకొని, చిత్తు చేయగల సామర్థ్యాన్ని సంతరించుకొన్న తెలుగుదేశంపార్టీ తన సొంత పార్టీలోని అసమ్మతిని అంచనా వేయలేకపోతున్నది. ఏమి జరుగుతున్నదో, అసమ్మతి లోతు పాతులేంతో తెలుసుకోలేనిఅయోమయంలో పడిపోయింది. ఇంటలిజెన్స్ సిబ్బంది కళ్లు, పార్టీ వేగుల కళ్లనుగప్పి అసమ్మతివర్గం నాయకులు, వారి మద్దతు దారులు జయప్రదంగా ప్రతిరోజు శాసన సభ్యులతో సమావేశాలు జరుపుతున్నారు. వారిని ఆకట్టుకునేందుకు ప్రయత్ని స్తున్నారు.

లోగడ చర్చించుకున్నవిధంగా అసమ్మతివర్గంగా ఉంటున్న మాజీలు శ్రీ కె. జానారెడ్డి, శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి, శ్రీ వసంత నాగేశ్వరరావు అచి తూచి అడుగువేస్తున్నారు. తమ కార్యకలాపాల విషయంలో, ఎత్తుగడల విషయంలో తొందరపాటును ప్రదర్శించడంలేదు. తాము రెచ్చిపోకుండా, పార్టీ నాయకత్వాన్ని శాసన సభ్యులో అసమ్మతిని రెచ్చగొడుతున్న వారి వైఖరి, వారి నెట్లా అదుపులోకి తీసుకొనిరావాలని యోచిస్తున్న నాయకత్వానికి ఇబ్బందికరంగా పరిణమించింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యముండాలని కోరుతూ అసమ్మతిని ప్రోత్సహిస్తున్న మాజీలకు, స్పీకర్ శ్రీ జి. నారాయణరావు పెద్ద అండగా ఉండడంతో, పార్టీ నాయకులు మరీ ఇరకాటంలో పడ్డారు.

మాజీ మంత్రులతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దాలని ఢిల్లీనుంచి వచ్చిన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ ఉపేంద్ర ముఖ్యమంత్రితోనూ, ఆయన పెద్దల్లుడు డాక్టర్ వెంకటేశ్వరరావుతోనూ భంగపడి, మనస్తాపంతో తిరిగి ఢిల్లీకి వెళ్ళిపోయారు. మాజీ మంత్రులతో ఆయన శాసనసభ ఆవరణలోని సి.పి.ఎం. కార్యాలయంలో చర్చలు జరుపుతుండగా డాక్టర్ వెంకటేశ్వరరావువచ్చి ముఖ్యమంత్రి అనుమతి లేకుండా చర్చలెందుకు జరుపుతున్నారు అని ప్రశ్నించిన తీరు రాజకీయవర్గాలలో చర్చనీయాంశంగా మారింది.

అంతటితో ఆగకుండా మంత్రి పదవులు చేసిన ఆరేళ్ల తర్వాత ప్రజాస్వామ్యం గుర్తుకొచ్చిందా అని ఆయన మాజీమంత్రులను ప్రశ్నించారు. ఆగ్రహంపట్టలేని శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి "హాతుకె దట్ ఫెలో టూ అస్క్" (అతనెవడు అడగటానికి) అతనికేమి బాధ్యతవుంది అని తిరిగి ప్రశ్నించారు.

ఈ రభస కారణంగా అసమ్మతివర్గం మాజీ[illegible] చర్చలు జరపడం, డాక్టర్ వెంకటేశ్వర రావుకు ఏమాత్రం ఇష్టం లేదని ప్రతి ఒక్కరు అవగాహనకు వచ్చారు. ఈవిధంగా మాజీలను దారిలోకి తీసుకొనిరావడానికి శ్రీ ఉపేంద్ర చేసిన ప్రయత్నం విఫలమైంది. మరునాడు అగ్నికి ఆజ్యంపోసినట్లు డాక్టర్ వెంకటేశ్వరరావు వైఖరిని పరోక్షంగా బలపరుస్తూ ముఖ్యమంత్రి విలేఖరుల సమావేశంలో వ్యాఖ్యలు చేయడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఉపేంద్ర పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి, పొలిట్‌బ్యూరో సభ్యత్వానికి రాజీనామా చేశారు. అయితే పొలిట్‌బ్యూరో సమావేశంలో ముఖ్యమంత్రి వివరణ ఇచ్చి, రాజీకి నాందీగా ఆయన చేస్తున్న ప్రయత్నాలను హర్షించి, పూర్తిగా కాకపోయినా, కొంతవరకైనా ఉపశమింపజేసి రాజీనామాలను వాపసు తీసుకునేట్లు చేశారు.

శ్రీ ఉపేంద్రతో తనకెటువంటి విబేధాలు లేవని డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రకటిస్తూనే, ఆయనకంటే తాను ఆరునెలలు ముందుగా పార్టీలో చేరానని, పార్టీలో చేరాలని ఆయనకు తానే సలహా ఇచ్చానని, చెప్పడం గమనించదగింది. అందువల్ల

హుస్సేన్ సాగరతీరం

ఈ రాజీకథ అసలు కథ కాదని, అసలువిషయం వేరే ఉందని భావించడానికి అవకాశం కలిగింది.

మంత్రివర్గ పునర్ నిర్మాణానికి సంబంధించి, పార్టీకి వెన్నెముకగా పనిచేస్తున్న శ్రీ చంద్రబాబునాయుడు సలహాలను ముఖ్యమంత్రి తీసుకోలేదు. ఆమాటకొస్తే డాక్టర్ వెంకటేశ్వరరావు సలహానుకూడా ఆయన తీసుకోలేదుగాని అసమ్మతి ఉద్యమం ప్రారంభమైన తర్వాత శ్రీ చంద్రబాబును పక్కకుపెట్టి డాక్టర్ వెంకటేశ్వరరావు సలహాపైనే పూర్తిగా ముఖ్యమంత్రి ఆధారపడుతున్నారు. మాజీ మంత్రులలో పార్టీకి, ప్రభుత్వానికి పనికివచ్చే కొందరు సమర్థులను తిరిగి పదవులలో కొనసాగించాలని, శ్రీ చంద్రబాబు సూచించడం, అటువంటి వారితో శ్రీచంద్రబాబుకుగల సాన్నిహిత్యం కారణంగా ముఖ్యమంత్రి డాక్టర్ వెంకటేశ్వరరావు సలహాపైన నిర్లక్షయాలు తీసుకొంటున్నారు. అసమ్మతిని నడుపుతున్న మాజీలపట్ల శ్రీ చంద్రబాబు, శ్రీ ఉపేంద్ర సానుభూతితో ఉన్నారని అనుమానించడం కూడ మరొక కారణంగా భావిస్తున్నారు. అయితే పార్టీలోని పలువురు శాసన సభ్యులు శ్రేయోభిలాషులు మాత్రం శ్రీ చంద్రబాబు సలహాలను పాటించకపోవడంవల్ల ఇదంతా జరుగుతున్నదని అభిప్రాయపడుతున్నారు.

అందువల్లనే మాజీ మంత్రులు ప్రత్యేకించి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి, డాక్టర్ వెంకటేశ్వర రావుపై విరుచుకుని పడ్డారు. ముఖ్యమంత్రి పెద్దల్లుడి సలహాలను వింటున్నారనే అభిప్రాయాన్ని శాసన సభ్యులలో కల్పించడంలో ఆయన కొంతవరకైన సఫలీకృతమయ్యారని చెప్పుకోవచ్చు.

తెలుగుదేశంలో సంభవిస్తున్న పరిణామాలు జాతీయ ఫ్రంట్ నాయకులకు, రాష్ట్రంలోని మిత్రపక్షాలకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నవి. ముఖ్యమంత్రి 31 మంది మంత్రులను మూకుమ్మడిగా తొలగించి అసమ్మతి ఉద్యమాన్ని చేజేతులా కొనితెచ్చుకున్నారని శ్రీ వి. పి. సింగ్ భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. తెలుగుదేశం తెలుగుదేశం ప్రభుత్వాని కేమైనా జరిగితే అది జాతీయ ఫ్రంట్ భవిష్యత్తును దెబ్బతీస్తుందని భయపడి ఆయన శ్రీ ఉపేంద్రను మధ్యవర్తిత్వం కోసం పంపిస్తే అదికాస్త అబాసుపాలైంది. ఇప్పుడిక శ్రీ దేవీలాల్‌ను, శ్రీ రామకృష్ణ హెగ్డేను పంపవచ్చునని భావిస్తున్నారు. అయితే ఈ లోపునే శ్రీ రామారావును దేశవ్యాప్తంగా రచ్చకీడ్వడానికి అసమ్మతివాదులు ఢిల్లీవెళ్లి శ్రీ వి. పి. సింగ్‌ను కలిసే ప్రయత్నంలో ఉన్నారు.

ఇదిలా ఉండగా రాష్ట్రంలో తెలుగుదేశం-పార్టీకి గట్టి మిత్రపక్షంగా ఉంటున్న సి.పి.ఎం. పార్టీ నాయకులు అసమ్మతివర్గం ముఖ్యుడైన శ్రీ కె. జానారెడ్డితో జరిపిన రాజీ చర్చలుకూడ పూర్తిగా విఫలమయ్యాయి. పశ్చిమబెంగాల్‌లో తమ పార్టీ ప్రభుత్వ మనుగడకోసం, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపతనంకోసం తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగాలనే గుడ్డి నమ్మకంతో ఉన్న మార్క్సిస్టులు ఈ అసమ్మతి చెలరేగడంతో తీవ్ర నిస్పృహకు గురవుతున్నారు. అందుకోసం శ్రీ జానారెడ్డితో రెండు దఫాలు చర్చలు జరిపినా ఆయన వారికి మింగుడు పడకుండా అసమ్మతి జెండా చూపుతూనే ఉన్నారు. శ్రీ జానారెడ్డిని రాజీకి తెచ్చిన శ్రీ కృష్ణమూర్తితో వేరుచేయాలని, లేకపోతే ఆయన నల్గొండ జిల్లాలో సి. పి. ఐ.తో కలిస్తే తమ ఉనికికే ప్రమాదమని మార్క్సిస్టు నాయకులు అనుకుంటున్నారు. మొత్తంమీద మాజీలు అన్ని వ్యూహాలను విఫలంచేస్తూ తమ ఉద్యమాన్ని నెమ్మదిగా చాతుర్యంతో నడుపుతున్నారు. ఇదే సంగతి ప్రస్తావిస్తే ఎన్. టి. ఆర్.ని ఎదిరించి శ్రీ నాదెండ్ల భాస్కరావు, శ్రీ ఎన్. శ్రీనివాసుల రెడ్డి, శ్రీ ముద్రగడ పద్మనాభం ఏమయ్యారో మా కళ్లముందు ఉంది అలా కాకుండా జాగ్రత్త పడుతున్నాం అని ఒక అసమ్మతి ప్రముఖుడు అన్నారు.

అసమ్మతి ఉద్యమం కారణంగా శాసన సభ సమావేశాలు ముగిసే మార్చి 31వ తేదికి వరకు శ్రీ రామారావు గడ్డురోజులనే ఎదుర్కొనవలసి రావచ్చు. అయితే ప్రత్యర్థులను చిత్తుచేయడంలో ఆయన శక్తిని తక్కువ అంచనా వేయడానికి వీలులేదు. ఏదో ఒక ఆలోచనను, సన్నివేశాన్ని సృష్టించి అధిగమించవచ్చు. రాజకీయ పరిజ్ఞానంతో రాటుదేలిన శ్రీ చంద్రబాబునాయుడు కూడా అసమ్మతిని రూపుమాపడానికి ఏదో ఒక పథకం రూపొందించడం తథ్యం.

- కె. వేణుగోపాల్

రచనే రాజద్రోహమైన చోట....

రచయితలు కుట్రదారులని అనడానికి ఆధారాలు లేవని సికిందరాబాదు కుట్రకేసు తీర్పులో న్యాయమూర్తి స్పష్టం చేశారు. రచనను, ఉపన్యాసాన్ని రాజద్రోహంగా పరిగణించడానికి వీలులేదని ఆయన అన్నారు. ఐనాతెలుగు సాహితీసీమలో రచననే రాజద్రోహంగా పరిగణించేధోరణి సాగుతున్నదంటున్నారు. వి. కడలి.

"కవిరాజు కంఠంబు కౌగిలించెను గదా
పురవీధి నెదురెండ బొగడదండ
సార్వభౌముని భుజస్తంభమెక్కెనుగదా
నగరి వాకిట నుండు నల్లగుండు
ఆంధ్ర నైషధకర్త యంఘ్రి యుగ్మంబున
దగిలి యుండెను గదా నిగళ యుగము
వీరభద్రారెడ్డి విద్యాంసు ముంజేత
వియ్యమందెనుగదా వెదురుగొడియ" అని

చదివి శ్రీనాథుడితోపాటు మనమూ దుఃఖభారంతో విచారంలో మునిగిపోతాం. పిరదౌసిని కష్టాల పాలుజేసిన ఘజ్నీమహ్మదు దౌర్జన్యాన్ని ఖండించడానికి మనమూ గొంతు విప్పుతాం. కాని శ్రీనాథుడో, పిరదౌసియో తమ అభిప్రాయాలవల్ల, రచనలవల్ల ప్రభువుల పీడనకు గురికాలేదు. ఏడునూర్ల టంకాలు చెల్లించలేకపోయినందుకు శ్రీనాథుడు, అగ్గానంచేసిన వరపోలు విలదిసి అడిగినందుకు పిరదౌసి కష్టాలు పడ్డారు.

అవి మధ్యయుగాలు అని, మనం నాగరికులమని, వందలఏళ్లు గడిచివచ్చామని ఎన్ని మాటలు చెప్పుకున్నా ఇంకా రచయితల "యంఘ్రియుగ్మంబున" "నిగళయుగము" తగిలి ఉంటూనే ఉంది. "విద్యాంసుల ముంజేత" వెదురుగొడియ వియ్యమందుతూనే ఉంది. అప్పటికీ ఇప్పటికీ మనం సాధించిన మార్పల్లా ఒకటే. గతంలో సాహిత్యకారులు వ్యక్తిగత "నేరాలకు" శిక్షలు వేస్తే, ఇప్పుడు వాళ్ల రచనలనే, భావ ప్రకటననే "నేరంగా" భావిస్తున్నాం. శిక్షలు వేస్తున్నాం. ఏళ్లతరబడి నిర్బంధాలపాలు చేస్తున్నాం.

ఈ నేపథ్యంలో సికిందరాబాదు కుట్రకేసులో తీర్పుచెపుతూ రచన రాజద్రోహంకాదని, రచయితలను కుట్రదారులని అనడానికి వీలులేదని న్యాయమూర్తి ప్రకటించడం ఆనందదాయకం. న్యాయమూర్తి శ్రీ పి.వి. రామశర్మ కుట్రకేసును కొట్టివేస్తూ నిందితు లందరినీ నిర్దోషులుగా ప్రకటించారు. ప్రముఖ విప్లవ రచయితలు శ్రీయుతులు కె.వి. రమణారెడ్డి, పి. వరవరరావు, చెరబండరాజు, త్రిపురనేని మధుసూదనరావు, ఎం.టి. ఖాన్, రంగనాథంలతోపాటు మరి 40 మందిపైన ఈ కుట్రకేసు 1974లో నమోదయింది.15 సంవత్సరాలపాటు సాగినతర్వాత, 500 మంది సాక్షులను విచారించిన తర్వాత చిట్టచివరికి, కుట్రకేసులో పసలేదని న్యాయస్థానం తేల్చి చెప్పింది.

రాష్ట్రంలో రచయితలమీద నమోదయిన మొట్టమొదటి కుట్రకేసునూ ఈ కేసుకు చాల ప్రాముఖ్యం ఉంది. ఈ కేసు తీర్పులో న్యాయమూర్తి సాహిత్యప్రబోధాన్ని కుట్రగా పరిగణించడం గురించి కొన్ని వ్యాఖ్యలు చేశారు. "కేవలం రచనల ద్వారా, ఉపన్యాసాల ద్వారా ప్రజలను విప్లవంలో పాల్గొనమని కోరడమే దానికదిగా ఆ రచనలను, ఉపన్యాసాలను రాజద్రోహకరమైనవిగా మార్చదు." అని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

ప్రజాస్వామికంగా, చట్టబద్ధంగా పాలనసాగుతున్నదని చెప్పుకునేచోట, భావ ప్రకటనా స్వేచ్ఛకు రాజ్యాంగం హామీ ఇచ్చినచోట "రాజద్రోహకరమైన" అభిప్రాయాలనైనా సరే ప్రకటించుకోనివ్వడం సమంజసం కాదా? నిజంగా అటువంటి ప్రశ్నా సాంప్రదాయం, చర్చా సాంప్రదాయం కొనసాగినప్పుడే ప్రజాస్వామ్యం సవ్యంగా మనగలుగుతుందనే వాదనలో వాస్తవం లేదా? "నిరంతర జాగరూకతే ప్రజాస్వామ్యానికి మూల్యం" అనే మాటకు అర్థం అది కాదా?- మొదలయిన ప్రశ్నలన్నిటినీ ఈ తీర్పు పూర్వరంగంలో చర్చించవలసే ఉంది.

ఐతే అంతకన్న ముఖ్యంగా, తెలుగు సాహిత్యసీమలో గత రెండు మూడు దశాబ్దాలుగా "రాజద్రోహకర" రచనలుగా ముద్రపడి నిర్బంధాలను, నిషేధాలను అనుభవిస్తున్న సాహిత్యం గురించి తెలుసుకోవాలి. ఫిబ్రవరి 27న న్యాయమూర్తి ఇచ్చిన తీర్పు కేవలం ఆరుగురు రచయితలు నిర్దోషులని చెప్పడానికి మాత్రమే పరిమితం చేయగూడదు. గత ఇరవై సంవత్సరాలుగా కొందరు రచయితలమీద అమలవుతున్న "రాజద్రోహనీతి"ని ఈ తీర్పు వెలుగులో పరిశీలించవలసి ఉంది.

ఎప్పుడైనా రాజాశ్రయాన్ని, రాజభక్తిని ప్రబోధించిన సాహిత్యం ఉన్నప్పుడు, ప్రజల నాల్కలమీద నిలవదలచుకున్న సాహిత్యం, రాజధిక్కారాన్ని ప్రబోధించే సాహిత్యంకూడ ఉంటుంది. ప్రభువులకూ ప్రజలకూ మధ్య అంతరం పెరిగే రోజుల్లో ఈ రాజధిక్కార సాహిత్యం విస్తృతంగాకూడ వెలువడుతుంది. "ధిక్కారమున్-సైతునా..."అని అహంకరించే వాళ్లు ధిక్కారాన్నే ద్రోహంగా, కుట్రగా పరిగణిస్తారు. ప్రశ్ననే ప్రమాదసూచికగా భావిస్తారు. రాజభక్తి కానిదంతా రాజద్రోహమేనని, దేశద్రోహమేనని ప్రకటిస్తారు. ఇటువంటి స్థితిలో ప్రజలమీద ప్రేమ, ప్రజా సంక్షేమంకోసం తపన రాజధిక్కారంగా పరిణమించక తప్పదు. అప్పుడు ధిక్కారమే యుగ స్వభావమవుతుంది.

మన సాహిత్యంలోనూ, ఇతర భాషాసాహిత్యాలలోనూకూడా తమకోసం తాము రాజధిక్కారం చేసిన సాహిత్యకారులెందరో ఉన్నారు. వాళ్లను ఇవాళ ప్రపంచమంతా మహాకవులుగా, మహా రచయితలుగా కీర్తిస్తోంది.ఆ ప్రమాణాలనే అనుసరిస్తే ప్రజలకోసం రాజధిక్కారం ప్రబోధించిన సాహిత్యకారులు ఎంత గొరవాదరాలకు పాత్రులవుతారు!

బ్రిటిష్ పాలకులు ఉన్నవ లక్ష్మీనారాయ ణ 'మాలపల్లి' నవలను, విశ్వనాథ సత్య నారాయణ 'ఆంధ్ర పౌరుషం' కావ్యాన్ని, సుంకర, వాసిరెడ్డిల 'మాభూమి' నాటకాన్ని మరెన్నో ఇతర రచనలను నిషేధించారంటే అర్థం చేసుకోవచ్చు. నిజాం ప్రభువు దాశరథి 'అగ్నిధార'ను, సోమసుందర్ 'వజ్రాయుధం'ను నిషేధించాడంటే అర్థం చేసుకోవచ్చు. గాడిచర్ల హరి సర్వోత్తమరావు నుంచి వట్టికోట ఆళ్వారుస్వామి వరకు ఎందరో తెలుగు రచయితలు తమ భావాలవల్లనే జైళ్లపాలయ్యారంటే 'అది పరాయి పాలన' అని సరిపెట్టుకోవచ్చు.

కాని 1970 తర్వాత తెలుగు సాహిత్యంపైన, సాహిత్యకారులపైన "మన" ప్రభుత్వాలే నిర్బంధాల్ని, నిషేధాల్ని అమలుచేస్తున్నాయి. అటువంటి దజ్జకోర్టు ప్రయత్నాలలో సికిందరాబాదు కుట్రకేసు ఒకటి మాత్రమే.

1970 జులైలో వెలువడిన 'మార్క్' కవితా సంకలనం ప్రచురణకర్త శ్రీ కిషన్‌రావును అరెస్టుచేసి, రాజద్రోహనేరం ఆరోపించారు. 1970 అక్టోబర్‌లో వెలువడి, డిసెంబర్‌లో రెండో ముద్రణకూడ పొందిన 'రుంరుం' కవితా సంకలనాన్ని నిషేధించారు. 'రుంరుం' సంపాద కుడుగా శ్రీ కె. వి. రమణారెడ్డిపై సికింద్రాబాదు కుట్రకేసులో నేరారోపణ చేశారు. 1971లో విప్లవ కవులు శ్రీ చెరబండరాజు, జ్వాలాముఖి, నిఖిలేశ్వర్‌లను ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంకింద నిర్బంధించారు. ఈ నిర్బంధాన్ని కొట్టివేస్తూ అప్పటి న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి 'భావాలవల్ల ఎవరినీ బందించడానికి వీలులేదు.' అని తీర్పు చెప్పారు. అయినప్పటికీ సాహిత్యమీద, సాహిత్యకారులమీద నిర్బంధం తొలగిపోలేదు. 1972లో చిత్తూరు విప్లవ సాహితి ప్రచురించిన 'లే', 'విప్లవం వర్ధిల్లాలి' కవితా సంకలనాలను ప్రభుత్వం నిషేధించింది.'లే'నిషేధంపై సవాల్ చేయగా న్యాయస్థానం ఈ నిషేధాన్ని రద్దుచేసింది. 1972లోనే శ్రీ కొడవటిగంటి కుటుంబరావు సంపాదకత్వాన వెలువడిన 'ఇప్పుడు వీస్తున్న గాలి' కథా సంకలనాన్ని ప్రభుత్వం నిషేధించింది. ఈ నిషేధం విషయమై రాష్ట్ర శాసనసభలో సుదీర్ఘ చర్చకూడ జరిగింది. 1974లో అనంతపురం సాహితీమిత్రులు ప్రచురించిన 'రక్తగానం' కవితా సంకలనాన్ని, 'బందూక్' అనే పేరుపేరు రచనల సంకలనాన్నికూడ ప్రభుత్వం నిషేధించింది. అట్లాగే ఇదే సమయంలో ఆధునిక సాహిత్యవేదిక 'సృజన' మాసపత్రిక సంచికలను, రాజకీయ పక్ష పత్రికలు 'పిలుపు' 'విమోచన'ల సంచికలను ప్రభుత్వం నిషేధించింది. ఈ మధ్యలో 1973లో శ్రీ వరవరరావు, శ్రీ చెరబండరాజు, శ్రీ ఎం.టి.ఖాన్, శ్రీ రంగనాథంలను అంతరంగిక భద్రతా చట్టంకింద అరెస్టుచేసి, నెలన్నర తర్వాత న్యాయస్థానం కొట్టివేయడంతో విడుదల చేశారు. చివరికి 1974 మేలో సికిందరాబాదు కుట్రకేసు నమోదుచేసి దానిలో ఆరుగురు రచయితలపై నేరారోపణ చేశారు.

1974 మే 'సృజన' సంచికనుకూడ నిషేధించి సంపాదకురాలు శ్రీమతి హేమలతపై కేసు పెట్టారు. విచిత్రమైన విషయంఏమంటే, శ్రీ జార్జిఫెర్నాండెజ్ నాయకత్వాన నడిచిన రైల్వే సమ్మెను సమర్థించిందనే కారణంపై ఈ సంచికను నిషేధించారు. తర్వాతకాలంలో శ్రీ ఫెర్నాండెజ్ ప్రభుత్వంలో భాగస్వామికావడం, ఆయనపై కేసులు రద్దయిపోవడం అందరికీ తెలుసు, శ్రీమతి హేమలతకు మాత్రం సెషన్స్ కోర్టు శిక్ష విధించగా, హైకోర్టు కొట్టివేసింది.

ప్రపంచ తెలుగు మహాసభల ప్రాంగణంలో నిరసన ప్రకటించందుకుగాను మహాకవి శ్రీశ్రీ, చెరబండరాజులతోసహా పద్నాలుగు మంది సాహిత్యకారులపై చెయ్యివేసుకొని ఒక రోజంతా అక్రమ నిర్బంధంలో ఉంచారు.

ఎమర్జన్సీలో ముప్పై మందికిపైగా తెలుగు సాహిత్యకారులు నిర్బంధానికి గురయ్యారు. ఎన్నో పత్రికలు ఆగిపోవలసి వచ్చింది.

వాసిరెడ్డి సీతాదేవి నవల 'మరీచిక'పై కూడ ప్రభుత్వం కొంతకాలం నిషేధాన్ని అమలు చేసింది.

ఆ తర్వాత విధించిన చిత్తూరు కుట్రకేసులో శ్రీ త్రిపురనేని మధుసూదనరావుపై నేరారోపణ చేశారు. ఈ కేసును సెషన్స్‌కోర్టు కొట్టివేసింది.

1983 నుంచి 1985 వరకు శ్రీ వరవరరావుపై కనీసం పది వేరు వేరు కేసులు నమోదయ్యాయి. ఇప్పటివరకు ఆయనపై ప్రభుత్వం పెట్టిన దజను కేసుల్లో ఆరు కేసుల్లో ఆరోపణలు నిలవలేదని, ఆయన నిర్దోషి అని న్యాయస్థానాలు నిర్ధారించాయి.

ఇది ఇలా ఉండగా 1986లో ప్రచురితమైన శ్రీ వరవరరావు కవితా సంపుటం 'భవిష్యత్తుచిత్రపటం'ను ప్రభుత్వం నిషేధించింది. విశ్వనాథ సత్యనారాయణ, సోమసుందర్‌ల తర్వాత ఒకే కవి కవితా సంపుటాన్ని నిషేధించిన సందర్భం ఇదే. సంస్మరణ గీతాలు, భోపాల్ దుర్ఘటనలపై గీశంతోసహా మొత్తం 31 కవితలున్న ఈ సంపుటంలో ప్రత్యేకంగా ఏ కవితకోసం నిషేధాన్ని విధించడం జరుగుతున్నదోకూడ ప్రభుత్వం ప్రకటించలేదు. శ్రీ వరవరరావు ఉండగానే ఆయనపై మరొక కుట్రకేసుకూడ నమోదు చేశారు.

రచయితలపైన విడివిడిగా వ్యక్తులు, సంస్థలు జరిపిన దాడులన్నిటినీ పక్కనపెట్టినా కేవలం ప్రభుత్వంపైపునుంచే జరిగిన దాడులలో ఇవి కొన్ని. ఆయా రచయితల "రాజద్రోహకర" కార్యకలాపాలకు "శిక్ష"గానే ప్రభుత్వం ఈ చర్యలకు పూనుకున్నదని అనుకోవచ్చు.

ఈ ఇరవై సంవత్సరాల కాలంలో కేంద్రంలో మూడు పార్టీలకు చెందిన ఐదుగురు ప్రధాన మంత్రులు అధికారంలోకొచ్చారు. రాష్ట్రంలో మూడు పార్టీలకు చెందిన పదిమంది ముఖ్యమంత్రులు గద్దెనెక్కారు. బరోడా డైనమైట్ కేసులాంటి సుప్రసిద్ధ కేసు రద్దయి పోయింది. నేరారోపణలు ఉన్నవాళ్లే హోంమంత్రులుకూడ అయి పూర్వాశ్రమంలో తమమీద ఉండిన కేసులు రద్దుచేయించుకున్నారు. కాని పైన చెప్పినటువంటి నిషేధాలు, నిర్బంధాలు మాత్రం కొనసాగడం మాత్రమేకాదు, పెచ్చరిల్లిపోతున్నాయి.ఈ స్థితిలో ఒక న్యాయమూర్తి రచన రాజద్రోహంకాదని ప్రకటించడం ఒక శుభ పరిణామానికి నాంది కావాలి.

'గమ్మతి కుట్రకేసు'

ఒకటా, రెండా! [illegible] పదేనేండ్లు దేకిన [illegible]ర్ కుట్టర కేసు"ను కొసాఖికి [illegible]పారేసిండ్లు. "సేసిండవ్వో [illegible]న్న-డవ్వో" అన్నట్టు సర్కా- [illegible] కేసు బనాయించి మీరికెల్లి [illegible]నాషా సూసుకుంట కూకున్నది. [illegible] కేసుల పదేనేండ్లు కచ్చిర్లపాటి [illegible]నోళ్ల పుల్లిందలు ఎన్నితీర్ల [illegible] [illegible]యి. సెరల [illegible]ర్లు [illegible]లుందంగ [illegible] కేసున్న [illegible]రబండరాజు సర్కార్ [illegible]కు [illegible]న్నమూసిండు. అన్నకొంగు [illegible]ప్పటికీ సెరలనే వున్నాడు. ఒనె [illegible]చ్చోడబడిపోయి ండు. శాది [illegible]ండ్యూళిదువాట్లూ తల్లీ, మ [illegible]ఇడిసిపెట్టి కానని రాజ్జెంబోయి. [illegible] గీ కేసుల తిరిగీ తిరిగీ గిండ్లశాది [illegible]ముసగ్లేయిండ్రు.

[illegible]త్తిమీద గీకేసు [illegible]గొని [illegible]కొడుగ్రిన్, బిడ్డల్నీ సాన్పే [illegible]

దిక్కులేక కొందరు అంగలార్సిండ్రు. నౌఖర్లు పోయినోళ్ల పుల్లిందలైతే ఇగ సెప్పవశంగాదు. గింతజేస్తే గీకేసేమని పెట్టిండ్రో ఎరికేనా? "రాతలు రాసి పూసి, తైగట్టి, బందూకులు జబ్బలకేసి గీ సర్కారును కూలగొట్టాలని పిలాన్ సేసిండ్రంట" అందుకే గంతమందిమీద పోలీసులు

నీలకంఠంనిశాని

కుట్రకేసుపెట్టిండ్రాట. సరే! సంబురం బాగనే వున్నది. కని పిసగాకపోతేఎక్కడన్న రాతలు రాస్తే, తైతలు గడ్తె గీ సర్కారు కూల్తదా? ఎంత ఎడ్డోన్ని గీ ముచ్చట అడిగినా మారె గట్లెందికయితది అంటడు. మంగీంత సిన్న ముచ్చట సర్కారుకు ఎందుకు తోసలేదోనని డవుటుదిన్న. ఆఖరికి గీ కేసు పైసలా సేసిన జజ్ సాబ్ అనసే అన్నాడు. "గిట్ల రాతలు పూతలలోని సర్కారు కూలిపోద్దా? కూలిపోయిందే అనుకుంటేగింత మాత్రానికి గీ సర్కారుంటెంత? పోతెంత?" అనసే అన్నాడు. కని రాతల్తోటేమయితదో సర్కార్‌కు అందరికన్న బాగెరుకయినట్టున్నది!

ఇదట్లపోంగ, గీ కేసుల కొన్ని బందూకులు సూపిచ్చి గీటితోనే కుట్టర జేసిండ్రని అన్నరు. గాట్సి జూస్తే సీలుంబట్టే తుటుక్ మనికూడ అనెటట్టులెవ్వు. అరె! మరిగసొంటి టుపాకుల్తోని సర్కార్‌ను ఎట్లకూల గొడ్తరని డవుటదిన్న. మన పొజెంటా? - గదెంత? దాని అట్టాసెంత? ఎన్ని లచ్చల తుపాకులు ఉన్నయి- మరిగిన్ని వుండంగ లెక్కకు పదివున్న గీ బందూకుల్తోటి, గింతపెద్ద సర్కారును కూలగొడ్తుండ్రంటే అళ్ళన్నా పిసోళ్లుగావాలె. లేదా సర్కారన్నా....గీ కతింటె పక్కడ, పక్కడ నవ్వస్తది. జజ్-సాబ్ గుడుక పడీపడీ నవ్విండట. నేను గుడుక హిహిహి.....ఇగ కేసుల సాచ్చుల సంగతి ఎంత జెప్పినా ఒడువది. అయిదునూర్లమంది సాచ్చుల ముందట గీట్లు కుట్ర జేసిండ్రటట!

గివ్వినరె. గీ కేసుకెంత కర్సయింది. ఎన్ని లచ్చలు బూడ్జిల పోసిండ్రు. సరె సర్కారు సొమ్మంటె "రాజుల సొమ్ము రాళ్లపాలు" అనుకుంటె మరి పదేనేండ్లు కచ్చిర్లపొంట తిర్గిన ఈళ్లందరికతేంగావాలె. ఆళ్ల కర్చుకు ఎవలు లెక్కగట్టాలె. గీ లెక్కలన్నిటిసే పడ్డుమీద రాయిమని జక్కాయించి అడిగినమనుకో రేప్పొద్దుగాల నన్ను గుడుక ఇరికిచ్చి, ఏదోఒటి పూరుపేరు తగిలిచ్చి కుట్టర కేసు పెట్టరని ఏమున్నది? గందుకే గప్‌చుప్.

మంచిమాట

ఇరవైఏళ్ళ వయసులో స్వేచ్ఛ
ముప్పైఏళ్ల వయసులో తెలివి
నలభైఏళ్ళ వయసులో విచక్షణ
మనిషినిపాలిస్తాయి - ఫ్రాంక్లిన్

"రష్దీ చంపద్దు"

ది సటానిక్ వర్సెస్ రష్దీనిచంపే అధికారం ఇరాన్ మత నాయకుడు ఖొమైనీ ఇస్లాం పవిత్ర మత గ్రంథాలో సంతం తప్పును ఒప్పుతే క్షమించమని ఉంది. పైగా ఇప్పటికే మతకలహాలు, శిక్షలు దీర్ఘకాలం రక్తమోడుతూ పడుతున్నది. మతానికి శిక్ష వేసే అధికారం లేదని గ్రహించాలి.

-అహమదుల్ హక్.

శిక్షించాల్సిందే

రష్దీకి మత నాయకుడు మరణశిక్ష హర్షణీయం కంగా ముస్లిం ఇంటిగ్రేషన్ కౌన్సిల్ కార్యదర్శి అన్వర్ సాదిక్ పిలుపు ఇచ్చి పెద్ద ఎత్తున బొంబాయి బంద్ ఉరేగింపు జరిగింది ప్రవక్త ఖురాన్ గురించి ఎవరెన్ని వ్రాసినా ఆయన గొప్పతనం తరాలు మారిన తరగదు. కాని ముస్లింలు వారి వారి సహనాన్ని పరీక్షించుకోలేరు. ఒక ముస్లిం రచయిత అయి వుండి కూడ రష్దీ తన నవలలో పవిత్ర ఖురాన్‌కు వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం శోచనీయం.

-యస్.డి.మునీర్, కావలి.

నాగరిక ప్రపంచమా ?

వివాదాస్పదమైన'దెశాటానిక్ వర్సెస్' రచయిత సాల్మన్ రష్దీను ఉరితీసిన వారికి బహుమానం ఇస్తామని ఇరాన్ మతనాయకుడు ఖొమైనీ ప్రకటించడం సభ్య ప్రపంచాన్ని సిగ్గుపరచే విషయం. మానవజాతి 21 శతాబ్దం ముంగిటిలో నిలచిన ఈ అధునాతన యుగంలో, ఒక వ్యక్తి తన అభిప్రాయాన్ని తెలిపున్న మత ప్రవక్తలు ఒక పుస్తకానికే ఎందుకు భయపడాలి ? అన్నిటిలాగే ఆ పుస్తకాన్నీ కాలం కొలబద్దకు వదిలెయ్యాలి. కానీ వందల సంవత్సరాలనుండి యుద్ధరక్త గాయాలతో మోడి తడిసిన భూమండలం మీద ఇపుడిపుడే ఎగురుతున్న శాంతి విహంగానికి బాణపు దెబ్బ కొట్టడం భావ్

భారత ప్రభుత్వం

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్

ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్, షార్ సెంటర్, శ్రీహరికోట, కామన్ ఫెసిలిటీస్

సవరణ

ఈ దిన పత్రికలో తేది 14-12-1989నాడు జూనియర్ టైపో గ్రాఫర్ ఉద్యోగానికి ప్రచురించబడిన ప్రకటన నం. SHAR/R/11/88లో దిగువ తెలుపబడిన నిర్ణీత అర్హత ఒకటి.

"గ్రాడ్యుయేట్(అన్ని సబ్జెక్టులు/లాంగ్వేజీలు)కలుపుకొని మొత్తంమీద కనీసం 50శాతము మార్కులు)+టైపురైటింగ్ మరియు షార్ట్ హాండులో వరుసగా కనీసం 40 మరియు 80పదాల వేగంలో గుర్తింపబడిన కేంద్ర రాష్ట్ర సాంకేతిక విద్యాసంస్థ ద్వారా ఇవ్వబడిన టైప్ రైటింగ్ మరియు షార్టు హ్యాండులో ఉత్తీర్ణులైనట్లు సర్టిఫికేట్"

పైన తెలిసిన అవసరమైన అర్హతను క్రింద తెలిపిన విధంగా చదువుకొనగోరడమైనది.

"గ్రాడ్యుయేట్+టైపురైటింగ్ మరియు షార్ట్ హ్యాండులలో వరుసగా 40 మరియు 80 పదాల వేగంలో గుర్తింపబడిన కేంద్ర/రాష్ట్ర సాంకేతిక విద్యాసంస్థ ద్వారా ఇవ్వబడిన టైప్ రైటింగ్ మరియు షార్టుహ్యాండు ఉత్తీర్ణులైనట్లు సర్టిఫికేట్"

పైన తెలుపబడిన అర్హతలు కలిగినయున్న గ్రాడ్యుయేట్లు అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్, రిక్రూట్‌మెంట్, షార్ సెంటర్, శ్రీహరికోట-524124 నెల్లూరు జిల్లా (ఎ.పి. వారికి) 25 మార్చి 1989 లేదా అంతకుముందుగా చేరునట్లు పంపవలెను. ఇంతకు మునుపు మా ప్రకటన ననుసరించి దరఖాస్తు చేసుకొనియుండి పైన తెలుపబడిన విధంగా మార్చబడిన అర్హత కలిగియున్నవారు తిరిగి దరఖాస్తు చేయనవసరం లేదు. పైన తెలిపిన ప్రకటనలోని అన్ని ఇతర నిబంధనలలో ఎటువంటి మార్పులేదు. ఆఖరి తేది తర్వాత అందుకొన్న దరఖాస్తులు పరిగణింపబడవు.

[సం] అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
(రిక్రూట్‌మెంట్)
పర్సనల్ & జనరల్ అడ్మినిస్ట్రేషన్
షార్ సెంటర్, భారత ప్రభుత్వము
శ్రీహరికోట-524124

ALL INDIA INSTITUTE OF MEDICAL SCIENCES

ANSARI NAGAR, NEW DELHI-110029

[డిపార్టుమెంట్ ఆఫ్ సైకియాట్రి, డి-అడిక్షన్ సెంటర్]

ఈ క్రింద గల పరికరములను కొనుగోలు చేయుటకై లేబొరేటరీ పరికరములను సరఫరా చార్లు నుండి సీలు వేసిన కెండర్లు ఆఫీసర్-ఇన్-చార్జి డి-అడిక్షన్ సెంటర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైకియాట్రి, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌చే 1989 మార్చి 30వ తేదీ నాటికి కోరబడుచున్నవి.

Quantity One No. each required : *Thin layer chrematography spreading device. *Concentrator centrifuge with lyophilizer (Freeze Dryer). *PH Meter Microprocesser controlled. *Rotary/Vaccum Rotary Evaporator with accessories. *Drying Oven with accessories. *Alcohol Breath Analyser. *Water purification equipment with accessories. *Fraction Collector System. *Automatic Microprocessor controlled washing, cleaning, disinfecting drying machine with accessories. *Ice Flaker Machine. *Mobile Cold Rack. *Electrophoresis. *Automatic Elisa Reader. *Supressed Refrigerated Centrifuge with accessories. *Blood Cell for differential leucocyte counting. *Neuber Geamocytometer for total leucocyte counts.

Quantity Two Nos. each required : *Pipette Aide. *Sample Concentrater Multiple test Tube 4367-B-20.

కెండర్లు 1989 మార్చి 31వ తేది సా. 3 గంటలకు తెరువబడును. కెండర్లు పోస్టుద్వారా సహా నిర్ణయపరిచిందరచలను రూ. 25/- లను డైరెక్టర్, ఎ.ఐ.ఐ.ఎం.ఎస్, న్యూ ఢిల్లీ పేర్న గ్రాసు చేసిన పోస్టల్ అర్డరు ద్వారా చెల్లించి, (తిరిగి యివ్వబడదు) అసిస్టాన్స్ స్టోర్స్ ఆఫీసర్స్ కార్యాలయం, డి-అడిక్షన్ సెంటర్, టీచింగ్ బ్లాక్, రూమ్ నం. 408ఎ (4వ అంతస్తు) డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైకియాట్రి, ఎ.ఐ.ఐ.ఎం.ఎస్. న్యూ ఢిల్లీ-29 నుండి పొందవచ్చును. కెండరు దాఖలుపర్చే సమయంలో సెక్యూరిటీ డిపాజిట్ క్రింద రూ. 5000/-లను నగదుగా గాని, లేదా డైరెక్టర్ ఎ. ఐ. ఐ. ఎం.ఎస్. న్యూ ఢిల్లీ వారి పేర్న రిజిస్టర్ అయిన డిమాండ్ డ్రాఫ్టుల ద్వారా చెల్లించవలెను. లేని పక్షంలో కెండరు తిరస్కరించబడును. (ఈ సెక్యూరిటీలకు వడ్డీ చెల్లించబడదు. అవసరమైన పోస్టల్ అర్డరుతో పాటు ప్రింటెడ్ లెటర్ హెడ్ 20-3-1989 మ. 1 గం. వరకు అందుకొన్న మీదట కెండరు ఫారములు పోస్టు ద్వారా/వ్యక్తి ద్వారా అందజేయబడును. ఈ సంస్థకు యిదివరకే అవసరమైన సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించి వున్న వ్యక్తులు మరొక సెక్యూరిటీ చెల్లించనవసరంలేదు. కెండరు ఫారాలు దాఖలుపర్చు సమయంలో తాము పొందిన సగదు రసీదు నందును, లేదని తెలుపవలెను.

యీ సంస్థకు కోడ్ చేసిన పక్షాన ఒక సంవత్సరంపాటు ఎప్పుడు అవసరమైతే అప్పుడు" అనే పద్ధతి మీద చెల్లుబాటులో వుండగలవు. అవసరాన్ని బట్టి అవసరమైతే పిల్చుట పొడిగించవచ్చును లేదా తగ్గించబడును.

అంధ్రప్రదేశ్ ప్రభుత్వము భూసేకరణ ప్రకటన

డిక్లరేషన్

నం. ఎ/604/88 తేది: -4-1988

1894 (1894 కేంద్ర చట్టం) భూసేకరణచట్టము సెక్షన్6 క్రింద అంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఈ క్రింద షెడ్యూలులో నిర్దిష్టపరిచిన సుమారు ఎ. 0-28 గుంట్ల విస్తీర్ణముగల భూమి ప్రజాహిత కార్యములకు అంటే ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల మండలం గార్మిల్ల గ్రామం లోయర్ గోదావరి డివిజన్, సెంట్రల్ వాటర్ కమీషన్‌కు వైర్‌లెస్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు గాను పైన తెలిపిన చట్టంలో 6 మరియు 7 సెక్షన్ క్రింద అవసరమైందని భావిస్తున్నాడు. కలెక్టర్ కర్తవ్యములను నిర్వర్తించుటకై మండల రెవెన్యూ అధికారి నిర్మల్ గారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తము ఉత్తర్వును జారీ చేయవలసినదిగా ఆదేశించబడినదని, ప్రకటిస్తూ అట్టముములోని 17వ విభాగపు (1)వ ఉప విభాగము క్రింద ఆ చట్టములోని 9వ విభాగము (1)వ ఉప విభాగములో తెలియ చేసిన నోటీసును ప్రకటించిన తేదినుండి 15 రోజులు ముగిసిన మీదట తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకొనవలసినదని కూడా ఆదేశిస్తున్నాడు.

ఆ భూమి ప్లానును భూసేకరణ అధికారి మండల రెవెన్యూ అధికారి కార్యాలయములో ఉంచడమైనదని కార్యాలయపు పని వేళలలో ఏ సమయములో నైన తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : ఆదిలాబాదు మండలం : మంచిర్యాల గ్రామం : గార్మిల్ల

భూమి వివరణ	ఆక్రమణదారు పేరు	దీనుకోదలచిన	ఎమైన
పెట్టా/బంజరు	లేదా ఆసక్తిగల వ్యక్తి	విస్తీర్ణం	కట్టడాలు
ఇనాం లేదా			
పి.పి. స. నంబర్			
పెట్టా పట్టా	ఏగన్న గారి నర్సయ్య	0-28	
స.నెం. 698/2	తండ్రి లక్ష్మయ్య(పట్టాదారు)		

[సం] రెవెన్యూడివిజనల్ ఆఫీసర్ నిర్మల్ | [సం] అదనపు కలెక్టరు ఆదిలాబాద్ | [సం] ప్రభుత్వ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్

తెలుగు సమాచారం : Ro.No. 18-82/ADB/Advt-I/C2/87

13న బి.జె.పి.ఎం ఛలో అసెంబ్లీ

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12 : నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు విఫలం చెందినందుకు నిరసనగా ఈనెల 13న 'ఛలో అసెంబ్లీ' నిర్వహించనున్నట్లు భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షుడు, నగర కార్పొరేటర్ శ్రీ ఎం. నందరాజ్‌గౌడ్ తెలిపాడు.

శనివారం ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పై విషయాన్ని తెలిపాడు. ఈనెల 1వతేదీ నుంచి తాము నిర్వహిస్తున్న 'జైల్ భరో' కార్యక్రమంలో దాదాపు వేయిమంది కార్యకర్తలు అరెస్టు అయినట్లు ఆయన చెప్పాడు.

ప్రతి చేతికీ పనిచేసేహక్కు కల్పించాలని గ్రామీణఉపాధి కార్యక్రమాల్ని అభివృద్ధిచేయాలని వారి డిమాండ్లుగా ఆయన అన్నాడు.

1986 తెలుగుదేశంపార్టీ ఉత్సవాల్లో నిరుద్యోగులకు ప్రయాణభత్యాలు ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ఇంతవరకు తన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని అన్నాడు.

నిరుద్యోగభృతి కనీసం నెలకు 100 రూ.లు ప్రభుత్వం చెల్లించాలని కోరాడు.

డిఫెన్స్ లాంటి రక్షణకు సంబంధించిన వాటిల్లో వ్యయాన్ని తగ్గించడానికి తప్ప, కంప్యూటర్లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టకూడదని ఆయన అన్నాడు.

కంప్యూటర్ల వల్ల ఉద్యోగావకాశాలు కోల్పోయిన యువకులు నిరుత్సాహంతో వ్యసనాలకు బానిసలయ్యే అవకాశం వుందని ఆయన తెలిపాడు.

ఇక మహిళా రోటరీలు!

న్యూ ఢిల్లి, మార్చి 10 : అంతర్జాతీయ, జాతీయ స్థాయిలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న రోటరీ సంస్థ ఎట్టకేలకు జూలై 1 నుండి మహిళలను కూడా సభ్యులుగా చేర్చుకోవాలని నిర్ణయించింది.

అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భారతీయ మహిళలు సాధించిన విజయమిది.హర్యానాకు చెందిన ఒక మహిళ తనను క్లబ్‌లో చేర్చుకోక పోవడాన్ని సవాలు చేయడంతో సంస్థ ఈ నిర్ణయం తీసుకొంది.

కాప్రా తెలుగు యువత అధ్యక్షులు శ్రీరాములు యాదవ్

నిజాయితీపరుడు 'ఎ.సి.బి' రవి

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 12 : అవినీతి పరులైన అధికారులనుండెల్లో వైళ్లు పరిగెత్తించే 'అవినీతి నిరోధకశాఖ' అధినేతగా సంస్థ అదనపు డైరెక్టరు జనరల్‌గా శ్రీ వి.ఎస్.రవి నియమితులయ్యాడు.

శ్రీ రవి గత మూడు ఏళ్ళుగా అవినీతి నిరోధక శాఖలో డైరక్టరుగా పని చేస్తున్నాడు. నిజాయితీ పరుడుగా,క్రమశిక్షణగల అధికారిగా శ్రీ రవికి మంచి పేరు వుంది.

గతంలో ఆయన జంటనగరాల క్రయింప్రాంతి, నీహ విభాగం, ఎ.పి. ఎస్.ఇ.బి. శాఖలలో కీలకమైన పదవులను సమర్థవంతంగా నిర్వహించాడు.

శ్రీ రవి 1985 సంలో ఉత్తమ పోలీసు సేవా పతకాన్ని పొందాడు. కేంద్ర సర్వీసులలో కూడా శ్రీ రవి 8 ఏళ్ళపాటు వివిధ హోదాలలో పని చేశాడు.

పాఠశాల వైజ్ఞానిక ప్రదర్శన

వరంగల్, మార్చి 12 : మానవుని నిత్య జీవితంలో సైన్స్ యొక్క ప్రాధాన్యత ఎంతో ఉందని వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీ వంగాసుదర్శన్‌రెడ్డి అన్నారు. హన్మకొండలోని లయోల పబ్లిక్ స్కూల్‌లో రెండు రోజులపాటు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషను ఆయన ప్రారంభించాడు. సైన్సు లేకుండా మానవ మనుగడలేదని అందువల్ల ప్రతి విద్యార్థి సైన్సుపట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని ఆయన కోరాడు. వరంగల్ జిల్లా విద్యార్థులు సైన్సు ఎగ్జిబిషన్‌పందు గత మూడు సంవత్సరాల నుండి వరుసగా నాయుడమ్మ షీల్డును గెలుపొందినందుకు ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలిపాడు.

జీవన ప్రమాణ వ్యయం పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో తక్కువ వ్యయంతో నాణ్యమయిన వస్తువులు ఉత్పత్తి చేయవలసిన అవసరం ఎంతో ఉందని హన్మకొండ శాసన సభ్యులు శ్రీ వి. వెంకటేశ్వరరావు అన్నాడు. వరంగల్ పాఠశాల విద్య సంయుక్త సంచాలకులు శ్రీవి. గోపాల కృష్ణమూర్తి సమావేశమునకు అధ్యక్షత వహించాడు.

రెండు రోజుల ఎగ్జిబిషన్‌లో 95 బాక్టులు, ఎగ్జిబిట్స్ ప్రదర్శించబడ్డాయని లయోలా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ దాసమోహన్‌రెడ్డి తెలిపాడు.

డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ శ్రీ డి.హెచ్. శంకరలింగం కుమారి మేరీ, మ్యాథిస్ సాంబోస్ తదితరులు కూడ ప్రసంగించాడు.



మాజీమంత్రి శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి స్వగ్రామం వచ్చిన సందర్భంగా కర్నూలులో ఆయనకు పూలమాలలతో అభిమానులు స్వాగతం పలుకుతున్న దృశ్యం

డ్రైవర్లకు అర్హతలు లేకపోయినా ఫరవాలేదు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12 : రాష్ట్రరోడ్డురవాణాసంస్థలో షెడ్యూల్డు కులాలు,తెగలకు కేటాయించిన డ్రయివర్ ఉద్యోగాలను కనీస అర్హతలు లేకపోయినా వారికి శిక్షణ ఇచ్చి ఒక సంవత్సరంలోపుగా ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుందని రవాణాశాఖ మంత్రి శ్రీ ఘోట నుద్దారావు శనివారం నాడు శాసనసభలో హామీ ఇచ్చాడు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ మహమ్మద్‌జానీ, శ్రీమతి యమ్. ఇందిర అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ ఈ తరగతులకు చెందినవారు వ్రాతపరీక్షకు చేతకాకపోయినా వయస్సులో రాయితీలు ఇచ్చి డ్రయివర్ ఉద్యోగాలకు శిక్షణ ఇస్తామని తెలిపాడు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు మాట్లాడుతూ గన్నవరంలోగల ప్రత్యేక శిక్షణా కేంద్రంలో షెడ్యూల్డుకులాల తెగలవారికి డ్రైవింగ్‌లో శిక్షణ ఇస్తున్నామని,రవాణా సౌకర్యం సైన్సు ఉన్నవారికి డ్రైవర్ ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని అన్నాడు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి(కాం) షెడ్యూల్డుకులాలకు కనీస అర్హతలు లేకపోయినా డ్రైవర్లనుఎంపిక చేసి ఆ తరువాత శిక్షణ ఇవ్వాలని కోరాడు.

షెడ్యూల్డు కులాలు తెగల వారికి సహాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని షెడ్యూల్డు తరగతి వారికి స్టైపండుతోశిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని ఎస్.సి. షెడ్యూలుకులాల వారికికూడా ఎస్.టి.కార్పొరేషన్ ద్వారా స్టైపండ్ రప్పించి శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపాడు.

శ్రీ మహమ్మద్‌జానీ (కాంగ్రెస్) అర్టీసీలో ఎస్. సి. లకు సంబంధించి డ్రయివర్ ఉద్యోగాలు ఎన్ని ఖాళీగా ఉన్నాయని ప్రశ్నించాడు.

ఎస్.సి. లకు కేటాయించిన 1399 డ్రయివర్ ఉద్యోగాలు భర్తీ కాలేదని కొన్ని నిబంధనలను సడలించిన దరఖాస్తులు రావడం లేదని ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించి ఈ పోస్టులను భర్తీ చేస్తామని మంత్రి తెలిపాడు.

శ్రీ ఎం. బాగారెడ్డి (కాం) మంత్రిగారి సమాధానం మహా వింతగా ఉంది. షెడ్యూల్డు కులాల వాడు వందలాది మంది నిరుద్యోగులుగా ఉన్నారు అభ్యర్థులు దొరకకపోవడం ఏమిటి? తికలంలో ప్రకటనలు ఇవ్వండి అని శ్రీ.

గంగాధరఖేర్ స్మారకస్టాంప్

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12 : స్వర్గీయ శ్రీ బాలాసాహెబ్ గంగాధరఖేర్ జ్ఞాపకంగా కేంద్ర తపాలా శాఖవారు 60 పైసల తపాలాస్టాంపును మార్చి 8వ తేదీన ఇడుదల చేశారు.

యూస్మానియాయూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా ఎన్నికయిన శ్రీ అజయ్‌కుమార్ గర్వాల్

బహిరంగ ప్రకటన

యూసఫ్ [illegible] హైదరాబాదు నివాసి, పి. సర్వో[illegible] కుమారుడు సి. అంజిరెడ్డి అనే నా క్లయింటు ఆర్. ఆర్. జిల్లా, శేరిలింగంపల్లి మండలం కోకాపేట గ్రామంలో సర్వే నం708 లోని 12 ఎకరాల 38 గుంటల వ్యవసాయ భూమిని లోలాసింగ్ మరియు యిరవుల నుండి కొనుటకు ఒప్పందం కుదుర్చుకొని, దరావత్తు సొమ్ము క్రింద కొంత సొమ్ము చెల్లించినాడు. పైభూమి అమ్మకంలో ఏవ్యక్తికైనా ఏవిధమైనా అసక్తి,క్లెయిమ్,డిమాండ్ వున్న పక్షంలో తమ స్వాధీనంలోగల డాక్యుమెంట్లు పత్రాలతో సహా 7రోజులలోగా క్రింది సంతకందారుని సంప్రదించవలెను. ఆ గడువులోగా ఏ విధమైన అభ్యంతరము అందుకొనని పక్షంలో నా క్లయింటు అమ్మకం లావాదేవీలు పూర్తిచేసికొనగలడు. అటు తర్వాత వచ్చే అభ్యంతరాలు, క్లెయిమ్‌లు పరిశీలింపబడవు.

ఆర్. వినోద్‌రెడ్డి
అడ్వొకేటు
ఇం. నెం. 182/3RT.విజయనగర్ కాలనీ, హైదరాబాద్-500457
ఫోన్ 37502

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్

సివిల్ ఇంజనీరింగ్ డివిజన్
శ్రీహరికోట-524124

టెండరు నోటీసు
No. CED/CNE/M
8837081/88-89

కె.ఆర్. పాలెం వద్దగల అదనపు హౌసింగ్ కాలనీ-దశ I & II నకు చెందిన సర్వేస్ డ్రెయిన్లు పనులకు చేయుటకై సివిడబ్ల్యుడి ఎంఇఎస్, రాష్ట్ర రైల్వేలు & పి.డబ్ల్యుడి నకు చెందిన తగిన తరగతికి చెందిన కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి,
అంచనా బరీదు రూ. 3.22 లక్షలు.
పని పూర్తి కాలం 4 నెలలు.
నిబంధనలు మరియు టెండరు డాక్యుమెంట్లకు రు. 109/- + 4.5% అమ్మకంపన్ను చెల్లించి తగిన తరగతి కాంట్రాక్టరుగా నమోదైనట్లు నిదర్శనం దాఖలుపర్చి 17.3-89వరకు ఏ పనిరోజునైనా ఉ. 10గంటల నుండి మ. 2 గంటల మధ్య కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట-524124 వారి నుండి పొందవచ్చును. టెండరుడాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపవలసిందిగా కోరే అభ్యర్థనతోపాటు అకౌంట్సు ఆఫీసర్-II, సి.ఇ.డి., శ్రీహరికోట వారికి మనియార్డరు / డిమాండు డ్రాఫ్టును పంపవలెను. తపాలా బట్వాడాలో అందకపోయిన/ఆలస్యంగాఅందినను ఈ డిపార్టుమెంటు బాధ్యత వహించదు. టెండర్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్ డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట వారిచే 20-3-1989 నాడు మ. 3గంటల వరకు అందుకోబడి అదేరోజు మ. 3 గంటల తర్వాత హాజరైన టెండరు దారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. దరావత్తుసొమ్ము రు. 8050/- లను టెండరు డాక్యుమెంట్లలో నిర్దేశించిన రీతిలో టెండరునకు జతపర్చవలెను. లేని పక్షంలో టెండర్లు తిరస్కరించబడును. davp 643 (441)88

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్

సివిల్ ఇంజనీరింగ్ డివిజన్
శ్రీహరికోట-524124

టెండరు నోటీసు
No. CED/CNE/P
8837076/88-89

ఎస్. హెచ్. ఎ. ఆర్. వద్దనున్న కార్మిక కాలనీల సమీపంలో వీధి దీపాలఏర్పాటుకు ఆర్.సి.సి.'Y'పోల్స్ ఏర్పాటు చేసి స్థాపించుట. సివిడబ్ల్యుడి ఎంఇఎస్, రాష్ట్ర రైల్వేలు & పి.డబ్ల్యుడి నకు చెందిన తగిన తరగతికి చెందిన కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి,
అంచనా బరీదు రూ. 0.76 లక్షలు.
పని పూర్తి కాలం 2 నెలలు.
నిబంధనలు మరియు టెండరు డాక్యుమెంట్లకు రు. 37-00/- + 4.5% అమ్మకంపన్ను చెల్లించి తగిన తరగతి కాంట్రాక్టరుగా నమోదైనట్లు నిదర్శనం దాఖలుపర్చి 23.3-89వరకు ఏ పనిరోజునైనా ఉ. 10గంటల నుండి మ. 2 గంటల మధ్య కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట-524124 వారి నుండి పొందవచ్చును. టెండరుడాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపవలసిందిగా కోరే అభ్యర్థనతోపాటు అకౌంట్సు ఆఫీసర్-II, సి.ఇ.డి., శ్రీహరికోట వారికి మనియార్డరు / డిమాండు డ్రాఫ్టును పంపవలెను. తపాలా బట్వాడాలో అందకపోయిన/ఆలస్యంగాఅందినను ఈ డిపార్టుమెంటు బాధ్యత వహించదు. టెండర్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్ డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట వారిచే 27-3-1989 నాడు మ. 3గంటల వరకు అందుకోబడి అదేరోజు మ. 3 గంటల తర్వాత హాజరైన టెండరు దారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. దరావత్తుసొమ్ము రు. 1900/- లను టెండరు డాక్యుమెంట్లలో నిర్దేశించిన రీతిలో టెండరునకు జతపర్చవలెను. లేని పక్షంలో టెండర్లు తిరస్కరించబడును. davp 643 (40)88

డిపార్టుమెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జి

హెవీ వాటర్ ప్రాజెక్టు మణుగూరు.

Ref. నం. HWPM/Col/EM-39/89

అంధ్రప్రదేశ్ ఖమ్మం జిల్లాలోని అశ్వాపురం (పి.వో.)-50716 హెచ్. డబ్ల్యు. పి. (యం) కాలనీ వద్ద ప్రత్యేక భవనముల యొక్క వాటర్ హెడ్ ట్యాంకులను సర్దుపడ్డుట మరియు స్టైయిల్ కేసుల మెట్లు మరియు స్టీల్‌రుల యానిట్ల ప్రాంతాలు మరియు రోడ్లు మరియు పాదచారి మార్గాలనుకలుపుట మొదలగు వాటిని నిర్వహించుటకై తగిన తరగతిలో నమోదైన కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు జనరల్ మేనేజర్, హెవీ వాటర్ ప్రాజెక్టు (మణుగూరు) వారిచే కోరబడుచున్నవి. అంచనా బరీదు రు. 83,000/-. టెండర్ డాక్యుమెంటు సెట్టు ఒక్కటికి రు. 15/-. దరావత్తు సొమ్ము రు. 2,000/- టెండరు డాక్యుమెంట్లను హెచ్. డబ్ల్యు. పి. (యం) సైటు అకౌంట్సు ఆఫీసు నుండి పని వేళలో 18.3.89వరకు సీలు వేసిన టెండర్లు జి. యం. వారి కార్యాలయం వద్ద 20.3.89 సా. 1200 గం. వరకు అందుకోబడి అదే రోజు అంగా 20.3.89 సా. 2.30గం. వరకు జి. యం. వారి కార్యాలయంలో ఆసక్తి గల పాటదార్ల సమక్షంలో తెరువబడును.

davp 645(347)88

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్

కృషి అనుసంధాన భవన్, పూసా
న్యూఢిల్లీ-110 012

1989-90 ప్రోగ్రాం క్రింద జూనియర్ ఫెల్లోషిప్ పోటీ పరీక్ష - వాయిదా ప్రకటన

ఐ.సి.ఏ.ఆర్. జూనియర్ ఫెల్లోషిప్ ఇచ్చుటకుగాను 26, మార్చి 1989 నాడు జరుపబడవలసిన పోటీ పరీక్ష ఇప్పుడు ఆదివారం 30 ఏప్రిల్, 1989 నాడు ఉదయం 10 గంటలకు జరుపబడును.

davp 788 (4) 88

అర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

88-89 సం॥ నందు హైదరాబాద్ సర్కిల్‌కు పరికరాలు మరియు ప్లాంట్లు ఏర్పాటుకు ప్రత్యేక మరామ్మత్తులు
SEC No. Hyd/1/88-89/T&P Derric pole with 15CM dia and 6.00 to 6.50 MM thick of N. B. iron pipe of 8.00 MTR hich in three pieces 4.00 MTR 2.00 MTR and 2.00 MTR each as per drawing enclosed.

సరఫరా చేయుటకు సివిడబ్ల్యుడి/పిడబ్ల్యుడి/ఎంఇఎస్/ప్రభుత్వ యాజమాన్య సంస్థలకు చెందిన అమోదిత కాంట్రాక్టర్లనుండి పర్సంటేజ్/బిటరేటు/సామగ్రి సరఫరాకు టెండర్లు 21-3-89నాడు మ. 3గంటల వరకు సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్టు, ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్-500029వారిచే కోరబడి అదేరోజు మ. 3 గంటలకు తెరువబడును.

సామగ్రి/పని అంచనా బరీదు రు. 33,000/- దరావత్తు సొమ్ము రు. 660/- సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్టు పేర్న నిర్ణీత రూపంలో దరావత్తు సొమ్ము రూ. 660/- లను టెండరుతోపాటు పంపని కాంట్రాక్టర్ల టెండర్లు వెంటనే తిరస్కరించబడును.

నిబంధనలు టెండరు ఫారములు రూ. 20.20 చెల్లించి (తిరిగి యివ్వబడదు) కన్ సర్వేషన్ అసిస్టెంట్, ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా c/o సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, హైదరాబాద్ కార్యాలయంనుండి 17-3-89 వరకు అన్ని పనిరోజులయందును మ. 3గంటల వరకు పొందవచ్చును. davp 512(145)88

అర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

88-89 సం॥ నందు హైదరాబాద్ సర్కిల్‌కు పరికరాలు మరియు ప్లాంట్లు ఏర్పాటుకు ప్రత్యేక మరామ్మత్తులు
SEC No. Hyd/1/88-89/T&P అందనాభరీదుడు.98,000/- ఇండెక్తయారీ 5 టన్నులు కెపాసిటీల ట్రిపుల్ స్పేర్ సోర్ చెయిన్ పుల్లీలకు 7.5 టన్ కెపాసిటీ 7.00 మీటర్లు ఎత్తు గల ఇండెక్ తయారీ చెయిన్‌పుల్లీ

సరఫరా చేయుటకు సివిడబ్ల్యుడి/పిడబ్ల్యుడి/ఎంఇఎస్/ప్రభుత్వ యాజమాన్య సంస్థలకు చెందిన అమోదిత కాంట్రాక్టర్లనుండి పర్సంటేజ్/బిటరేటు/సామగ్రి సరఫరాకు టెండర్లు 21-3-89నాడు మ. 3గంటల వరకు సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్టు, ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్-500029వారిచే కోరబడి అదేరోజు మ. 3 గంటలకు తెరువబడును.

సామగ్రి/పని అంచనా బరీదు రు. 38,400/- దరావత్తు సొమ్ము రు. 768/- సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్టు పేర్న నిర్ణీత రూపంలో దరావత్తు సొమ్ము రూ. 768/- లను టెండరుతోపాటు పంపని కాంట్రాక్టర్ల టెండర్లు వెంటనే తిరస్కరించబడును.

నిబంధనలు టెండరు ఫారములు రూ. 20.20 చెల్లించి (తిరిగి యివ్వబడదు) కన్ సర్వేషన్ అసిస్టెంట్, ఆర్కియాలాజికల్ సర్వేఆఫ్ ఇండియా c/o సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, హైదరాబాద్ కార్యాలయంనుండి 17-3-89 వరకు అన్ని పనిరోజులయందును మ. 3గంటల వరకు పొందవచ్చును. davp 512(147)88

అంతా పెరిస్త్రోయికా ప్రభావం!

మాస్కో, మార్చి : మె పేరు తత్యాన మరీన. సోవియట్సు. షకేళ్లు. మాస్కోలోని ఒక ప్రాథమిక పశాలలో సాదాసీదా ఉపాధ్యాయిని. క ఆమెనే తమ పాఠశాలకు ప్రధానాధ్యాయినిగా, సహోద్యోగులు ఎన్నుకున్నారు-ఇది మూడు నాలుగేళ్లక్రితం అంభవమయి ఉండేది. స్కూలు ప్రధానోపాధ్యాయులను-ముఖ్యంగా అంతస్నీవయున్కులను ఎన్నుకోవడం అనాటి ఆనారంకాదు. పాఠశాల ప్రధానబాధ్యులన'సైనుంచి' నియమించటం అప్పట్లో జరిగే పద్ధతి.

ప్రధానోపాధ్యాయినిగా 'ఎన్నికయిన' కుమారి తత్యాన తన అనుభవాలను వివరించారు. 'మొదట్లో చాలా యిబ్బందిగా ఉండేది. ప్రధానోపాధ్యాయస్థానంలో కూర్చోడానికి నా మనసంగీకరించేదికాదు. దానికితోడు ప్రిన్సిపాల్‌ను మార్చాడానికి వచ్చేవాళ్లు నా సెక్రటరీయే ప్రిన్సిపాల్ అనుకుని మాట్లాడేవాళ్లు. పైగా కొందరు నన్ను గట్టిగా బెదిరించారుకూడా. నన్ను ఏదో దిష్టిబొమ్మగా పెట్టుకునేందుకే ఈ పదవికి ఎన్నుకున్నారేమోనని మొదట్లో భయపడ్డాను. అయితే, ఎన్నికయిన ప్రిన్సిపాల్‌కు కొన్ని సదుపాయాలూ, సౌకర్యాలూ, సావకాశాలూ ఉంటాయన్న విషయం నాకు తొందరగానే అర్థమయింది. అలాగే నన్ను ఎన్నుకున్నవాళ్ల మద్దతుకూడా నాకు సంపూర్ణంగా ఉంటుందనిపించింది' అన్నారు తత్యాన.

తత్యాన మరీ ఏదోఒక తరహా బోధనపద్ధతే ఆదర్శాయమని చెప్పేమనిషి కాదు. నిజానికి ప్రాధ్యాయుడు అనుసరించే పద్ధతికన్నా అంతగాడు వృత్తిపట్ల శ్రద్ధించే వైఖరే ముఖ్యమయిన అంశమని మరీన విశ్వాస 'విద్యారంగంలో నూతనావిష్కరణంటే సారాంశమూ ఒక్కటే. అది నూతన పద్ధతులూ, తాలూకు మౌలికతపై ఆధారపడిఉండే అంశంకాదు. కొత్తతి కనిపెట్టే వ్యక్తి ఇతరుల కన్నా ఎక్కువగా శ్రమపడతాడు. హృదయపూర్వం పనిచేస్తాడు. అయితే, చివరికి ప్రాధ్యాయుడి ప్రతిభ-నిజాయితీలమీదా,అందుకు అనువయిన పరిస్థితులు సృష్టించడంలో అధికారులు ప్రదర్శించే శక్తిసామర్థ్యాల మీదా, అంతా ఆధారపడి ఉంటుంది. మా పాఠశాలలోని ఉపాధ్యాయులకు సానుకూల పరిస్థితులు కల్పించాలని నా ప్రగాఢ వాంఛ' అన్నారు తత్యాన మరీన.

ఈ పాఠకేళ్ల పంతులమ్మ కవయిత్రి కూడాను.' నాలాంటివాళ్లు, వర్తమానానికి ప్రతికేలేమో!' అని ఆమె ఒక కవితలో పేర్కొన్నారు. అందులో నందేహమేముంది?

నిన్నటి నటి

తత్యాన దరోనిన సుప్రసిద్ధ నటీమణి. ఈ యువ నటీమణి ఇటీవలే దర్శకురాలిగా ఆవిర్భవించింది. సోవియట్ యూనియన్‌లోని ప్రసిద్ధ నాటకసమాజం- మాస్కో కళారంగం- రెండు ముక్కలయింది. అందులో ఒకదానికి తత్యాన దరోనిన అధికారిణిగా ఎన్నికయ్యారు. సోవియట్ నాటకరంగంలో పెరిస్త్రోయికా పోకడలకు ఈ ఎన్నిక ఒక ప్రతీక అని చెప్పవచ్చు.

స్త్రీలు దర్శకత్వబాధ్యత స్వీకరించడం చాలా అరుదు. దరోనిన పనిచేసే నాటక సమాజం -మాస్కో కళాకేంద్రం తాలూకు ఒక భాగం-లో ప్రధాన దర్శకులు ఎవ్వరూ లేరు. బయటి నుంచి దర్శకులను అప్పనించేందుకు తత్యాన ఎన్నడూ వెనకాడలేదు. 'సౌభ్రాతృత్వం-సన్నిహితత్వం ప్రాతిపదికగా సమష్టి కృషికి అనువయిన పరిస్థితులు కల్పిస్తాం మేం' అన్నారామె.

తత్యాన దర్శకత్వం వహిస్తున్న నాటక సమాజానికి పోటీగా నిలబడిన సమాజం కూడా, ఒకప్పుడు మాస్కో కళాకేంద్రంలో భాగంగానే ఉండేది. ఉమ్మడి సమాజంలోని ప్రసిద్ధ నటులూ, కళాకారులూ అంతా ఆ బృందంలోనే ఉండిపోయారు. పైగా ఈ బృందానికి అనుభవజ్ఞుడయిన నటుడూ, దర్శకుడూ ఒలేగ్ యెఫ్రిమోన్ సారథ్యంవహిస్తున్నారు. దాంతో తత్యాన దరోనిన బృందానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొనవలసి వచ్చింది. అయినప్పటికీ యెఫ్రిమోన్ బృందంతో తలబడ్డానికి తయారుగానే ఉన్నామని తత్యాన బృందం చెబుతోంది.' కళాత్మక శోధనా కృషిలో ముందిగి ఉన్నాం మేమందరం. పోటీ-కొత్త బాటలు తొక్కేవాళ్లకు పోరాటాల్లుచేసే హక్కు ఉంటుంది. అయితే, పోరాటాన్లేమీ చెయ్యకుండా ఉండేందుకే మేం యత్నిస్తున్నామనుకోండి' అని తత్యాన దరోనిన అన్నారు.

పైద్యురాలి విజయం

సోవియట్ యూనియన్‌లోని వైద్యుల్లో మహిళలదే మెజారిటీ. బహుశా అంచేతేనేమో లెనిన్‌గ్రాడ్ ప్రాంతీయ వైద్య విభాగం అధికారిణి అల్లా ప్రతెన్‌స్కోకు అంత పెద్ద పదవి లభించింది. లెనిన్‌గ్రాడ్‌లోని ప్రాంతీయ వైద్యకేంద్రాలకు పెట్టుబడిపెట్టడం, నియంత్రించడం, కార్యాక్రమాలు రూపొందించడానికి సంబంధించిన నూతన నమూనాలు సిద్ధంచేసే నిమిత్తం ఏర్పడిన సంఘానికి ప్రతెన్‌స్కోను అధికారిణిగా నియమించారు. వివిధ ప్రాంతీయ వైద్య కేంద్రాలమధ్య సవ్యమయిన పని విభజన చెయ్యడానికీ, ఆయా వైద్యకేంద్రాల్లో పనిచేసే వారికి ప్రోత్సాహకాలు లభింపచెయ్యటానికే ఈ సంఘం ఖచితమయిన హామీ కల్పిస్తుంది.

వైద్యరంగ పునర్వ్యవస్థీకరణ సర్వవసానంగా ఏర్పడిన ఈ వైద్య సంఘం ప్రధాన బాధ్యురాలిగా ప్రతెన్‌స్కోకి మరింత స్వేచ్ఛ లభిస్తోంది. తను చెయ్యబోయే విన్నాచితక పనులన్నిటికీ వైద్య మంత్రిత్వశాఖ అనుమతి తీసుకోవలసిన పనిలేదిప్పుడు. ఈ స్వేచ్ఛను వినియోగించుకుని అల్లా ప్రతెన్‌స్కో ప్రాంతీయ వైద్యసేవా వ్యవస్థను పునర్నిర్మించింది. మేనేజ్‌మెంట్ స్థాయి సిబ్బంది భారాన్ని చాలావరకూ తగ్గించారామె. అలాగే ఆయా వాడల్లో ఏర్పడిన ఆరోగ్యసేవా విభాగాలను రద్దుచేశారు. ఇప్పుడు వివిధ ప్రాంతాల వైద్య సంస్థలన్నీ, ప్రాంతీయ వైద్య విభాగంలో చేరి పనిచేస్తున్నాయి. ఇదీ ప్రతెన్‌స్కో అనే మహిళ సాధించిన ఘనవిజయం కాదంటారా?.

మోహన్‌బాబు,దాసరిల చిత్రం నా మొగుడు నాకే సొంతం!

దర్శకరత్న దాసరి, మోహన్‌బాబు కాంబినేషన్‌లో శ్రీలక్ష్మీప్రసన్న పిక్చర్స్ పతాకంతో మోహన్‌బాబు సంస్థ అందిస్తున్న తాజా చిత్రానికి

'రావణబంటు' అనిపేరు పెట్టారు.

ఇప్పుడు ఈ చిత్రం పేరు మార్చారు. తమిళంలో అఖండ విజయం పొందిన ఒక చిత్రం ఆధారంగా తయారవుతున్న ఈ చిత్రానికి "నా మొగుడు నాకే సొంతం" అన్న పేరు నిశ్చయించినట్లు మోహన్‌బాబు చెప్పారు.

ఈ చిత్రం షూటింగ్ 11న తేదీన హైదరాబాదులో ప్రారంభం మొదటి షెడ్యూల్ 26 వరకు అక్కడే జరుగుతుంది. మిగిలిన షూటింగ్ ఏప్రిల్ 10 నుండి 30 వరకు హైదరాబాదులోనే జరుగుతుంది.

మోహన్‌బాబు, జయసుధ, వాణీవిశ్వనాథ్, గొల్లపూడి, సుధాకర్, చరణ్‌రాజ్, కోట, బాసికి, వరలక్ష్మి, శ్రీలక్ష్మిలతో పాటు దాసరి ఒక ప్రత్యేక పాత్రలో ఈ చిత్రంలో కనిపిస్తారు.

సినిమా వార్తలు

పాటలు: దాసరి, బాలాది, సంగీతం: కె.వి. మహాదేవన్, కెమెరా : పి.ఎస్. ప్రకాష్, కళ : సూర్యకుమార్, స్టిల్స్ : విజయన్, కోడైరక్టర్ : అక్కినేని వినయ్‌కుమార్, ప్రొడక్షన్: బాబు, కుప్పరాజ్, నిర్మాణ, నిర్వహణ : ఎం. కృష్ణ, ఇ. పురుషోత్తం, నిర్మాత : ఎం. మోహన్‌బాబు, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం : దాసరినారాయణరావు.

షూటింగు పూర్తి చేసుకున్న "గూఢచారి 117"

దాదాపు 20 ఏళ్ల తరువాత హీరో కృష్ణ 'గూఢచారి'గా ఒక పవర్‌ఫుల్ పాత్రను ధరించిన విజయ కళ్యాణి మూవీస్‌వారి "గూఢచారి 117" చిత్రం చిత్ర నిర్మాణాలను ఫిబ్రవరి రెండవవారం నుండి పూర్తి చేసుకుంది.

ఈ భారీ యాక్షన్, సెంటిమెంట్ కథా చిత్రం రీ-రికార్డింగ్ ఫిబ్రవరి 25వ తేదీన ప్రారంభమైంది. నెలాఖరువరకు మద్రాసు - ఎ.వి.ఎం.జి. రికార్డింగ్ థియేటర్‌లో ఈ రీ-రికార్డింగ్ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు విజయ కళ్యాణి అధినేతలలో ఒకరైన డి.మురళి.

ఈ భారీ యాక్షన్ చిత్రంలో హీరో కృష్ణ గూఢచారిగా నటించడం, యంగ్‌స్టార్ మహేష్ ఈటీలో గైడుగా ఒక గమ్మత్తయిన పాత్రను పోషించడం జరిగింది. 'ఈ చిత్రానికి మహేష్ ఒక ఎస్సెట్' అంటున్నారు నిర్మాత మురళి.

ఈ చిత్రంకోసం ఊటీలో 2 పాటలు చిత్రీకరించారు. మద్రాసులో వేసిన డెస్‌సెట్‌లో నాయకా నాయకులు కృష్ణ, భానుప్రియలపై 'ఒక సిట్యుయేషన్' పాటను చిత్రీకరించారు. ఒక పాటను కంచి, కొండ్రుతూరు, మద్రాసునగర చివర ప్రదేశాలలో చిత్రీకరించారు. కృష్ణ, మహేష్‌లపై ఒక చక్కని పాటను చిత్రీకరించారు. మద్రాసు నడిగర్ సంఘం థియేటర్‌లో చిత్రీకరించిన 'మ్యూజిక్ సాంగ్' మరో ప్రత్యేకతగా ఈ చిత్రానికి నిలుస్తుందంటున్నారు.

మార్చి చివరివారంలో విడుదలకు సిద్ధం చేస్తున్న ఈ భారీ యాక్షన్, సెంటిమెంట్ చిత్రంలో కథానాయిక భామప్రియ ఒక విశేష ఆకర్షణీయమైన పాత్రను పోషిస్తున్నది. ఇంకా మురళీమోహన్, మహేష్, గొల్లపూడి, గిరిబాబు, వి.జె.పి. ప్రసాద్, చలసాని కృష్ణారావు, శైలజ, ప్రియాంక, సి.ఎస్. రావు, చక్రపాణి, ప్రసన్నకుమార్ ఇతర ముఖ్యపాత్రలు పోషించారు.

సుప్రసిద్ధ రాజకీయ నాయకులు రాయపాటి సాంబశివరావు సమర్పణలో తయారవుతున్న ఈ భారీ బడ్జెట్, కథాచిత్రానికి సంగీతం-చక్రవర్తి, కెమెరా-కె.ఎస్. రావు, మాటలు-సత్యానంద్, పాటలు-వేటూరి, సి నారాయణరెడ్డి,దాన్నవిత్తుల, ఆర్ట్-రామచంద్రసింగ్, కూర్పు-తాతారావు, నృత్యాలు-శ్రీను, శివసుబ్రహ్మణ్యం, ప్రొడక్షన్-బత్తుల నాగేశ్వరరావు, బాలు, కో-డైరెక్టర్-వడ్డే రామానుజం, అసోసియేట్స్-రాధాకృష్ణ, దేవీవరప్రసాద్, రామారావు, నిర్మాతలు-డి. మురళి, సి.హెచ్. గాంధి, స్క్రీన్‌ప్లే- దర్శకత్వం-కోడి రామకృష్ణ.

-కె.ఉమామహేశ్వరరావు.

కనీస సౌకర్యాలు లేని కాలనీలు

ఆదోని, మార్చి 12 : ఆదోని పట్టణానికి సమీపంలో అలూరు రోడ్డు ప్రక్కనగల క్రాంతినగర్, న్యూగాంధీనగర్ కాలనీలలో సౌకర్యాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులుకు గురి అవుతూన్నట్లు ప్రజా సౌకర్యాలను సమకూర్చాలని అఖిల భారత యువజన సమాఖ్య న్యూగాంధీనగర్, క్రాంతినగర్ అధ్యక్షులు శ్రీ ఎ. రంగన్న, కార్యదర్శి శ్రీ కే. ఈరన్న, పట్టణ సంయుక్త కార్యదర్శి శ్రీ కే. రామాంజనేయులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

కొత్తగా వెలసిన ఈ కాలనీల రోడ్లపై మట్టి కొట్టుకొనిపోయి రాళ్ళు పైకి తేలడంతో నడవడం సాధ్యంకాదని, రోడ్డు ప్రక్కనగల గోతులు మూయనందున పిల్లలు అందులో పడుతున్నారని వారన్నారు.

ఈకాలనీలో సూమారు 500 మంది స్త్రీలకు ఒకే మరుగుదొడ్డి నిర్మించడం జరిగింది. నీటి ఎద్దడివలన శుభ్రం చేయడం వీలుకాక దుర్గంధం వ్యాపించి చుట్టు ప్రక్కలవారు నివసించడం సాధ్యం కాకుండా ఉందని, పురుషులకు మరుగుదొడ్లులేక రైలు పట్టాలు, రోడ్డు ప్రక్కన కాల కృత్యాలు తీర్చుకోవడంతో స్త్రీలకు తిరుగాడడం కష్టంగా ఉందని అన్నారు. కానీలో నగంమంది కూలీజనులు వారికి రేషను కార్డులు లేవన్నారు. ఆప్రాంతంలో సుమారు 25 మంది అనాధవృద్ధులున్నారని, పించను కోసం వారుదరఖాస్తులు పెట్టుకొని ఒక సంవత్సరం గడిచినా ఎవరికీ పెన్షను మంజూరు కాలేదని వారన్నారు.

స్త్రీలకు మరుగుదొడ్లు, వాటికి నీటివసతి కల్పించి రోజూ శుభ్ర పరచే ఏర్పాట్లు చేయాలని, రోడ్డు మరమ్మతు, అదనంగా 3నీటి కొళాయీలు, అర్హులైన వారికి రేషనుకార్డులు, వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయాలని వారు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. (కం)

విజ్ఞాన దినోత్సవం

ఆదోని, మార్చి 12 : కర్నూలు జిల్లా కౌతాళం మండల కేంద్రంలో నెహ్రూ యువకేంద్రం దాని అనుబంధసంస్థ కౌతాళం యువజన సంఘం అధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని డా. సీ.వి. రామన్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటైన సభలో, విజ్ఞానం అవసరమని, వ్యవసాయానికి ఆరోగ్యపరిరక్షణకు మేలుకలిగిందని, సమాజ అభివృద్ధికి విజ్ఞానం అవసరమని వక్తలు ప్రసంగించారు. కార్యక్రమంలో డా. యన్. శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శ్రీ రాఘవేంద్రరావు, శ్రీ విజయరావు, శ్రీ నూరిబాబు దేశభక్తి, కుటుంబ సంక్షేమం, దేశ సమగ్రత , జాతి సమైక్యత మరియు జానపద పాటలు పాడారు. డా. సీ. వి. రామన్ జీవిత విశేషాలు గురించి తెలిపారు. కౌతాళం యువజన సంఘం అధ్యక్షులు శ్రీ డి. విశ్వనాథ్ వందన సమర్పణ చేశారు. (కం)

మిగులు భూముల పంపిణీ

ఆదోని, మార్చి 12 ఇటీవల జరిగిన ఆదోన డివిజను ల్యాండ్ అసైన్‌మంటు కమిటీ సావంశానికి అధ్యక్షత వహించిన ఆర్డీవో శ్రీ యం. సుబ్బారెడ్డి, కోసిగి మండలంలోని పతనూరు గ్రామంలోని 28.46 సెంట్లు భూమిని 13 మంది యస్. సి. లకు, 14 బి.సి.లకు, ఒక ఆర్థికంగా వెనుకబడిన వానికి లాటరీ ద్వారా పట్టాలు పంపిణీ చేయుటకు నిర్ణయించినట్లు చెప్పారు. ఐరనగల్లు గ్రామంలోని 14.56సెంట్ల భూమిని లాటరీ ద్వారా భూమిలేని నిరుపేదలు, ఒక యస్.సి., 12 బి.సి.లకు, 1 ఈ.బి.సి.లకు పంచినట్లు ఆర్డీవో తెలిపారు.

అదేరోజున జరిగిన ఆహార సలహాసంఘ సమావేసంలో ఆర్డీవో మాట్లాడుతూ, 195 మందిలో 171 డీలర్లు నిత్యావసర సరకులుకుగాను డి.డి.లు ఇచ్చినట్లు సరుకుడెలివరీ అయినట్లు తెలిపారు. మిగిలిన 24 షాక్ డిపోలకు డిపార్టుమెంటు సరుకును తరలిస్తూన్నట్లు ఆయన చెప్పారు. ప్రతినెల కొంతమంది డబ్బు కట్టడంలేదని, నిత్యావసరసరుకులు ఎత్తడం లేదని, ఇది ఇలాగే కొనసాగితే డీలరుపై చర్యతీసుకొంటామని హెచ్చరించారు. మార్కెట్‌లో పేరుసెనగ నూనె తగ్గినందున పామాలిన్ నూనె పంపిణీ కుంటుపడుతూందని, డీలర్లు తీసుకోడానికి ముందుకు రావడంలేదని ఆర్డీవో శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

అమరావతినగర్‌లో అర్హులైన వారికి పట్టాలివ్వాలని దరఖాస్తులు ఇచ్చినా ఇంతవరకు ఏచర్యతీసుకోలేదని సభ్యులు శ్రీ మల్లేష్‌గౌడు, శ్రీ బి. రామాంజనేయులు ఆరోపించారు. మిల్లులలో పనిచేస్తూ నెలకు రు. 1200 పైగా తెచ్చుకొంటున్న వారి దగ్గర ఆకుపచ్చ కార్డులున్నాయని, అర్హులైన వారికి ఆకుపచ్చకార్డులు లేవని శ్రీమతి కే. వనజారెడ్డి ఆరోపించారు. డీలర్లను సమావేశపరచి, బోగస్ కార్డులు తొలగించాలని, అధికారులు కూడ తనిఖీ చేయాలని ఆమె కోరారు (కం)

బైపాస్‌రోడ్ మరమ్మత్ చేయరా

ధర్మవరం, మార్చి12. ధర్మవరం నుండి రోజుకు దాదాపు 30 వేల మంది ప్రయాణిస్తున్నా చాలా అధ్వాన్నంగా నున్న బైపాసు రోడ్డు మరమ్మతు చేయరా అని కౌన్సిలర్లు శ్రీ జగ్గా వేణుగాపాలు, శ్రీ శిరివెళ్ళ శివయ్య అధికారులను దుయ్యబట్టారు. రహదారి విషయంలో, నీటి విషయంలో కౌన్సిలర్లను నిలదిస్తున్నారని మహిళా కౌన్సిలర్ శ్రీమతి అరుణమ్మ ప్రశ్నించారు.

గొల్లపల్లి వంకనుండి పారినీరు వస్తుందని కౌన్సిలర్ శ్రీ కె.సి. నారాయణస్వామి ఆరోపించారు. కొత్తపేటలో మరోలోరుపేయాలని కౌన్సిల్ నందు ఎన్నిమార్లు కోరినా, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇందువల్ల వందుగంలకు నీరు సరిగారావని, అంతేకాక వంక నీటిలో పారి వస్తోందని, యీవిషయమై ఎన్నిమార్లు డిమాండ్ చేసినా ఫలితం లేదని కౌన్సిలరు శ్రీ ఎన్. సి. నారాయణస్వామి ఆరోపించారు. అక్టోబరు రెండున ప్రతిష్ఠించాల్సిన శ్రీ గాంధీ, అంబేద్కర్ విగ్రహాలు ఇంతవరకు ప్రతిష్ఠించకపోవటంలో ఆలస్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం ఒక విగ్రహం రావాల్సివుందని, వచ్చినవంటనే ఏర్పాటు చేయటం జరుగుతుందని వైస్‌చైర్మెన్ శ్రీ గడ్డం పార్థసారథి తెల్పారు. పాత బస్టాండు ప్రక్కనున్న ప్రయాణీకుల విడిది నున్నం మార్కెట్‌గా మారిందని, దీనిపై తర్వగైకొనాలని కౌన్సిలర్ శ్రీ నరశింహులు కోరారు. వేసవి కాలం వస్తున్నప్పట్నూ నీరుండి కూడా సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు గైకొనాలని కౌన్సిలర్ శ్రీ కె.సి. వారాయణస్వామి కోరారు. జనరేటర్ విషయం ఎంతవరకు వచ్చిందని వైస్ చైర్మెన్ శ్రీ ఏటూరి నరశింహులు ప్రశ్నించారు.

రాజేంద్రనగర్‌లోని కౌన్సిలర్ శ్రీ పోలాపెద్ద వెంకటరాముడు యింటివద్దగల 496 సర్వే నెంబరు నందున్న 60 సెంట్ల స్థలాన్ని యితరులు ఆక్రమించకుండా దానికి కంచె వేయాలని కౌన్సిలర్ శ్రీ కె.సి. నారాయణ స్వామి కోరారు. అలాగే స్టేట్ బ్యాంక్ కాలనీ యందున్న స్థలానికి కూడా కంచె వేసే లా చూడాలని ఆయన కోరారు.

ధర్మవరం శాసన సభ్యుడు శ్రీ జి. నాగిరెడ్డి మైనర్ యిరిగేషన్ శాఖామంత్రిగా ప్రమాణ స్వీకారం అనంతరం మార్చి 11 న ధర్మవరం వస్తున్న సందర్భంగా ఆయనకు సొరసన్మానం చేయాలని కౌన్సిల్ తీర్మానించింది.

సమావేశానికి మున్సిపల్ వైస్‌చైర్మెన్ శ్రీ గడ్డం పార్థసారథి అధ్యక్షత వహించారు.

బస్టాండు ఆసౌకర్యం ప్రజల నిరసన

మండల కేంద్రమైన నార్పల యందు యిటీవల నిర్మించిన ఆర్టీసీ బస్టాండు గ్రామానికి దాదాపు కిలోమీటరు దూరంగా వున్నందున ప్రయాణీకులకు చాలా అసౌకర్యంగా ఉందని, అందువల్ల- ఆర్టీసీ బస్సులు గ్రామంలోకి రావాలని డిమాండు చేస్తూ ఈనెల 25న నార్పల మండలాధికారి శ్రీ ఆకుల రామన్న మరియు నార్పల సర్పంచ్ శ్రీ యన్. సంజీవరెడ్డి అధ్వర్యంలో గ్రామస్తులు ఆర్టీసీ బస్టాండు దగ్గర నిరసన ప్రకటించారు. బస్సులను బస్టాండులోనికి వెళ్లనీకుండా అడ్డగించారు.

కాగా నార్పల ప్రజలు సౌకర్యార్థం నార్పల దాకా వెళ్ళుబస్సులను ఒక స్టేజీ పెంచి నల్లాన్‌పేట వరకు పొడిగించి నయెడల ప్రయాణీకులకు సౌకర్యం యేర్పడగలదు.

ఆర్టీసీ అధికారులు ప్రయాణీకుల యిబ్బందులను దృష్టిలో వుంచుకొని, తగు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతునవారు.

రామగిరికి బస్సులు

ధర్మవరం నుండి బంగారు గనులున్న రామగిరికి వెళ్ళు బస్సులు సరైన వేళలో తిగక పోవటంతో ప్రజలు, ఉద్యోగులు పలు యిబ్బందులను ఎదుర్కొంటున్నారని ధర్మవరం పట్టణ సీ.పీ.ఐ. కార్యదర్శి శ్రీ వై. చంద్రశేఖర్ ఒక [illegible] తెలియజేశారు.

ధర్మవరం నుండి రామగిరికి బస్సు సౌకర్యాలు సరిగా లేవని, వున్నవి కూడా సకాలంలో వెళ్ళటంలేదని , యీవిషయాన్ని ప్రజలు మరియు టి.జి.యం.ఎల్. ఉద్యోగులు పలుమార్లు డిపోమేనేజరు దృష్టికి తీసికెళ్ళినా ప్రయోజనం శూన్యమని ఆయన తెల్పారు.

కేవలం సంస్థకు లాభాలను చేకూర్చటమే గాక ప్రజలు, ఉద్యోగుల సౌకర్యాలకూడా చూడాల్సిన నైతిక బాధ్యత డిపోమేనేజరుపై వుందని , అందువల్ల వీటిని దృష్టిలో వుంచుకొని ప్రయివేటు వాహనాలకనకాశమివ్వకుండా, ధర్మవరం నుండి ఉదయం 7.30 గంటలకు ఒక బస్సును రామగిరికి నడపాలని, అలాజరగని పక్షంలో సీ.పీ.ఐ., ఎ.ఐ.యస్.యఫ్. కార్యకర్తలు ధర్నా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. (కం)

మెదక్ మార్కెట్ దుస్థితి

మెదక్, మార్చి : మెదక్ పట్టణంలో కూరగాయల మార్కెట్‌కోసం నిర్మించిన షెడ్డుదాలాలను వినియోగించుకోకుండా కూరగాయలు రోడ్డుపైనే కూరగాయలు అమ్ముతున్నారు. దాదాపు [illegible] మెదక్ పట్టణం [illegible] మున్సిపల్ అధికారులకు, వారి సిబ్బందికి [illegible] వారికి వారు [illegible] దుకాణాలు నిర్మించి [illegible] లో రెండు దుకాణాలను పడగొట్టి వినియోగదారులకు దుకాణాలను సందర్శించే వీలు కల్పించిన వీటిని ఇప్పటికైన వినియోగించుకోవచ్చును. అక్కడి కూరగాయలు మార్కెట్ వ్యాపారస్థులతో సంప్రదించి వారి ఆలోచనలను తెలుసుకొని అధికారులు వాటి అభివృద్ధికి తోడ్పడగలరని పట్టణ ప్రజలు ఆశిస్తున్నారు. కూరగాయల మార్కెట్‌లో విధిగా మాంసాహారం, చేపలు ఒకచోట అమ్మాలని వారికి సరైన ఆదేశాలు లేక కూరగాయలతోపాటు, మాంసం, చేపలు ఒకేచోట అమ్ముతుండటంవలన ప్రజలకు నానా యిబ్బంది కల్గుతోంది. సంబంధిత అధికారులు మార్కెట్‌ను సందర్శించి వారికి సరైన ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. (న.వా.)

వీరబల్లి మండల అభివృద్ధి సమీక్ష

కనపర్తి,మార్చి 12 : [illegible] జన్ వీరబల్లి మండలం సర్వ [illegible] పేషకులు స్థానిక ప్రజా పరిషత్ [illegible] శ్రీ సి. వేంకటనారాయణ [illegible] ఇటీవల జరిగింది. [illegible]లో చేపట్టిన వివిధ అభివృద్ధి [illegible] సమీక్షిస్తూ, ఈ ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం క్రింద నాలుగు రోడ్డు [illegible] చేపట్టడానికి రూ. 2 లక్షల [illegible] యాయని, ఈ రోడ్డు పనులు [illegible] పల్లె నుండి, రాజమంచిపల్లికి, మట్టియల్లంపల్లె నుండి [illegible] గ్రామానికి, మట్టియల్లం పల్లె [illegible]పల్లెవరకు, వీరబల్లి రోడ్డు [illegible]డు గ్రామానికి ఒక్కొక్క [illegible] పైపులు ఖర్చుతో చేపట్టనున్న [illegible]క్షలు తెలిపారు. దృశ్య-శ్రవణ [illegible] పథకం క్రింద మండలంలో [illegible]వి. సెట్లు మంజూరుచేశారు [illegible] అడిగపల్లి, గడికోట, కోసేటిపల్లి, కొగటపల్లి, వడ్డిపల్లి, ఓదివీనిపల్లి, సంగంవాండ్లపల్లె మరియు [illegible]త్రాండ్లపల్లె గ్రామాల్లో వున్న [illegible] పాఠశాలల్లో అమర్చడం జరుగుతుందని మండల విస్తరణ విద్యాధికారి [illegible]. మండలంలో ఒక్కో గదిగల [illegible]లక ఏర్పాటైనాయని, ప్రస్తుతిగా వసతి [illegible] పాఠశాలలు 25 వున్నాయని [illegible]భవన నిర్మాణానికి ప్రతిపాదనలు [illegible]ట్లు ఆయన తెలిపారు.

[illegible]లంలో కుటుంబ సంక్షేమ ఆపరేషన్ కార్యక్రమం చాలా మందకొడిగా [illegible]గుతున్నదని, సర్పంచులు, ప్రజలు [illegible]ర్చుకొని సహకరించి నిర్లక్ష్యంచేయకుండా సాధించాలని ఆయన కోరారు. [illegible] ఆర్థిక సంవత్సరంలో సమగ్రగ్రామీణాభివృద్ధి పథకం క్రింద 120 మంది లబ్దిదారులను అయిదు గ్రామాలనుండి ఎంపిక చేసి వారికి దాదాపు రూ. 6.50 లక్షల విలువగల ఎడ్లను, పొట్టేళ్ళను, గొర్రెలను, ఎలక్ట్రిక్ మోటార్లను కొనుగోలు చేయుటకై ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు మండలాధ్యక్షులు తెలిపారు. అట్లే షెడ్యూలుకులాల కార్యాచరణ పథకం క్రింద అరవై రెండుమందిని ఎంపికచేసి వీరికి రూ. 4.73 లక్షల విలువగల ఎడ్లను, బండ్లు, గొర్రెలు ఇతర చేతి వృత్తులను చేపట్టుటకు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ఆయన తెలియజేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో తొమ్మిది క్లస్టర్ గ్రామాలను ఎన్నుకొని దానికి ఆర్థిక సహాయం చేయనున్నట్లు ఆయన తెలియజేశారు.

మండల ప్రజాపరిషత్తు సాధారణ నిధులనుండి ముప్పైవేలు ఖర్చుతో రాచపల్లి, తోగటపల్లి గ్రామపాఠశాలభవనాలను మరమ్మత్తు చేయుటకు మండల సమావేశం తీర్మానించింది. స్త్రీ, శిశు సంక్షేమశాఖ కార్యక్రమాలక్రింద రెండు కుట్టుమిషన్లు కొనుగోలు చేయుటకు మరియు ఒక కుట్టు శిక్షణా కేంద్రం స్థాపించుటకు సమావేశం తీర్మానించింది.

మండలంలో విద్యుచ్ఛక్తి సరఫరా సక్రమంగా లేదని పలువురు సర్పంచులు ఫిర్యాదుచేశారు. బస్సులు కూడా సరియైనవేళకు రావడంలేదని తమబాధలు వ్యక్తం చేశారు.

విద్యచ్ఛక్తిలోపంవల్ల రైతులు చాలా ఇబ్బందులకు గురౌతారని, తగిన విద్యచ్ఛక్తి సరఫరాకొరకు కలెక్టరుకు విన్నవించుకోవాలని కూడా సంఘం తీర్మానించింది. (వి)

బాదేపల్లి పాఠశాల వార్షికోత్సవం

జడ్చర్ల, మార్చి 12 మహాబూబ్‌నగర్ జిల్లాలో బాదేపల్లి, కొడంగల్ నగరాలలో వృత్తి విద్యకై రెండు భవనాలు మంజూరైనాయనిరు. 5లక్షల ఖర్చుతో బాదేపల్లిలో నిర్మాణం పూర్తయిన వృత్తి విద్య భవనంకు ఈ నెల 12న పంచాయతి మంత్రి శ్రీ పి. చంద్రశేకర్‌ను ఆహ్వానించడానికి ప్రయత్నిస్తున్నామని [illegible] నుండి [illegible] తెలిపారు.

బాదేపల్లి జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల (బాలుర) వార్షికోత్సవ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జడ్చర్ల మండలాధ్యక్షుడు శ్రీ ఆర్. సుధీర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ బుచ్చిరావు నివేదిక చదివారు. ఈ కార్యక్రమానికి జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ శాబుద్దీన్ ఖాద్రి, పరిషత్ విద్యాధికారి శ్రీ భీమ్ శంకర్ ఉప విద్యాశాఖ అధికారి శ్రీ నీలాశంకర్ పాల్గొన్నారు.

డి.డి.వో. శ్రీ శాబుద్దీన్ ఖాద్రి హామతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు ఆటల పోటీలలో నెగ్గిన ఉపాధ్యాయులకు, జెడ్.పి.పి. వైస్‌చైర్మన్ శ్రీ వెంకటయ్య బహుమతులు ప్రదానం చేశారు. సభ ప్రారంభంలో ఎన్.సి.సి. విద్యార్థుల వందనాన్ని వైస్‌చైర్మన్ శ్రీ వెంకటయ్య స్వీకరించారు.

అక్రమరవాణా కాదు

జడ్చర్ల,మార్చి 12 : జడ్చర్ల మండలం ఆల్వాన్‌పల్లి గ్రామం మినహబరం వాగు నుండి ఫిబ్రవరి 25నాడు ఇసుక లారీలు రావాణా అవుతుంటే బాదేపల్లి సర్పంచ్ శ్రీ సీతార

సినిమా మచ్చటల్లు

బామ్మమాట బంగారుబాట

ఎ.వి.ఎం. ప్రొడక్షన్సు కుటుంబ గాథ చిత్రాలను నిర్మిస్తూ వచ్చింది. అనేక చిత్రాలు మంచి విజయం సాధించాయి. ఈసారి కూడా కుటుంబ గాథను రసవంత హాస్య వినోద ధోరణిలో తీయడానికి ప్రయత్నం చేశారు. అదే 'బామ్మమాట బంగారు బాట!

రాజ్యలక్ష్మమ్మకు అ పూ రోళ్ళ తిరుగు లేదు. దూదులు. మేడలు. నగదు, వెండి బంగారాలు అపారం, భర్త ఒక బొమ్మ తుపాకి చేత బుచ్చుకుని పిల్లలంతా గోళీలు ఆడుతూ తిరుగుతూ దంబాలు పలుకుతూ వుంటాడు.

అవిరకు ఒకే ఒక్క కొడుకు. మూడు పదులు నిండక ముందుపేయాక్సిడెంటులో మరణించాడు. అతని కొడుకే యీ చిత్రం హీరో కిష్టయ్య. అల్లారుముద్దుగా పెంచింది మనవడిని. అతడు అనాథసీతలో పరిచయం పెంచుకుని మనసిచ్చాడు. పుచ్చుకున్నాడు. బామ్మ పేరే వాళ్ళ వద్ద తాంబూలాలు పుచ్చుకుని చక్కని చుక్కను కాయం చేసింది. ఇది నచ్చని ఆ ప్రేమ జంట పోలీసు జాణాలో పెండ్లి చేసుకు వచ్చారు. బామ్మకు దూరమయాడు. మహర్ విడోటర్లలో విడుదలయింది.

విభిన్నంగా కాపురం పెట్టాడు.

విలన్ అంటూ ఏమీ లేకపోయినా పిల్ల నిద్దామని తాంబూలాలు పుచ్చుకున్న ఆ పెద్దమనిషి కిరాయి ముఠాను పంపాడు కాని హీరోవద్ద అటలు సాగలేదు. ఆ విధమ ఒక పసిపాప విషయంలో కొంత తికమక ఏర్పడి కథ వంకర్లు తిరిగింది. మళ్ళీ ఎలా సర్దుకున్నది, ఎలా అలవాటుగా వచ్చే ముగింపు దారిలో పడింది. ముగింపు వరకు చూస్తే తెలుస్తుంది.

భానుమతి సైటిల్‌పాత్ర ధరించింది-పైగా కరాటే సైట్స్ ప్రదర్శించింది. రవుడే ముఠాలకు చెందాడంలో. రాజేంద్రప్రసాద్ హీరో కిష్టయ్యగా నటించాడు. 'సీత'గాగౌతమి, లాయర్లుగా నుత్తి చేలు. బ్రహ్మానందం, హీరో తాతగా సూరన్ ప్రసాద్ రచయితలు నటించాడు.

చిత్రంలో డ్యూయెట్లు, మబ్బులలో ప్రేమ విహారాలు వున్నాయి. ఈ చిత్రానికి దర్శకుడు రాజశేఖర్. నిర్మాతలు శరవణన్, బాలసుబ్రమణియన్, సంగీతం సుశీష్‌మూసివ్.

జంటనగరాలలో కాంతి, మీనా, రాజేశ్వర్, శ్రీదేవి, రాజధాని, కిస్ మహర్ థియేటర్లలో విడుదలయింది.

'మౌనపోరాటం'లో సంజీవి, యమున

గిరిజనయువతి "మౌనపోరాటం"

పెండ్లికాని పడుచులను పదిమంది చూస్తుండగానే అమాంతం ఎత్తుకు పోవడ్డు. భూజాపేసుకుని ఎవరూ నోరు మెదపవ్వ. అలాగే పెండ్లి అయిన అమ్మాయిలను కూడా ఎత్తుకుపోతున్నా ఎవరూ అడ్డుపెట్టడానికి వీలు లేదు. ఇది. గిరిజన సంప్రదాయం. వినడానికి చదవటానికి వింతగా ఉంటుంది. అయినా యిప్పటికీ యిదొకసాగుతూనే వున్నది. ఆపహృత స్త్రీని అతడే పెండ్లాడడం సంప్రదాయం.

ఎప్పుడో పురాణ కాలంలో అలా జరగేదని కథలు చదివాం. జానపద గాథల్లోను యీ ప్రస్తావనవున్నది. కాని నేటిసభ్య సమాజంలో కూడా యీ పద్ధతి సాగుతోందంటే అతిశయోక్తి కాదు.

ఈ విచిత్ర సంప్రదాయాన్ని ఒక చక్కని కథ అంతర్భాగంగా శాంతి యుత మార్గం నాశించే రీతిలో మంచి వెండి తెరపై "మౌన పోరాటం" సెటిలో ఎక్కిస్తున్నారు. ఉషాకిరణ్ మూవీస్‌వారు. ఈ సంస్థ తరపున అల్లూరి రామారావు ఒక పత్రికాగోష్ఠిలో చిత్రం షూటింగ్ విశేషాలు వెల్లడించారు.

మా సంస్థ ఏ చిత్రం తీసినా ఒక ప్రత్యేకరూపరేఖం మా ఆశయం. ఇంత వరకు అలానే నిర్మిస్తూ వచ్చాం. ఈసారి పూర్తిగా భిన్నమయినది. రొటీన్ పంథాలో ఏ మాత్రం వుండనిది ఒక విక్నల్ తీస్తున్నాం. ఒక సరికొత్త కథ ఎంపిక చేశాం.

దానికి అనుకూల వాతావరణం అవసరం. అందుకే అరకు లోయలో ఫిబ్రవరి 1 నుండి 28 వరకు రాత్రి షెడ్యూలు ముగిందాం. నిజానికి అక్కడి సినిమా తీయడం ఎంతో కష్టం. సౌకర్యాలు సరిగావుండవు. ఎంతో వ్యయప్రయాసలకు లోనవాలి. గిరిజన సంక్షేమశాఖ వారెంతో సహకరించారు.

ఒక గిరిజన బాలికను తనకు జీవితంలో జరిగిన అన్యాయాన్ని తనలో తానే తలచుకుంటూ మౌనంగా పోరాటం సాగిస్తుంది. ఆ సందర్భంగా అక్కడి గిరిజనుల ఆచార వ్యవహారాలు, పద్ధతులు, సంప్రదాయాలు, బాగా అవగాహన చేసుకుని నిర్మిస్తున్నాంఇతివరకటి ఆనుకొని ఆ గిరిజనులు ఎంతో సహకరిస్తున్నారు. ఒరిస్సా మధ్యప్రదేశ్‌లు కూడా మేము సందర్శించి అచటి గిరిజనుల జీవిత విధానాలు అనారాయి తెలుసుకున్నాం. ఇంచుమించు అందరివీ ఒకే విధంగా వున్నాయి.

ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరు యీ అరకులోయ బాగులు పంకలు, కొండలు లోయలు జెట్లు చేపలలో మంత్ర ముగ్ధుల్ని చేస్తుంది. ఆ ప్రాంతం. అది విహార యాత్రా కేంద్రంగా ఎంతయినాఅభివృద్ధి చెందదగిన ప్రాంతం. దాని ప్రభుత్వం శ్రద్ధ వహించడం లేదు.

గిరిజన బాలికగా యుక్త గిరిజనులు వయసు12దాటగానేవచ్చినట్లు భావిస్తాడు. స్త్రీ పురుషులు స్వేచ్ఛగా జంట గొంగు లేకుండా తిరుగుతాడు. ఆటల, పంత, తిరుణాల సందర్భంలో ఎవరయినా యువకుడు ఒక అమ్మాయిని చూసి ముచ్చటపడితే ఆ పిల్లను భుజానేసుకుని పోతాడు. ఒక సత్రం లేదా కిడిలో

అమెకు బాగా తిండిపెట్టి త్రాగుడుపోసి మచ్చిక చేసుకుంటాడు. ఆ మెను అనుభవించవచ్చుకూడా. అలానాలుగైదు రోజులు గడుపుతాడు. అయితే ఆ విధమ పదిమంది ఎదుట ఆ పిల్లతల్లిదండ్రులంకు పరిహారంగా కొంత పైకం చెల్లిస్తాడు. ఆ డబ్బులో అంతాలని ఎందునినోదాలో మునిగి తేలుతాడు. తర్వాత ఆ ఇంటకు పెండ్లి.

అలాగే పెండ్లయిన అమ్మాయిని ఎత్తుకు పోయే పక్షంలో ఆమె భర్తకు కొంత మొత్తం యివ్వాలి. అప్పుడు కూడా యిలాగే చేస్తాడు. అదొకనేరం కాదు. మగవారికి ఆ అధికారం. హక్కులు వున్నాయి. ఆ మ్మా యి యిష్టానిష్టాలతో పనిలేదు.

మేము తీస్తున్న చిత్రంలో హీరోయిన్‌ను యిదే విధంగా ఎత్తుకుపోవడం జరుగుతుంది ఆ తరువాత ఏంజరిగిందో మున్ముందు చెపుతాము. అటవీ సంక్షేమాధికారి ఆ అమ్మాయిని ప్రేమిస్తాడు. పనికత్తెగా అతని వద్ద చేర్చడుంది. గిరిజనులను మార్చాలని వారికి మేలు చేయాలని అతని తపన.

ఇది ఒక ప్రేమ కథగానే ప్రారంభమవుతుంది కుటుంబ సహవాసంగా మారుతుంది. నక్సలైట్ వద్దకి తియ్యబోదు. అందుకే 'మౌన పోరాటం' అంటున్నాం.

అనంతగిరి గ్రామం వద్ద ఎక్కువ భాగం చిత్రీకరించాం. అది చాలా సుందరమయిన ప్రదేశం. బొర్రా గుహలు అతిప్రాచీనమయినవి. వాటిలో సాహసించి చొరబడి స్పెలర్‌లైట్స్‌లో అదనపు జనరేటర్‌లో షైట్స్ షూట్ చేశాం. కాగడాలతో లోపలికెళ్లాం. లోపలికెడితే మళ్ళీ బయటపడగలమా అనే భయం కలిగించే చాలా పొడవైన గుహలు అవి. చీకటి గుయ్యారం. గబ్బిలాలు. ఒక్కొక్కరోజు 40మైళ్ళు మా యూనిట్ ప్రయాణించింది. మా బృందం మొత్తం 140 మంది. స్థానికులు మా ఆర్టిస్టులకు వారి భాష తీరు చెప్పగా వైర్లెస్సు ఎంతో సహకరించాయి. మా హీరోయిన్‌ను అపేక్షంతోచూసి ఆగిరిజనులుముచ్చటపడి తమ అమ్మాయే అనుకున్నారు, యిది తమ కథగానే భావించారు.

ఈ చిత్రంలో ఆరుపాటలున్నాయి. అన్నీ రికార్డయాయి. రెండు చిత్రీకరించాం. ఒకటి నృత్యగీతం. గిరిజనులు సహా 150 మంది పాల్గొన్నారు. వారు వాడే వాయిద్య సాధనాలు కూడా వుపయోగించాం.

ఈనెల 19 నుంచి 31 వరకు రెండవషెడ్యూలు జరుగుతుంది. నిజాబాద్ తీయదలిచాం. ఈ చిత్రం ఎడిటింగు మా బేగంపేట కార్యాలయంలోనే జరుగుచున్నది.

చిత్రంలో యమున కథానాయిక. ఆమె తెలుగుఅమ్మాయే. తమిళంలో కొన్నిచిత్రాలలో నటిస్తున్నది. హీరో వినోద్‌కుమార్. అతను కన్నడిగుడు. దాదాపు 15 చిత్రాలలో నటించాడు. సంజీవి విలన్. కోట శ్రీనివాసరావు గిరిజనులను దోచుకునే అసామి.

చిత్రానికి దర్శకుడు మోహన్‌గాంధి నిర్మాత రామారావు, నిర్మాణ, నిర్వహణ అల్లూరి రామారావు.

(తి.కె.ఎం)

షబ్నాఅజ్మీ పాదయాత్ర

న్యూఢిల్లీ,మార్చి 12 మత సామరస్యాన్ని పెంపొందించేందుకు సినీనటి షబ్నాఅజ్మీ, ఆర్య సమాజ్ నాయకుడు స్వామి అగ్నివేష్ నాయకత్వాన ఇక్కడినుండి మీరట్ కు 200 మందికిపైగా త్రమికులు పాదయాత్ర బయలుదేరారు.

నాలుగురోజులు జరిగే పాదయాత్ర యిక్కడ ఎర్రకోట నుండి ప్రారంభమయింది. ఈరు, మత తత్వాలకు, వేర్పాటువాదానికి వ్యతిరేకంగాఅధిక సంఖ్యాకులను చైతన్యవంతం చేసేందుకు ఉద్దేశించబడింది ఈ పాదయాత్ర. సంప్రదాయిక సద్భావన పాదయాత్ర సమితి కన్వీనరు స్వామి అగ్నివేష్ దీనిని ఏర్పాటుచేశారు.

కొందరు స్వార్థపరులు తమ అవినత్యాన్ని నిలుపుకునేందుకు కులమత తత్వాలపై ప్రజలను విభజించేందుకు యత్నిస్తున్నారని స్వామి అగ్నివేష్ ప్రకటించారు. ఈ పాదయాత్రకు రాజకీయాలకు, తెగలకు సంబంధంలేదని, లౌకిక, ప్రజాస్వామ్య, జాతీయ శక్తుల సమైక్యతదీని లక్ష్యమని, దారిద్ర్యంపై సాంఘిక, ఆర్థిక అసమానతలపై దేశవ్యాప్తంగా ఉద్యమంరావాలని దాటుతుందని ఆయన అన్నారు.

ఢిల్లీ, జవహర్లాల్ విశ్వవిద్యాలయం విద్యార్థులు పాల్గొంటున్న ఈ పాదయాత్రహాపియాబాద్,మోడీనగర్ మీదుగా సాగుతుంది. 13వ తేదీరాత్రి మోడీనగర్‌లో పాదయాత్రికులు బస చేస్తారు అక్కడినుండి మీరట్ వెళతారు.

పాదయాత్రలో పాల్గొంటున్నవారు బహిరంగసభలు జరిపి స్త్రీవాదం, కులతత్వం, మత రాంధసాంపై పోరాటంజరపాలని ప్రజలనుద్బోధిస్తారు.

దేశంలో పెల్లుబుకుతున్న మత ద్వేషాన్ని, దానితోపాటు వస్తున్న దౌర్జన్యాన్ని ప్రతిఘటించేందుకే ఈ పాదయాత్ర జరుపుతున్నామని స్వామి అగ్నివేష్ అన్నారు.

1984నవంబరులో జరిగిన అల్లర్లపై నివేదికను ప్రచురించిన అల్లర్లకు కార్యులను అరెస్టు చేయాలని కోరుతామని పాదయాత్రికులు ప్రకటిస్తారని కూడా ఆయన చెప్పారు.

శబ్నాఅజ్మీ పాదయాత్రమధ్యలో మాట్లాడుతూ మతతత్వంపై పోరాటం సాగించాలన్నారు, తమ తండ్రి కైఫీ అజ్మీ మతదాంధసంతో నేర విచ్ఛిత్తికోరేశక్తులకు బందిస్తూ ప్రాసినకవిత్వాన్ని అమెరదివి వినిపించారు.

చరిత్రాత్మకమైన ఎర్రకోట వద్ద పాదయాత్రికులు మతతత్వంపై పోరాటం సాగిస్తామని ప్రకటించారు.

పాక్ 'బాంబు' తథ్యం

వాషింగ్టన్, మార్చి12 :పాకిస్తాన్ అణు బాంబులను తయారు 'చేసేందుకే పూనుకుంది. ఒకరోజులో లేదా వారంలో లేదా నెలరోజులలో పాకిస్తాన్ అణు బాంబును తయారు చేస్తుందా ? అనేది గూఢచారి శాఖ కనుగొనవలసిన విషయమని అమెరికా నిపుణుడు ఒకరు అన్నారు.

ఆసియా, పసిఫిక్ వ్యవహారాలకు సంబంధించిన అమెరికా కాంగ్రెస్ ఉప సంఘం ముందు శ్రీ డాక్టర్ కెంప్ సాక్ష్యమిస్తూ పై విధంగా చెప్పారు.

" మనం చేయగలిగిందల్లా పాకిస్తాన్ అణు బాంబును తయారు చేయడాన్ని మందగింపచేయడమే. అణు బాంబును పరీక్షించడం వంటి వాటిపై ఆక్షలు విధించడమే, అంతకు మించి ఏమీ చేయలేము" అని ఆయన అన్నారు.

భారత్ ఆ ప్రాంతానికి ముప్పుగా వున్నంత కాలం పాకిస్తాన్ అణు బాంబును తయారు చేసే కృషిని కొనసాగిస్తుంది. ఇది వాస్తవం. దీనిని గురించి మన భ్రమలు పెట్టుకోరాదు. అణ్వస్త్రాలను పరీక్షిస్తే, అణ్వస్త్రాలను ఆయుధ సామాగ్రిలో చేర్చితే అమెరికా తన సహాయాన్ని కోత పెడుతుందని పాకిస్తాన్‌కు స్పష్టం చేయాలి. మనం ఈ పని చేయక తప్పదు అని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ప్రతిపాదన

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక చట్టంలో భారత్ సంతకం చేయకపోతే తామూ సంతకం చేయనని పాకిస్తాన్ స్పష్టం చేసింది. పాకిస్తాన్ ప్రధాని శ్రీమతి బెనజీర్ భుట్టో కెనడా దిన పత్రిక " ది టొరెంటో స్టార్"కు యిచ్చిన ఇంటర్వ్యూలో పై విషయాన్ని పునరుద్ఘాటిస్తూ, అణ్వస్త్రం తయారీ విషయంలో తమ దేశంలో పోటీ భావం ఉందని, గనుక ఈ సమస్య విషయంలో ప్రాంతీయ పరిష్కారానికి తాము సిద్ధమేనని ఆమె అన్నారు.

రెండు దేశాల మధ్య మూడు యుద్ధాలు జరిగాయి. గనుక ఈ విషయంలో దేశ ఆత్మ గౌరవము, ప్రతిష్ఠ ఇమిడి ఉన్నాయి.

టీవీలో ఈరోజు

ఉ. 7.00 ఛందస్సు ప్రసారాలు
8.00 భారత-వెస్టిండీస్ జట్లమధ్య జరిగిన 3వ ఒకరోజు అంతర్జాతీయ క్రికెట్‌మ్యాచ్ విశేషాలు
9.00 పెరిస్కూల్ సమానత్వం నీతి పద్యాలు వైద్య ప్రదర్శన
మ. 12-45,4.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
సా. 5.30 అదాయం, అప్పు పన్నుల రేట్లలో మార్పులపైచర్చ
6.00 ఎ. మణి-ఆంధ్రనాట్యం.
6-30 వయోజన విద్య
6-45 వ్యవసాయదారుల కార్యక్రమం
7.00 వాణిజ్య కార్యక్రమం
7-30 వార్తలు
7-45 స్వాతంత్ర్యసమర యోధులతో ఇంటర్వ్యూ
8-05 చిత్రమాల

జాతీయ కార్యక్రమాలు

8.40 సమాచార్
9-00 తక్కాజికపి
9-30 అంగ్లంలో వార్తలు
9.50 సంసద్ సమాచార్
10-00 పాల్గ్రీనా విమోచన సంస్థ నాయకుడుయాసర్ అరాఫత్‌తో ఇంటర్వ్యూ
10.30 పార్లమెంట్ న్యూస్
10.40 జాతీయ సంగీత కార్యక్రమం.టి. గోవిందరావు కర్నాటక గాత్రకచేరి
11-10 నాగార్జునసాగర్

కాళ్లే చేతులుగా కలంపట్టి...

బాంబే, మార్చి 12 :

పుట్టుకతో రెండు చేతులులేకున్నా, కాలివేళ్ళ సహాయంతో పరీక్షలు వ్రాస్తున్నాడు ఒక యువకుడు!

ప్రస్తుతం హెచ్.యస్.సి పరీక్షలు వ్రాస్తున్న మహేశ్, అనే యువకుడు ఇప్పటిదాకా జరిగిన ఇంగ్లీషు, మరాఠి రెండు పరీక్షలను తన కాలివేళ్ళ సహాయంతో వ్రాశాడు.

పుట్టుకతో రెండు చేతులు లేక వికలాంగుడైన మహేశ్, తన కార్యదీక్షతో కలాన్ని కాలి రెండు వ్రేళ్ళ మధ్య పెట్టి వ్రాయటం అభ్యాసం చేశాడు. అదేవిధంగా పరీక్షల్లో వ్రాసి అయన 10వతరగతి పరీక్షల్లో 58శాతం మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు.

మహేశ్, వికలాంగుల పాఠశాలలో 4వతరగతి దాకా చదివి ఆ తర్వాత ఒక ప్రయివేటు స్కూల్లో తన విద్యను సాగించాడు.

మహేశ్ తండ్రి బొంబాయిలో సాధారణ పరిపాలన శాఖ(జి.ఎ.డి)లో పని చేస్తున్నారు.

బుధవారంనాడు మహేశ్ వ్రాస్తున్న పరీక్ష కేంద్రాన్ని, బొంబాయి దివిజనల్ పరీక్షల పర్యవేక్షణాధికారి శ్రీ మోహన్‌అవతే సందర్శించినపుడు మహేశ్‌ను అయన అభినందించారు. తాను బి.కాం. దాకా చదవాలన్న పట్టుదల వున్నట్లు అయనతో మహేశ్ చెప్పాడు.

'స్త్రీ విముక్తి' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ వీణా మజుందార్

హక్కులిచ్చి చీంలాబం?

హైదరాబాద్, మార్చి 12 :

వారతరాత్యాంగంలో స్త్రీలకు సమానత్వాన్ని ప్రతిపాదిస్తూ హక్కులు ఇచ్చినా అవి అనుభవించడానికుదరడం లేదని ప్రముఖ మహిళా ఉద్యమనాయకురాలు, రచయిత్రి డా॥ వీణా మజుందార్ అన్నారు.

ఇటీవల శ్రీ స్వేచ్ఛ సంపాదకురాలు శ్రీమతి మల్లాది సుబ్బమ్మ రచించిన 'స్త్రీముక్తి' అనేపుస్తకాన్ని ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరిస్తూ మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను, సామాజికన్యాయాన్ని అందకుండా చేయడానికి ప్రయత్నాలు సాగుతున్నాయని వీణా మజుందార్ పేర్కొన్నారు.

గ్రంథకర్త శ్రీమతి మల్లాది సుబ్బమ్మ నేటి స్త్రీ విమోచన సిద్ధాంతాలు ఎలా అసమగ్రంగా ఉన్నాయో వివరించి సూచనసిద్ధాంతాల అవశ్యకతను తెలియచేశారు.

భారతీయవాద సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రతి సిద్ధాంతంలోనూ కాలం చెల్లిన అంశాలతోపాటు ప్రయోజనకరమైనవి కూడా ఉంటాయని, అందుకు మంచిని స్వీకరించి కాలానుగుణంగా మంచిని స్వీకరించవలసి ఉంటుందన్నారు.

నగరంలో నేరాలు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 12 :

జంటనగరాల్లో వివిధ నేరాలతో సంబంధంవున్న 221 మంది సంఘవిద్రోహులను నగర పోలీసు కమీషనర్ శ్రీ వి. అప్పారావు పర్యవేక్షణలో అడిషనల్ డిప్యూటీ పోలీసు కమీషనర్ శ్రీ ఎం. పున్నారావు సారధ్యంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. గత పది రోజుల్లో నిర్వహించిన ఈ దాడుల్లో 90,650 రూపాయల విలువ చేసే సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

ఈవ్‌టీజింగ్

మారేడుపల్లి కస్తూరిబా కాలేజి అబిడ్స్‌లో గల స్టాన్లీ కాలేజి చార్మినార్ వద్ద గల యునాని ఆసుపత్రి, మరికొన్ని ముఖ్యమైన స్టాఫ్ ప్రాంతాలలో విద్యార్థినులను, మహిళలను వేధిస్తున్న 94 మంది రోమియోలను అరెస్టు చేశారు. వారిలో ఇద్దరి వద్ద రెండు కత్తులు కూడా స్వాధీనపరచుకున్నట్లు పోలీసులు తెలిపారు.

వ్యభిచారం

కోఠి, అబిడ్స్, పై ప్రాంతాలలో వ్యభిచార నేరం కింద 49 మంది మహిళలను అరెస్టుచేశారు.

బ్లూక్యాసెట్లు-వ్యభిచారం

కాంతినగర్‌లో గల సూపర్ వీడియో లైబ్రరీపై దాడి చేసి పలు బ్లూ ఫిల్మ్ క్యాసెట్లు, కాసీలైబుచట్టం ఉల్లంఘించిన నేరంపై 22 సినిమా క్యాసెట్లను స్వాధీనం చేసుకొని యాజమానిని అరెస్టు చేసారు.

అక్రమసారా

మంగళహాట్, లాలాగూడా, కార్ఖానా, గాంధీనగర్, చిలకలగూడా పరిధుల్లో అక్రమసారా వ్యాపారులపై దాడులు జరిపి 76వేల రూపాయల విలువగల 3783 లీటర్ల సారాను స్వాధీనంచేసుకొని 49మందిని అరెస్టు చేశారు.

మంగళహాట్, సుల్తాన్‌బజార్, చిలకలగూడ ప్రాంతాలలో పట్టా విర్యాహకులను అరెస్టుచేసి వారివద్దనుంచి 3128రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు.

నగర టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డిప్యూటీ పోలీస్ కమీషనర్ శ్రీ పున్నారావు పర్యవేక్షణలో ఎస్.ఐ శ్రీ వి.వి. రాజు, శ్రీ కె. [illegible] నరేంద్రనాథ్, తమ [illegible] వారం రోజుల్లో [illegible] వారం ఉదయం శ్రీమతి మీనా [illegible] ఎస్.ఆర్ సత్యం నీళ్ళు [illegible] బయటకు వెళ్లిన సమయంలో శ్రీమతి మీనా స్టవ్‌పై కిరోసిన్ [illegible] నిప్పంటించే సమయంలో [illegible] తన చీరకు నిప్పంటుకుని తీవ్రంగా కాలిపోయింది. [illegible] నే అమె గాంధీ ఆసుపత్రిలోచికిత్సగా [illegible] వారం సాయంత్రం అమె మరణించింది.

మల్కాజిగిరి ఇన్స్‌పెక్టర్ శ్రీ సుధాకర్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

కలాసిగ్నల్ విర్యహిస్తున్న గోపాల్‌దాస్ అతనివద్ద నుంచి పోలీసులు నగదును స్వాధీనం చేసుకున్నారు. 3825 [illegible]

హోటల్ మేనేజర్‌ను అరెస్టు చేశారు.

పై దాడులన్నీ నగర పోలీసు కమీషనర్ శ్రీ వి. అప్పారావు పర్యవేక్షణలో టాస్క్‌ఫోర్స్ అధికారులు నిర్వహించారు.

మీర్‌చౌక్ ప్రాంతంలో అనుమానస్పద పరిస్థితిలో తిరుగాడుతున్న స్టీవెన్‌ను మీర్‌చౌక్ పోలీసులు అరెస్టుచేసి అతనివద్దనుంచి సుమారు లక్ష 50వేల రూపాయల విలువగల దొంగసొత్తును స్వాధీనపర్చుకొన్నారు.

పోలీసుల కథనంప్రకారం పలక్‌నూమాకుచెందిన స్టీవెన్ పెళ్ళిళ్ళు జరిగే స్థలాల్లో అతిథిగా ప్రవేశించి చాకచక్యంగా వీడియో కెమెరాలు ఎలక్ట్రికల్ సామాగ్రి విలువైన చీరలు అపహరించుకుపోతుంటాడని డిప్యూటీ పోలీసు కమీషనర్‌డిటెక్టివ్ శ్రీ ఎ. హనుమంతరెడ్డి తెలిపారు. నిందితుడ్ని అరెస్టుచేసి రిమాండుకు పంపారు.

స్టాప్రసూదంలో

గృహిణి మృతి

మల్కాజిగిరి ప్రేమ్ విజయనగర్ కాలనీలో నివసిస్తున్న శ్రీమతి మీనా సర్యమ్ (29) ఈ ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకొని మృతిచెందింది. పోలీసుల కథనం ప్రకారం బుధ

రామగోపేట్ అసిస్టెంట్ పోలీసు కమీషనర్ జి. వి. సుందరరావు పర్యవేక్షణలో మహంకాళి ఇన్స్పెక్టర్ శ్రీ. వి. శేషగిరిరావుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా ఇరుగుపొరుగు రాష్ట్రాలలో కూడా

లక్షలాది పాఠకుల నంబర్‌వన్ సెలక్షన్!!

సినిమారంజని 15-3-1989 సంచికలో

★ 'నేనింకా కన్యనే' అంటోంది ఓ వన్నెల వగలాడి!" -ఏమా వగలాడి కన్య కథ?!

★ "ఇంట్లో నుంచి పారిపోయి ప్రేమించిన వాడిని పెళ్ళి చేసుకోన్నతార ?!" - ఎవరా తార?!

★ 'లంకేశ్వరుడు' సుప్రీం ఫైట్!!
★ యువ సామ్రాట్ 'ఎక్కీ దాదా'!!
★ ఫాస్ట్ ఫుడ్స్ అమ్మిన హీరో?!
★ కాటే యే మొగుడు ఎలా వుండాలి?! ఓ అందాల తార చెప్పిన 'మొగుడి' కబుర్లు
★ సినిమాలలో సెక్స్!! -సినిమా సెక్స్‌పై ప్రత్యేక వ్యాసం!
★ బుల్లితెర కృష్ణుడుగా వెటర్నరీ డాక్టర్?!
★ 'కొండవీటి దొంగ'కు ఏనుగుల గుంపు బెడద?!
★ సుప్రీమ్ సుందరుని 'మార్చి డైరీ'లో ఏముంది?!

-ఇంకా... రంగు రంగుల హరివిల్లు, బుల్లితెర, వార్తారంజని, స్టూడియో రౌండప్, మెగాస్టార్‌తో ముఖాముఖి, జి. వి. జి. కబుర్లు, అభిమాన సంఘాల పేజీ, 'చివరి పేజీ' సీరియల్, హమేషా గరమ్ గరమ్ విశేషాలు మీ కోసం ఎన్నో వున్నాయి!!

24 పేజీలు - వెల రూ 2-50